RNI.No.TELTEL/2013/52694
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal


సంపుటి : 13 | సంచిక : 01 | ఆదిలాబాద్ | ఆదివారం, మే 04, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

# గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్ గా తెలంగాణ

- వైద్య పర్యాటక పటంలో తెలంగాణకు మెడికల్ టూరిజం హబ్ గా ప్రత్యేక గుర్తింపు
- సీఎం సూచనతో.... మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లకు మెడికల్ టూరిజంపై పరిచయం కార్యక్రమం
- సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా తెలంగాణ మెడికల్ టూరిజం ను ప్రమోట్ చేసేందుకు అధికారుల ప్రత్యేక కార్యాచరణ
- ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున విదేశీ హెల్త్ టూరిస్ట్ ల ను ఆకర్షించడమే లక్ష్యం



**హైదరాబాద్ 03, మే 2025:**
ప్రపంచస్థాయి వైద్య సదుపాయాలు, సాంకేతికత, సామర్థ్యం కలిగిన వైద్యులు, ఉన్నత నాణ్యతైన చికిత్సలను అందిస్తూ ఇప్పటికే తెలంగాణ అంతర్జాతీయ రోగులను ఆకర్షిస్తోండగా...మిస్ వరల్డ్ పోటీలతో ప్రపంచ వైద్య పర్యాటక పటంలో తెలంగాణ ప్రముఖ కేంద్రంగా మారనుంది.సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకాల మేరకు 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే.... 150 కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యేమిస్ వరల్డ్ ఈవెంట్ లో మెడికల్ టూరిజం ను ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపుతున్నారు.16న తెలంగాణ మెడికల్ టూరిజంపై పరిచయం సీఎం రేవంత్ రెడ్డి సూచనతో... తెలంగాణలో తక్కువ ఖర్చుతో అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలను, మెడికల్ టూరిజంలో రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని తెలియజేసేలా మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లకు ఈ నెల 16 వ తేదీన హైదరాబాద్ లోని ~ా×+ హాస్పిటల్ లో నిర్వహించే మెడికల్ టూరిజం ఈవెంట్ ను ప్రత్యేకంగా అధికారులు నిర్వహిస్తున్నారు. ఖర్చు తక్కువ.... ప్రభావవంతమైన చికిత్సలు అమెరికా, యూరప్ వంటి దేశాలతో పోలిస్తే తెలంగాణలో చికిత్స ఖర్చులు 60–80% తక్కువ. దాదాపు శతాబ్ద కాలంగా వైద్య సేవలు అందిస్తున్న ఉస్మానియా ఆస్పత్రి , నిమ్స్ , వీఛీజీ క్యాన్సర్ ఆసుపత్రి, అపోలో హాస్పిటల్స్, యాశోదా హాస్పిటల్స్, అపోలో కాంటినెంటల్ హాస్పిటల్స్ వంటి ప్రైవేట్ ఆసుపత్రులు అత్యాధునిక సాంకేతికత (రోబోటిక్ సర్జరీ, టెలిమెడిసిన్), మల్టీస్పెషాలిటీ కేంద్రాలతో....కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, క్యాన్సర్ చికిత్స, ట్రాన్స్ప్లాంటేషన్, కాస్మెటిక్ ప్లాస్టిక్ సర్జరీ,ఫెర్టిలిటీ చికిత్సలు అవయవ మార్పిడి వంటి సంక్లిష్ట ప్రక్రియలకు నిపుణులైన వైద్యులతో సమర్థవంతమైన చికిత్స అందిస్తున్నారు.ఇక, మెడికల్ చార్జీల కొస్తే, అమెరికా తదితర పాశ్చాత్య దేశాలలో హార్ట్ సర్జరీకి/ బై పాస్ సర్జరీ ఒక లక్ష డాలర్లు అవుతుండగా హైదరాబాద్ లో మాత్రం కేవలం 5 వేల డాలర్ల నుండి 10 వేల డాలర్లు మాత్రమే ఖర్చు అవుతున్నాయి అదేవిధంగా, మోకాలు నీ రీప్లేస్ మెంట్ సర్జరీకి వెస్టర్న్ కౌంటరి లలో 40 వేల నుండి 60 వేల డాలర్లు అవుతుండగా, హైదరాబాద్ లో మాత్రం ఐదు వేల డాలర్ల లోపే అవుతున్నాయి. డెంటల్ సమస్యలకు విదేశాలలో ఐదు వేల డాలర్లు అవుతుండగా మన దగ్గర వ్యయి డాలర్ల లోపే అవుతున్నాయి అందుకే, విదేశాలనుండి వైద్య అవసరాలకు పెద్ద సంఖ్యలో హైదరాబాద్ వస్తున్నారు పైగా తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్ లో అనేక ఆసుపత్రులు అత్యుత్తమ వైద్య చికిత్సగా గుర్తింపుగా భావించే జీఐ× (జాయింట్ కమిషన్ ఇంటర్నేషనల్) , NABH అక్రిడిటేషన్లను సాధించాయి, ఇది రోగుల నమ్మకాన్ని మరింతగా పెంచింది. ఆధునిక వైద్యంతో పాటూ భారత సంప్రదాయ వైద్య విధానాల పట్ల విదేశీయులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ నేపథ్యంలో సంప్రదాయ వైద్య విధానాలైనా ఆయుర్వేద, హోమియో, యునాని పై కూడా ప్రచారం నిర్వహించేందుకు, వాటి ప్రయోజనాలను తెలిపేందుకు తద్వారా భారత సంప్రదాయ వైద్య సేవలను విదేశీయులకు చేరువ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.మెడికల్ హెల్త్ టూరిస్ట్ లను ఆకర్షిస్తున్న అంశాలు ఇవే తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన చికిత్సలు, అత్యంత నైపుణ్యం కలిగిన వైద్యులు, నిపుణులు, కనీస నిరీక్షణ సమయాలు, ఇంగ్లీష్ మాట్లాడే సిబ్బంది , కమ్యూనికేషన్ సౌలభ్యం, ప్రభుత్వ మద్దతు , వైద్య వీసా (ఇ–వీసా), స్నేహపూర్వక వాతావరణం, కనెక్టివిటీ, రాష్ట్ర ప్రభుత్వ మద్దతుఫలితంగా అమెరికా, రష్యా, బ్రిటన్, ఆఫ్రికా, మధ్య ప్రాచ్యం నుండి రోగులు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. దీనివల్ల తెలంగాణలో మెడికల్ టూరిజం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది.రెండు రెట్లు పెరిగిన విదేశీ హెల్త్ టూరిస్టులు 2014 సంవత్సరంలో 75 వేల 171 మంది విదేశీ విదేశీ హెల్త్ టూరిస్టులు వైద్య సేవలు పొందేందుకు హైదరాబాద్ కి రాగా... 2024 సంవత్సరం వరకూ దశాబ్ద కాలంలో 1 లక్షా 55 వేల 313 మంది విదేశీయులు వచ్చారు.అదే సమయంలో 2024 సంవత్సరంలో 8 కోట్ల 82 లక్షల 39 వేల 675 మంది రోగులు దేశంలోనీ వివిధ రాష్ట్రాల నుంచి వైద్య సేవల కోసం తెలంగాణ కు వచ్చారు. ఇప్పటికే మెడికల్ టూరిజంలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా ఉండగా, మిస్ వరల్డ్ ఈవెంట్ నిర్వహణతో మెడికల్ టూరిజంలో తెలంగాణ ను గ్లోబల్ స్థాయిలో నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.



# ఫ్యూచర్ సిటీలో "ఈ - సిటీ"

- వేయి ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి
- రాష్ట్రంలో సిరా నెట్ వర్క్స్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ రూ.300 కోట్ల పెట్టుబడి
- 2500 మంది యువతకు ఉపాధి
- **రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న "ఫ్యూచర్ సిటీ"లో వేయి ఎకరాల్లో ప్రత్యేకంగా "ఎలెక్ట్రానిక్ సిటీ(ఈ సిటీ)ని అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.రాష్ట్రంలో సయుక్తంగా రూ.300 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన టెలికాం ఉత్పత్తుల సంస్థలు సిరా నెట్ వర్క్స్(తైవాన్), ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్(తెలంగాణ) ప్రతినిధులతో ఆయన శనివారం సచివాలయంలో సమావేశమయ్యారు. ఎలెక్ట్రానిక్ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. ఈ తరహా పరిశ్రమలు ఏర్పాటులో పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తామన్నారు. టైర్ -2, టైర్ -3 నగరాలు, పట్టణాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చేపారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలిస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో వారి అవసరాలకు అనుగుణంగా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యయ్యేందుకు ముందుకొచ్చిన సిరా నెట్ వర్క్స్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.సుమారు 10 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఈ పరిశ్రమ ద్వారా 2500 మంది యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇక్కడ 5జీ నెట్ వర్క్స్ , మల్టీ లేయర్ నెట్వర్కింగ్ సొల్యూషన్స్, సర్వర్స్ తదితర టెలికాం ఉత్పత్తులను తయారు చేస్తారన్నారు. ఈ పెట్టుబడితో ఇండో తైవాన్ మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో టీజీఐసీసీ సీఈవో మధుసూదన్, టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, సిరా నెట్వర్క్స్ ప్రతినిధులు చుయాన్, జాయ్ భట్టాచార్య, డొగియాస్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ నుంచి రణ్వీందర్ సింగ్, గీతాంజలి సభర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి ఇంటికి రూ. 5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

- ఈ ఏడాది 22 వేల కోట్ల రూపాయిలతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
- శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికేట్ల అందజేత
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ :- భారతదేశంలో పేదలకు ఇంత పెద్ద ఎత్తున రూ. 5 లక్షలతో సంవత్సరానికి నాలుగున్నర లక్షల ఇండ్లు నిర్మిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్న సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ ఏడాది 22 వేల కోట్ల రూపాయిలతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నామని ఇందుకు సంబంధించి మరికొద్దిరోజుల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేస్తామని ఇప్పటికే పైలట్ గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. హౌసింగ్ కార్పొరేషన్ లో అవుట్ సోర్సింగ్ లో నియామకమైన 350 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ( న్యాక్) లో ఆరు రోజుల పాటు శిక్షణ పొందారు. శనివారం నాడు న్యాక్‌లో మంత్రి పొంగులేటి శిక్షణ పొందిన ఇంజనీర్లకు సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అవినీతికి ఆస్కారం లేకుండా నిజాయితీ నిబద్ధతతో పనిచేసి పేదవాడి చిరకాల కోరిక నెరవేరుస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగస్వాములు కావాలని అసిస్టెంట్ ఇంజనీర్లకు విజ్ఞప్తి చేశారు. ఎంపికైన 350 మంది ఇంజనీర్లలో 45 శాతం మహిళలే ఉండడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఎన్ని వత్తిళ్లు వచ్చినా కూడా మెరిట్ పద్ధతిలోనే ఎంపిక చేయడం జరిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఏ సంక్షేమ పథకం కింద ఒక్క లబ్దిదారునికి 5 లక్షల రూపాయిలు ఇస్తున్న పథకం లేదని అన్నారు. ఇండ్ల పథకాల్లో కూడా కేంద్రం ఇస్తున్న నిధులతోనే అన్ని రాష్ట్రాలు సరిపెడుతున్నాయని కానీ తెలంగాణ రాష్ట్రంలో పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ ప్రభుత్వం 5 లక్షల రూపాయిలతో 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఇండ్లను లబ్దిదారుడే నిర్మించుకునేలా పథకాన్ని రూపొందించిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం కొద్దిరోజుల్లోనే నాలుగు లక్షల మంది జాబితా ఫైనల్ చేయబోతున్నామని విధుల్లో చేరిన వెంటనే అసిస్టెంట్ ఇంజనీర్లు ఈ జాబితాలపై దృష్టి సారించాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలు, వత్తిళ్లకు గురికాకుండా అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు లభించేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల చెల్లింపుల్లో ఎలాంటి మధ్యవర్తులు ప్రమేయానికి ఆస్కారం లేకుండా ఉండేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నామని తెలిపారు. వివిధ దశల్లో నిర్మాణం పూర్తి చేసుకున్నలబ్ధిదారులకు ప్రతిసోమవారం చెల్లింపులు చేస్తున్నామని తెలిపారు. నిర్మాణ రంగంలో తనకు ఉన్న అనుభవంతో తక్కువ ఖర్చు, నాణ్యతతో ఇండ్లను నిర్మించడానికి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగిందని యువ ఇంజనీర్లు కూడా ఈ అంశాలపై ప్రధానంగా దృష్టి సారించి లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. పదోన్నతులు పొందిన 21 మందికి సర్టిఫికేట్లు అందజేత స్టాంప్స్ %ఉ% రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులు పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించారు.వీరికి మంత్రి గారు పదోన్నతి పొందిన సర్టిఫికేట్లను అందజేశారు.



నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ ( న్యాక్)లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు శనివారం సర్టిఫికేట్లు అందజేస్తున్నరెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి ఫుట్ బాల్ ప్రోత్సాహక అవార్డు

హైదరాబాద్ : అఖిల భారత ఫుట్ బాల్ సమాఖ్య (ఎఐఎఫ్ఎఫ్) వార్షిక అవార్డుల దినోత్సవం 02.05.2025 న భువనేశ్వర్ లో జరిగింది. 2024-25 సంవత్సరానికి గాను తెలంగాణలోని హైదరాబాద్లో ఫుట్ బాల్ ను ప్రోత్సవించడంలో, ప్రోత్సహించడంలో విశేష కృషి, సహకారం అందించినందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణను అఖిల భారత ఫుట్ బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) ఏఐఎఫ్ఎఫ్ వార్షిక అవార్డుల దినోత్సవం సందర్భంగా సత్కరించింది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోనిబాలా దేవి ఐఎఫ్ఎస్ ఈ అవార్డును అందుకున్నారు.ఏఐఎఫ్ ఎఫ్ వార్షిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఏఐఎఫ్ ఎఫ్




అధ్యక్షుడు శ్రీ కల్యాణ్ చౌబే, ఒడిశా గౌరవ ఉపముఖ్యమంత్రి శ్రీ కనక్ వర్ధన్ సింగ్ దేవ్, ఒడియా భాషా సాహిత్యం, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ సూర్యవంశీ సూరజ్, ఐఏఎస్, ఒడిశా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ భాస్కర్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఐఏఎస్, ఒడిశా ప్రభుత్వ క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర సభ్యులు అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీమతి సోనీ బాలాదేవి, ఐఎఫ్ఎస్ మాట్లాడుతూ తెలంగాణ ఫుట్ బాల్ కు దక్కిన గౌరవం, రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని పెంపొందించడానికి తెలంగాణ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు.

ఏఐఎఫ్ఎఫ్ కు తెలంగాణ ప్రభుత్వం తరపున వీసీ అండ్ ఎండీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కృతజ్ఞతలు తెలియజేశారు.

# మిస్ వరల్డ్ -2025 ఏర్పాట్లపై సీఎస్ టెలీకాన్ఫరెన్స్

## ఏర్పాట్లు పూర్తి చేయాలంటూ ఆదేశాలు



హైదరాబాద్, మే 03:: ఈ నెల 10వ తేదీ నుండి హైదరాబాద్‌లో జరగనున్న మిస్ వరల్డ్ 2025కు సంబంధించిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సీనియర్ పోలీసు అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులతో శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విస్తృత స్థాయి ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన సమీక్ష సమావేశంలో సూచించిన విధంగా చేపట్టిన ఏర్పాట్ల పై సవివరమైన నివేదికను అందించాలని సీఎస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుండి వచ్చే అతిథులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ ను ఆదేశించారు. విమానాశ్రయం, హెూటల్స్, అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వహించే వేదికల వద్ద గట్టి భద్రతను కల్పించాలన్నారు. పోటీదారుల కోసం సవివరమైన బుక్‌లెట్ సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దాలని జీహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు.

డీజిపి జితేందర్, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఇతర అధికారులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.




**మిస్ వరల్డ్ -2025 పోటీల్లో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు విచ్చేసిన మిస్ కెనడా ఎమ్మా డెన్నా కేథరిన్ మారిషన్ శంషాబాద్ ఎయిర్ పోర్టులో సాంప్రదాయ పద్ధతిలో శనివారం ఘన స్వాగత పలికారు.**

# సంపాదకీయం

## మానవ హక్కులకు ట్రంప్ విఘాతం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన సుంకాల ఆంక్షలు ఒక వంక అంతర్జాతీయంగా అస్థిరమైన ఆర్థిక వ్యవస్థకు దారితీస్తుండగా, మరోవంక ఆయన సాగిస్తున్న హక్కుల వ్యతిరేక ప్రచారం మానవ హక్కులు తుడిచిపెట్టుకుపోయేందుకు దారితీస్తున్నట్లు, బిలియన్ల మంది ప్రజలను ప్రమాదంలోకి నెట్టివేస్తున్నట్లు మానవ హక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ 'ట్రంప్ ప్రభావం' 2024 అంతటా ఇతర ప్రపంచ నాయకులు చేసిన నష్టాన్ని మరింత పెంచిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తన వార్షిక నివేదిక 'ది స్టేట్ ఆఫ్ ది వరల్డ్ హ్యూమన్ రైట్స్'ను విడుదల చేస్తూ హెచ్చరించింది. అందరికీ సార్వత్రిక మానవ హక్కులను నిర్మించడానికి దశాబ్దాలుగా చేస్తున్న కృషిని హరించే విధంగా నిరంకుశ పద్ధతులు, కార్పొరేట్ దురాశల కలయికతో కూడిన క్రూరమైన కొత్త యుగంలోకి మానవాళి మునిగిపోవడాన్ని వేగవంతం చేసిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ 150 దేశాలలో పరిస్థితిని అంచనా వేసింది. 'తన రెండవ పదవీకాలంలో వందరోజులు గడిచిన తర్వాత, అధ్యక్షుడు ట్రంప్ సార్వత్రిక మానవ హక్కుల పట్ల పూర్తి ధిక్కారాన్ని మాత్రమే ప్రదర్శించారు. మన ప్రపంచాన్ని సురక్షితమైన, న్యాయమైన ప్రపంచంగా మార్చడానికి రూపొందించిన కీలకమైన అమెరికా, అంతర్జాతీయ సంస్థలు, చొరవలను ఆయన ప్రభుత్వం వేగంగా, ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుంది. బహుపాక్షికత, జాతి, లింగ న్యాయం, ప్రపంచ ఆరోగ్యం, ప్రాణాలను కాపాడే వాతావరణ చర్య అనే భావనలపై ఆయన చేసిన పూర్తి దాడి ఆ సూత్రాలు, సంస్థలు ఇప్పటికే ఎదుర్కొన్న గణనీయమైన నష్టాన్ని మరింత తీవ్రతరం చేస్తోంది' అని ఆమ్నెస్టీ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కల్లామార్డ్ తెలిపారు. 2024లో ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ డాక్యుమెంట్ చేసిన భావప్రకటనా స్వేచ్ఛ, సంఘం- శాంతియుత సమావేశాలను లక్ష్యంగా చేసుకుని నిరంకుశ చట్టాలు, విధానాలు, ఆచరణల విస్తరణ మానవ హక్కులపై ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకతకు కేంద్రంగా ఉంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు జవాబుదారీతనం నుండి తప్పించుకోవడానికి, తమ అధికారాన్ని పెంచుకోవడానికి, మీడియా సంస్థలను నిషేధించడం ద్వారా, ఎన్‌జిఒలు, రాజకీయ పార్టీలను రద్దు చేయడం లేదా సస్పెండ్ చేయడం ద్వారా, 'ఉగ్రవాదం' అనే నిరాధారమైన ఆరోపణలపై విమర్శకులను జైలులో పెట్టడం ద్వారా, మానవ హక్కుల పరిరక్షకులు, వాతావరణ కార్యకర్తలు, గాజా సంఘీభావ నిరసనకారులు, ఇతర అసమ్మతివాదులను నేరస్థులుగా చేయడం ద్వారా భయాన్ని కలిగించడానికి ప్రయత్నిస్తున్నాయి. అనేక దేశాలలో భద్రతా దళాలు పౌర అవిధేయతను అణిచివేసేందుకు సామూహిక ఏకపక్ష అరెస్టులు, బలవంతపు అదృశ్యాలు, తరచుగా ప్రాణాంతకమైన బలప్రయోగాన్ని ఉపయోగిస్తున్నాయి. బంగ్లాదేశ్ అధికారులు విద్యార్థుల నిరసనలపై 'కనిపించినప్పుడు కాల్పులు' ఆదేశాలు జారీ చేయడంతో దాదాపు 1,000 మంది మరణించారు. మొజాంబిక్‌లో భద్రతా దళాలు వివాదాస్పద ఎన్నికల తర్వాత సంవత్సరాలలో నిరసనలపై అత్యంత దారుణమైన అణచివేతను ప్రారంభించడంతో కనీసం 277 మంది మరణించారు. టర్కి నిరసనలపై పూర్తి నిషేధాలు విధించింది. శాంతియుత ప్రదర్శనకారులపై చట్టవిరుద్ధమైన, విచక్షణారహితమైన బలప్రయోగం కొనసాగిస్తోంది. అయితే, అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ కొన్ని మానవ హక్కులను నిలిపివేసి, యుద్ధ చట్టాన్ని ప్రకటించినప్పుడు దక్షిణ కొరియాలో ప్రజాశక్తి ప్రబలంగా ఎదురు తిరిగి ఆయనను పదవి నుండి తొలగించారు. భారీ ప్రజా నిరసనల తర్వాత ఆ చర్యలను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఘర్షణలు పెరిగేకొద్దీ ప్రభుత్వ దళాలు, సాయుధ సమూహాలు ధైర్యంగా యుద్ధ నేరాలకు పాల్పడుతున్నాయి. అంతర్జాతీయ మానవతా చట్టం, ఇతర తీవ్రమైన ఉల్లంఘనలకు పాల్పడుతూ ఉండడంతో లక్షలాది మంది ప్రజల జీవితాలను ఛిద్రం చేస్తున్నాయి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ చేసిన మారణహోమాన్ని ఒక మైలురాయి నివేదికలో నమోదు చేసింది. వెస్ట్‌బ్యాంక్‌లో దాని వర్ణవివక్ష, చట్టవిరుద్ధమైన ఆక్రమణ వ్యవస్థ మరింత హింసాత్మకంగా మారింది. రష్యా 2024లో అంతకు ముందు సంవత్సరం కంటే ఎక్కువ మంది ఉక్రేనియన్ పౌరులను చంపింది. పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం కొనసాగించింది. నిర్బంధించిన వారిని హింసకు, బలవంతపు అదృశ్యానికి గురిచేసింది. సూడాన్ ప్రభుత్వ రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మహిళలు, బాలికలపై విస్తృతమైన లైంగిక హింసను ప్రయోగించాయి. ఇవి యుద్ధ నేరాలు, మానవాళికి వ్యతిరేకంగా జరిగే నేరాలకు సమానం. సూడాన్‌లో రెండు సంవత్సరాల అంతర్యుద్ధం కారణంగా మరెక్కడా లేని విధంగా అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వారి సంఖ్య 11 మిలియన్లకు పెరిగింది. అయినప్పటికీ, ఆ వివాదం దాదాపు మొత్తం ప్రపంచ ఉదాసీనతకు దారితీసింది. రోహింగ్యాలు మయన్మార్‌లో జాత్యహంకార దాడులను ఎదుర్కొంటూనే ఉన్నారు. దీనివల్ల చాలా మంది రాఖైన్ రాష్ట్రంలోని తమ ఇళ్లనుండి పారిపోయారు. ట్రంప్ పరిపాలన భారీ విదేశీ సహాయ కోతలు విధించడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. పొరుగున ఉన్న థాయిలాండ్‌లోని శరణార్థి శిబిరాల్లోని ఆసుపత్రులను మూసివేయడం, పారిపోతున్న మానవ హక్కుల పరిరక్షకులను బహిష్కరణకు గురిచేయడం, సంఘర్షణ నుండి బయటపడటానికి ప్రజలకు సహాయపడే కార్యక్రమాలను ప్రమాదంలో పడేసేలా చేసింది. పారిస్ ఒప్పందాన్ని విరమించుకోవాలన్న అధ్యక్షుడు ట్రంప్ నిర్లక్ష్య నిర్ణయం, ఆయన 'డ్రిల్, బేబీ డ్రిల్' అనే పల్లవి ఈ వైఫల్యాలను మరింత పెంచాయి. 2024 రికార్డు స్థాయిలో అత్యంత వేడిగా ఉన్న సంవత్సరం. పారిశ్రామిక పూర్వ స్థాయిల కంటే 1.5 ఒసి దాటిన మొదటి సంవత్సరం. దక్షిణాసియా, యూరప్‌ను సర్వనాశనం చేసిన వరదలు, దక్షిణాఫ్రికాను ధ్వంసం చేసిన కరువులు, అమెజాన్ వర్షారణ్యాలను ధ్వంసం చేసిన మంటలు, అమెరికాలో విధ్వంసం సృష్టించిన తుఫానులు ప్రస్తుత స్థాయిలలో కూడా ప్రపంచ తాపన అపారమైన మానవ నష్టాన్ని బయటపెట్టాయి. ఈ శతాబ్దంలో 3ఒసి పెరుగుదల అంచనా వేయడంతో ఇటీవలి కాలిఫోర్నియా కార్చిచ్చులు ఇంటికి దారితీసినట్లుగా, పెరుగుతున్న తీవ్రమైన అసహజ విపత్తుల నుండి తాము రోగనిరోధక శక్తిని కలిగిలేమని ధనిక దేశాలు తెలుసుకోవాలి. ప్రభుత్వాలు కొత్త టెక్నాలజీలను తగినంతగా నియంత్రించడంలో విఫలమవడం, నిఘా సాధనాలను దుర్వినియోగం చేయడం, కృత్రిమ మేధస్సును ఉపయోగించడం ద్వారా వివక్ష, అసమానతలను పెంచడం ద్వారా ప్రస్తుత, భవిష్యత్తు తరాలకు మరింత హాని కలిగిస్తున్నాయి. టెక్ సంస్థలు చాలా కాలంగా వివక్ష, నిరంకుశ పద్ధతులను సులభతరం చేశాయి. పైగా, అధ్యక్షుడు ట్రంప్ ఈ ధోరణిని మరింత తీవ్రతరం చేశారు. సోషల్ మీడియా కంపెనీలు రక్షణలను వెనక్కి తీసుకోవాలని ప్రోత్సహించారు. మెటా మూడవ పార్టీ వాస్తవ తనిఖీని తొలగించడం సహా ద్వేషపూరిత, హింసాత్మక కంటెంట్ వ్యాప్తిని అనుమతించే వ్యాపార నమూనాను రెట్టింపు చేశారు. ట్రంప్ పరిపాలన, టెక్ బిలియనీర్ల మధ్య సమన్వయం ప్రబలమైన అవినీతి, తప్పుడు సమాచారం, శిక్షార్హత, కార్పొరేట్ అధికారాన్ని స్వాధీనం చేసుకునే యుగానికి తలుపులు తెరిచే ప్రమాదం ఉంది. తన ప్రమాణ స్వీకారోత్సవంలో టెక్ బిలియనీర్లను ప్రధాన స్థానంలో కూర్చోబెట్టడం నుండి ప్రపంచంలోని అత్యంత ధనవంతుడికి ప్రభుత్వ యంత్రాంగానికి అపూర్వమైన ప్రాప్యతను ఇవ్వడం వరకు, అధ్యక్షుడు ట్రంప్ తన స్వార్థపరులైన, కార్పొరేట్ మిత్రులను మానవ హక్కులు లేదా చట్టపాలన పట్ల కనీస గౌరవం లేకుండా ఉన్మాదంగా ప్రవహించేలా చేస్తారని తెలుస్తోంది అని ఆగ్నెస్ కల్లామార్డ్ పేర్కొన్నారు. ఈ సంవత్సరం ట్రంప్ పరిపాలన ఐసిసి ప్రాసిక్యూటర్‌పై విధించిన సిగ్గులేని ఆంక్షలతో శక్తివంతమైన దేశాల నుండి పెరుగుతున్న వ్యతిరేకత ఉన్నప్పటికీ, అంతర్జాతీయ న్యాయం, బహుపాక్షిక సంస్థలు అత్యున్నత స్థాయిలో జవాబుదారీతనం కోసం ఒత్తిడి చేస్తూనే ఉండటం హర్షింపదగిన పరిణామం. గ్లోబల్ సౌత్ ప్రభుత్వాలు అనేక ముఖ్యమైన కార్యక్రమాలకు నాయకత్వం వహించాయి. ఇజ్రాయెల్, గాజా, లిబియా, మయన్మార్, రష్యాలోని సీనియర్ ప్రభుత్వ అధికారులు, సాయుధ సమూహాల నాయకులపై ఐసిసి అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. కాబట్టి మన దారికి ఎవరు అడ్డు వచ్చినా, మనం తమ స్వార్థ ప్రయోజనాలకోసం, విచ్చలవిడిగా ప్రజల మానవ హక్కులను హరించడానికి ప్రయత్నించే పాలనలను ప్రతిఘటించడం కొనసాగించాలి. ఈ గ్రహం మీద ఉన్న ప్రతి ఒక్కరి స్వాభావిక గౌరవం, మానవ హక్కులపై మన ఉమ్మడి నమ్మకంలో మన విస్తారమైన, అస్థిరమైన ఉద్యమం ఎప్పటికీ ఐక్యంగా ఉంటుందని ఆశిద్దాం.

# సంగీత సామ్రాజ్య రారాజు త్యాగరాజు



అసంఖ్యాక కీర్తనలకు ప్రాణం పోసి, కర్ణాటక సంగీతంలోని నియమాలను సోదాహరణంగా నిరూపించి, కర్ణాటక సంగీతానికి మూల స్తంభమై, త్రైమూర్త్య వాగ్గేయకారులలో ఒకరై, నాదోపాసన ద్వారా, భగవంతుని తెలుసుకో వచ్చునని నిరూపించి, ఆరాధనీయులు అయినారు... త్యాగయ్య, త్యాగబ్రహ్మగా వినుతికెక్కిన వాగ్గేయ కారుడు కాకర్ల త్యాగరాజు, త్యాగయ్య కీర్తనలు, శ్రీరామునిపై ఆయనకుగల విశేష భక్తిని, వేదాలపై, ఉపనిషత్తులపై ఆయనకున్న జ్ఞానాన్ని తెలియ పరుస్తాయి. ఉపనయనం తరువాత తండ్రిగారి బోధలు, 18వ ఏట రామకృష్ణానంద పరబ్రహ్మం ఉపదేశం చేసిన రామ షడక్షరీ మంత్ర ప్రభావం, తల్లి అలవర్చిన భక్తి సంగీతాలు బాల్యంలోనే బీజాంకురాలై త్యాగ రాజస్వామి వారిలో మూర్తీభవించాయి. నేటి ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా కంభం మండలం కాకర్ల గ్రామంలో, 1767 లో మే 4న, తెలుగు వైదిక కుటుంబీకులైన కాకర్ల రామబ్రహ్మం, సీతమ్మ పుణ్య దంపతులకు త్యాగరాజు మూడవ సంతానంగా జన్మించారు. ఆయన జన్మనామం కాకర్ల త్యాగ బ్రహ్మం. ములకనాడు తెలుగు బ్రాహ్మణులు, త్రిలింగ వైదీకులు, అయన పూర్వీకులు ప్రస్తుత ప్రకాశం జిల్లా కంభం మండలంలో కాకర్ల అను గ్రామం నుండి తమిళ దేశానికి వలస వెళ్లారు. తండ్రి తంజావూరు ప్రభువు శరభోజి వద్ద ఉండే వారు. తాత గిరిరాజ కవి. త్యాగ బ్రహ్మం విద్యకోసం, తిరువారూర్ నుండి తిరువయ్యూరు వెళ్లారు. అక్కడ సంస్కృతం, వేద వేదాంగములు ఆమూలాగ్రంగా పఠించి, శొంఠి వెంకట రమణయ్య వద్ద, భక్తిశ్రద్ధలతో సంగీతంలో ప్రావీణ్యం సంపాదించు కున్నారు. తండ్రి పిన్న వయసు నందే స్వర్గ ప్రాప్తి నొందగా, అన్నదమ్ముల మధ్య భాగ పరిష్కారంలో, తమ వంతు వచ్చిన, శ్రీరామ లక్ష్మణ కుల విగ్రహాలను పూజిస్తూ, "ఉ ఛ" వృత్తి స్వీకరించి, ఇష్ట దైవమైన శ్రీ రాముని పై కృతుల రచనలో అధికభాగం గడిపారు. త్యాగయ్య 96 కోట్ల శ్రీరామ నామ జపం ఆచరించి భగవద్దర్శనం, ఆశీర్వచనం పొందారని చెబుతారు. 18 ఏళ్ల వయసులో, పార్వతి అనే యువతిని వివాహ మాడారు. పార్వతి చిరు ప్రాయ మరణంతో, ఆమె సోదరి కమలను పరిణయ మాడారు. సీతా లక్ష్మి అనే కూతురు కలిగింది, ఆమె ద్వారా మనమడు కూడా కలిగాడు. కానీ, మనమడు చిన్నతనం లోనే మృతి చెందడంతో, ఆయనకు వారసులు లేకుండా పోయారు. శొంఠి వెంకట రమణయ్య శిష్యరికంలో 13వ ఏటనే "నమో నమో రాఘవా" అనే కీర్తనను "దేశిక తోడి రాగం"లో స్వరపరిచారు. త్యాగరాజు మంచి వైణికులు కూడా. గురువుగారి గృహములో చేసిన కచేరీలో, త్యాగరాజ పంచరత్న కృతులలో ఐదవది అయిన, "ఎందరో మహానుభావులు" కీర్తన స్వరపరచి గానం చేశారు. త్యాగయ్య గొప్పతనాన్ని గుర్తించిన గురువు, తంజావూరు రాజుకు చెప్పగా, ఆ రాజు ధన, కనక, వస్తు, వాహనాలతో సభకు ఆహ్వానించాడు. కానీ తనకు "నిధి కన్నా రాముని సన్నిధి సేవే సుఖమ"ని భావించి, త్యాగయ్య అన్నింటిని తిరస్కరించారు. సంగీతంలో తన ప్రావీణ్యాన్ని ప్రదర్శించడం కన్నా, భగవదారాధనకు ఒక సాధనంగానే చూశారాయన. తంజావూరు రాజు కానుకల తిరస్కార ఫలితంగా, సోదరుడు జపేశుడు, త్యాగయ్యచే నిత్య పూజలందుకునే, శ్రీరామ పట్టాభిషేకం విగ్రహాలను, కావేరీ నదిలో విసిరి వేయగా, శ్రీరామ వియోగాన్ని భరించలేక... దక్షిణ దేశ యాత్రలు చేసి, ఎన్నో ఆలయాలు, తీర్థ క్షేత్రాలను దర్శించారు. ఈ క్రమంలో అత్యద్భుత కీర్తనలను రచించారు. "రామేతి మధురం వాచం" అన్నట్లు 96 కోట్ల సార్లు రామ నామాన్ని జపించి, స్వీయానుభవ భావనలే కృతి రూపంలో మలచి గాంధర్వగాన మధురానుభూతిగా లోకానికి అందించారు. భూలోక నారదుడైన త్యాగరాజ స్వామికి, దేవ ఋషి అయిన "నారదుడే స్వయంగా సంగీతంలోని రహస్యాలను చెప్పి, "స్వరార్ణవము" ఇచ్చినట్లు, సందర్భంలోనే "సాధించెనే మనసా" అనే పంచ రత్న మాలిక లోని మూడవ కృతి చేసినట్లు ప్రాచుర్యంలో ఉన్నది. నారద అనుగ్రహ ఫలితంగానే అనేక విషయాలు గ్రహించి, 24వేల రచనలు, 800కీర్తనలు గావించాడు. మంత్రోపదేశంతో "స్వర్ణార్ణవం, నారదీయం" అనే రెండు సంగీత రహ స్యార్థ శాస్త్ర గ్రంథ రచనలు గావించారు. త్యాగయ్య కృతులను ప్రాపంచికం, తాత్వికం, కీర్తనం, నిత్యానుష్టానం, అని నాలుగు విధాలుగా గుర్తించారు. చాలావరకు తెలుగులో రచనలు చేసినా, అవి తెలుగు నాట కన్నా, తమిళ నాట ఎక్కువ ప్రాచుర్యం పొందాయి. జగదానంద కారకా అనే కీర్తన శ్రీరాముని 109 నామాలను ఉటంకిస్తుంది. "జగదానంద కారకా (నాట), దుడుకు గల (గౌళ), సాధించినే (అరభి), ఎందరో మహాను భావులు (శ్రీ), కన కన రుచిరా (వరాళీ.. అనేవి పంచ రత్న మాలికగా, "త్యాగరాజ ఆరాధనోత్సవాలలో ప్రారంభం కీర్తనలుగా గానం చేయ బడతాయి. త్యాగరాజ స్వామి పరమపదించిన దినమైన, పుష్య కృష్ణ పక్ష పంచమి నాడు, శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రధానంగా తమిళనాడు లోని తంజావూరు జిల్లా తిరువయ్యూరు లోని, త్యాగయ్య సమాధి ప్రాంగణాన, ఉత్సవాలు ఏటా జరుగుతాయి. త్యాగయ్య 1847 జనవరి 6న తన 79వ ఏట మరణించగా, ఆయన మరణానికి ముందు సన్యాసిగా మారగా, ఆయన భౌతిక కాయాన్ని కావేరీ తీరాన ఖననం చేసి, అక్కడ స్మారక చిహ్నాల నిర్మాణం గావించారు. ఆయన శిష్యగణం అక్కడే సంస్కరణ కార్యక్రమాలు జరుపగా, 1903 తర్వాత పట్టించుకునే స్థితిలో, ప్రముఖ సంగీత విద్వాంసులైన, ఉమయాల్పురం కృష్ణ భాగవతార్, సుందర భాగవతార్లు తమ గురువు సమాధి దయనీయ స్థితికి చలించి, పునరుద్ధరణ గావించారు. 1905లో త్యాగయ్య వర్ధంతి దినాన తిరువయ్యూరులో, అన్నదానం, సంప్రదాయ పూజలు ఘనంగా నిర్వహించారు. నాటినుండి దేశంలో పలుచోట్ల ఆరాధనోత్సవాలు నిర్వహిస్తుం డడం అనవాయితీగా వస్తున్నది. అలాగే త్యాగయ్య జన్మదినం రోజుని భారతీయ సంగీత దినోత్సవంగా జరుపు కుంటారు.

# సర్వోత్తమం దానం

భారతీయ సనాతన సంస్కృతి సాంప్రదాయ ధర్మాలలో దానానికి చాలా గొప్పతనం ఉంది. తపస్సు, జపము, ఇతర అనుష్టానాలు చేయడం వల్ల వచ్చే ఫలితం ఒక్క ఈ దానం చేయడం వల్ల వస్తుందని పెద్దల ఉవాచ. అంతటి సత్కర్మల కన్నా దానము యొక్క విశిష్టతను మన శాస్త్రాలలో వర్ణించ బడింది. ఇంకా దానధర్మములే మోక్ష సాధనాలని ఉపనిషత్తులు ఉపదేశిస్తున్నాయి. ఉపనిషత్తుల ప్రకారము, దానము చేయుట వలన మనిషిలో ఉండే లోభత్వమనే దుర్గుణము నశించిపోతుంది. కృతయుగంలో తపస్సు, త్రేతాయుగంలో యజ్ఞం, ద్వాపరయుగంలో దానం, కలియుగంలో ధ్యానం యుగధర్మాలుగా పేర్కొన్నారు. అయితే దానం అన్ని కాలాల్లోనూ ఉత్తమమేననేది స్పష్టం. శిబి, బలి చక్రవతులు ఈ లోకంలో నిత్య స్మరణకు పాత్రులైనారు. కర్ణుడు అధర్మ పక్షపాతిగా ఉన్నా, తన శరీరంలో అంతర్భాంగా ఉన్న సహజ కవచ కుండలాలను ఇస్తే చావు తప్పదని తెలిసి, ఇంద్రుడు కోరిదే తడవుగా అర్పించిన కర్ణుడు దానకర్ణుడుగా ప్రసిద్ధుడైనాడు. శిబి చక్రవర్తి పావురం రూపంలో వచ్చిన వారు మానవమాత్రులు కాదని గ్రహించి, పరీక్షార్థుడు అయి, తన శరీరాన్ని కోసి దానం ఇచ్చిన ఉత్తముడు శిబి చక్రవర్తి. వచ్చింది మహా విష్ణువు అని తెలిసీ మూడడుగుల నేల దానం ఇవ్వడంవల్ల నాశనమవుతావని గురువు శుక్రాచార్యుడు చెప్పినా వినని సత్యసంధుడు బలిచక్రవర్తి దానగుణం సర్వకాలాలకూ ఆదర్శం. భూమికి పర్వతాలు, సముద్రాలు భారం కాదు. దానగుణం లేనివారే భారమవు తున్నారు అని పేర్కొన్నాడు శ్రీనాథుడు. దానమనేవి అవి నిత్యకర్మ కావచ్చు, లేదా నైమిత్తిక దానమో, కామ్యక దానమో, విమల దానమో అయిన కర్మ కార్యాలు కావచ్చు. అంటే ఆకలి గొన్నవారికి ఆహారమును ఇవ్వడాన్ని అన్నదానము అంటారు. అలాకాకుండా ప్రతిరోజూ చేసే అన్నదానాన్ని నిత్యాన్న దానము అంటారు. ఈ నిత్యాన్న దానాన్ని అనేక దేవస్థానాలలోను, ధార్మిక సంస్థలలోనూ చూస్తూనే ఉంటాము. ఇలాంటి అన్నదానాలకు తమ వంతు సహాయాన్ని తప్పకుండా అందించాలి. అలాగే ఇలాంటి అన్నదానాలకు తయారు చేయించే పదార్థాలను తయారు చేయించేవారు, తయారు చేసేవారు కూడా ఆ పదార్థాలను భగవంతుడికి సమర్పించే పవిత్ర నైవేద్యాలు అనే పరమ పవిత్రమైన భక్తి భావనతో అంతే పవిత్రంగా తయారు చేస్తే పుణ్యం లభిస్తుంది. దానం అనే పవిత్ర కార్యాన్ని మొక్కుబడిగా చేయడం కూడా పాపమే. నైమిత్తిక దానమంటే ప్రత్యేక దినాలలో చేసే దానాలు. గ్రహణాలు, సంక్రమణాల వంటి రోజుల్లో చేసేవి. చాలా మంది తమ పుట్టినరోజు నాడో, పెళ్ళిరోజు నాడో, ఇతర ప్రత్యేకమైన దినాలలోనో చేస్తుంటారు. ఉగ్రరథ, భీమరథ శాంతులలో భాగంగా కూడా ఈ దానాలు చేస్తారు. ఎవరైనా మరణిస్తే, వారి కర్మలు




అయ్యాక, పదవ రోజున దశ దానాలు చేస్తారు. ఇవన్నీ నైమిత్తికమైన దానాలు అనబడతాయి. కామ్యక దానాలంటే, ఏదైనా తమ కోరిక తీరడం కోసమో, లేక తనవారి, ఊరి వారందరి క్షేమం కోసమో చేసే పూజలు లేదా యజ్ఞ యాగాదులలో భాగముగా చేసే దానాలనే కామ్యక దానాలంటారు. అందులో బంగారము, వెండి గోవులను దానంగా ఇస్తారు. నాలుగోది, యతులు, గురువులకు, సన్యాసులకు ఇచ్చే దానములు విమల దానములు. దాతకు యే కోరికా, అవసరమూ ఉండవచ్చు, ఉండక పోనూవచ్చు. వీటిని భయంతో కాకుండా కేవలము భక్తితోనో, దైవ చింతతోనో చెయ్యాలి. ఈ దానాలు అన్నీ కూడా, మూడో కంటికి తెలియకుండా, తమ గొప్పకోసమో, ఇతరుల మెప్పు కోసమో కాకుండా చేసినపుడే, ఫలితాలు సఫలవంతము అవుతాయి. ఈ మధ్య మనం ఎక్కువగా చూస్తున్నవి రెండు రకాలు... ప్రతిష్టాత్మక దానాలు, ప్రేరక దానాలు. ఎదుటి వారు ఎంత ఇచ్చారు అని తెలుసుకొని, తన పేరు ప్రఖ్యాతులు, ప్రతిష్టలు పెంచు కోవడం, తద్వారా ప్రచారం కోసం వారు ఇచ్చిన దానికంటే తాను ఎక్కువ దానం చేయడాన్నే ప్రతిష్టాత్మక దానాలు అంటారు. నేను దానం చేస్తున్నాను, నేను చేసే ఈ దానాన్ని పదిమందికి తెలిసే విధంగా బోర్డులు పెట్టించండి. ప్రచారం చేయండి. అది చూసి ఇతరులు కూడా దానం చేస్తారు అని అంటూ దానం చేసేవారి దానాన్ని ప్రేరక దానాలు అంటారు. నిజానికి దాన ధర్మాలు ఆచరించడానికి పూర్వం కొన్ని నియమాలు, కట్టుబాట్లూ ఏర్పరచారు. దానము చేసే దాత, తనకు ఏ విధమైన నివారింపలేని రోగాలు లేనప్పుడు, పాప సంచితుడు కానపుడు, పాతకాలు చుట్టుకొని లేనపుడు, తాను అనేక పుణ్యాలు చేసి, సద్గుణ సంపన్నుడై ఉన్నపుడు, ధనాన్ని నీతి, న్యాయ, ధర్మ మార్గములలో సంపాదించి నప్పుడు మాత్రమే దానము చేయుటకు అర్హుడు. దానము మీద శ్రద్ధ, భక్తి కలిగి ఉండటము, దానమనేది పుణ్య కార్యము అనే ఉద్దేశము కలిగి ఉండి దానం చేయుట ముఖ్యము. అంతే కాదు, గ్రహీత కూడా ఆ దానమును స్వీకరించుటకు అర్హుడై ఉండాలి. గ్రహీత చెడు అలవాట్లు, చెడు శీలము కలిగి ఉండరాదు. అయితే తాము ఇచ్చే వస్తువులు, పదార్థములు ఉపయోగ యోగ్యములుగా ఉండాలి. పాచిపోయిన, నిరుపయోగ వస్తువులు, పాడైపోయిన పదార్థాలు, పాలివ్వక వట్టిపోయిన ఆవులు, ఇతర లోహములను కలిపిన మిశ్రమ బంగారము వంటివి దానంగా ఇవ్వరాదు. తనకు చెందని వస్తువులు పదార్థములను ఎన్నటికీ దానము చేయరాదు, తాము స్వీకరించేవి అటువంటివే అని తెలిస్తే, తీసుకొనే వారు కూడా వాటిని తీసుకోరాదు. ఇవి రెండూ పాపమే. దాత, గ్రహీత కూడా, అక్రమ మార్గాల ద్వారా సంపాదించిన ధనమును దానములో విసర్జించాలి. అట్టి వాటిని ఇవ్వరాదు, తీసుకొనరాదు. అలాచేస్తే జీవితంలో విపరీత పరిణామాలు కలుగుతాయి. ఒక గృహస్తు, తన శక్తికి మించిన దానాలు ఎన్నటికీ చేయరాదు. గురువులు పుణ్యము వస్తుందని చెప్పారు కదా అని అప్పులు చేసి దానములు ఇవ్వరాదు. తాను ఇచ్చే దానము వలన తన కుటుంబ సభ్యులు కష్టాలను, నష్టాలను అనుభవించరాదు. సాధారణంగా, గృహస్తులు తమ ఆదాయములో కనీసము పది శాతము వరకూ దానంగా ఇవ్వవచ్చు. అంటే కనీసము పదిశాతం మాత్రమే అనికాదు. తమ స్తోమతను బట్టి కూడా దానం చెయ్యవచ్చు. ఎదుటి వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని దానం చేయాలి. ఇతరుల నుండీ అరువు తెచ్చుకున్నవీ, ఇతరులు తమవద్ద రక్షణకోసము ఉంచినవీ దానాలు ఇవ్వరాదు. ఇక గ్రహీతలు కూడా, స్వధర్మానికి సంబంధించని వాటిని దానాలుగా స్వీకరించరాదు. దానం ఇస్తానని వాగ్దానం చేసి ఇవ్వక పోవడం, ఒకసారి దానము ఇచ్చిన తరువాత దాని గురించి ప్రశ్నించడం లేదా తిరిగి వెనుకకు తీసుకోవడం వల్ల పాపానికి లోనౌతారు. దానము ఇస్తానని మాట ఇచ్చిఉంటే, ఆమాట తిరిగి తీసుకోరాదు. తప్పకుండా దానము ఇచ్చే తీరవలెను. సాకులు చెప్పి తిప్పుకొని తిరగడం కూడా పాపమే. దానములు అన్నిటిలోకి గోదానము, సువర్ణ దానము, తులాపురుష దానములు గొప్పవిగా చెపుతారు. కానీ వాటికన్నా జ్ఞానదానము, విద్యాదానము, ధర్మమునకు సంబంధించిన విషయ దానము చేయండం అతిగొప్పవని శాస్త్రాలు చెబుతున్నాయి.

# అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తత ఏదీ?

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. పాదచారులు, గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏటా ఏప్రిల్ మూడవ వారంలో వారం రోజులపాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, ఆస్పత్రులు, కంపెనీల్లో అవగాహన కార్యక్రమాలు చేపడతారు. ఆర్టీసీ బస్టాండ్లు, పెట్రోల్ బంకులు, మార్టు, అపార్ట్మెంట్లు, పాఠశాలలు, ఫ్యాక్టరీల, గ్యాస్ సరఫరా కేంద్రాల వద్ద డెమో నిర్వహిస్తారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తారు. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు, వరదలు, భూకంపాలు... ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు. అగ్ని ప్రమాదం సమయంలో ప్రతి క్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించ గలిగితే, ఎక్కువ నష్టం కలుగకుండా నివారించ వచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియచేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుదాఘాతం, ఎండ వేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కన పెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండా కాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్దపెద్ద అగ్నిప్రమాదాలు జరిగే ఆస్కారముంది. ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్ట వచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు కంగారు, అయోమయానికి గురికాకుండ ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆసుపత్రులు, హెూటళ్ళు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టు ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాలు చుట్టూ, ముందు భాగంలో గాలి వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాలు ముందు పెద్ద సైజ్ హెూర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ళు తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించటానికి మరో స్టెయిర్‌కేస్ సమకూర్చు కోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యా సంస్థలు, ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. ఇళ్లల్లో వంట గ్యాస్‌కనెక్షన్లు, వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయోగించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి మండే పదార్థం , వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయ బడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడం వల్ల సామాన్యంగా అగ్ని ప్రమాదాలు జరుగుతాయి. వీటి పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలి. అగ్ని ప్రమాదం సంభించినపుడు ఇంటి తలుపులు మూసి పొరుగు వారిని పిలవాలి. ప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారమందించాలి. అగ్ని ప్రమాదం జరిగినపుడు కంగారు పడక, జాగ్రత్తగా వ్యవహరించాలి. దుస్తులకు నిప్పంటుకున్నప్పుడు పరుగెత్తడానికి ప్రయత్నించక, నేలమీద పడుకుని దుప్పటి లేదా రగ్గు శరీరం మొత్తం చుట్టుకుని పొర్లటం వల్ల మంటలను అర్పు కోవాలి. ఒళ్లు కాలి గాయమైతే వదులుగా ఉండే దుస్తులను ధరించి వైద్యుడి దగ్గరకెళ్లి చికిత్స చేయించుకోవాలి.

## మనకు విపత్తుకు మధ్య అగ్నిమాపక దళాలు



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

అగ్నిమాపక దళాలు నిత్యం 'అగ్ని' అనబడే ఏకైక శత్రువుతో ప్రాణాలకు తెగించి పోరాడుతూ పోరాడుతూ అంకితభావం, ధైర్యం, తెగువ లాంటి విలక్షణ గుణాలతో ప్రమాదకర పరిస్థితుల్లో విధులను నిర్వహిస్తున్నారు. అగ్నికి ప్రాంతం, భాష, దేశం, ఆస్తి లాంటి విభేదాలు ఉండవు. ఆధునిక పరిస్థితుల్లో పట్టణాలు, గ్రామాలు, కార్చిచ్చులు, ప్రకృతి, మోటార్ క్రీడలు, ఏవియేషన్, రక్షణ బలగాలు లాంటి పలు రంగాల్లో అగ్ని ప్రమాదాలు జరగడం వల్ల అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలకు తెగించి ఆస్తి, ప్రాణాలను కాపాడడం జరుగుతుంది. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో అంకితభావం, త్యాగం ప్రదర్శిస్తున్న అగ్నిమాపక దళాలకు కృతజ్ఞతలు తెలియజేయడానికి ప్రతి ఏటా 04 మే రోజున "అంతర్జాతీయ అగ్నిమాపక దళాల దినోత్సవం (ఇంటర్నేషనల్ ఫైర్ ఫైటర్స్ డే)" పాటించడం కొనసాగుతున్నది.

అంతర్జాతీయ అగ్నిమాపక దళ దినోత్సవం:

అగ్నిమాపక దళాల త్యాగాలు, అంకితభావం లాంటివి గుర్తించి పౌర సమాజం వారికి కృతజ్ఞతలు తెలుపడం, సిబ్బందిని సన్మానించడం జరుగుతుంది. మే మాసంలో తొలి ఆదివారం అనగా 04 మే 2025న ప్రపంచ దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం 1998 నుంచి ప్రారంభం అయ్యింది. అగ్నిమాపక వీరుడు జె జె ఎడ్మాండ్‌సన్ చొరవతో ప్రారంభమైన అంతర్జాతీయ అంగ్నిమాపక దళాల దినోత్సవం పాటించనట జరుగుతుంది. అగ్నిమాపక సిబ్బందిలో కొందరు విధి నిర్వహణలో ప్రాణాలు సహితం కోల్పోవడం దురదృష్టకరం. అగ్నిమాపక సిబ్బంది మనకు, అగ్నికి మధ్య నిలిచి ఆస్తి ప్రాణ నష్టాలను తగ్గిస్తారు. అగ్నిమాపక దళ వీరులు చూపే తెగువ, అంకితభావం, ధైర్యసాహసాలు, త్యాగం అనన్య సామాన్యం. ఎల్లవేళల సంసిద్ధంగా ఉంటూ అంగీని ప్రమాద సమాచారం రాగానే ప్రాణాలకు తెగించి అగ్నిలోకి దూకి ఆర్పే అసాధారణ విధులను నిర్వహిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది ఎరుపు (అగ్ని), నీలం (వాటర్) రిబ్బన్లను వాడతారు. ఈ రోజున స్మారక కార్యక్రమాలు, పరెడ్లు, మార్చెస్, శిక్షణ కార్యశాలలు, చారిటీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

# జేఈఈ మెయిన్స్ పరీక్షలో సత్తా చాటిన" మైనారిటీ గురుకుల " విద్యార్థులు...

**●తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల కళాశాల బార్కాస్ (సి ఓ ఈ) బాలుర-1**







హైదరాబాద్, బార్కస్ మే 3 (వుదయం ప్రతినిధి):ఇటీవల వెలువడిన జేఈఈ మెయిన్స్ పరీక్షలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బార్కస్ బాలుర-1 సిఓఈ కి చెందిన 16 మంది విద్యార్థులు సత్తా చాటారు. అదేవిధంగా 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ పరీక్షలో వివిధ కోర్సులలో నూటికి నూరు శాతం ఏ గ్రేడ్ సాధించిన ప్రభుత్వ మైనారిటీ గురుకుల బార్కస్ బాలుర -1 సిఓఈ కళాశాలలో చదివి మంచి ర్యాంకులు తీసుకొచ్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సఫియా బేగం శనివారం అభినందించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో షేక్ మొహమ్మద్ ముస్తఫా అలీ 985/1000కి, బైపీసీ గ్రూప్ చెందిన సయ్యద్ ఇక్రముద్దీన్ 986/1000, సీఈసీ గ్రూపుకు చెందిన షేక్ అవేజ్ 949/1000 సాధించగా, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ గ్రూపుకు చెందిన రోహన్ కళ్యాణ్ 465/470 సాధించగా, బైపిసి గ్రూపుకు చెందిన డి. శివ 437/440, సీఈసీ గ్రూపుకు చెందిన అబ్దుల్ అలీ 473/500 లు ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకులు సాధించాలని ఆమె తెలిపారు.గత సంవత్సరం వెలువడిన నీట్ పరీక్షల ఫలితాల్లో ఎంబిబిఎస్ లో 30 మందికి 23 మంది మా విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించి వివిధ కళాశాలలో అడ్మిషన్లు పొందాలని తెలిపారు. అదేవిధంగా క్లాట్ పరీక్షలో జబల్పూర్ లోని నేషనల్ లా యూనివర్సిటీలో ఇద్దరు విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి అడ్మిషన్లు పొందారు అని అన్నారు. గత ఆరు సంవత్సరాల నుండి ఇటువంటి ప్రతిభ మా విద్యార్థులు సాధిస్తున్నారని ఆమె విద్యార్థులను కొనియాడారు. అదేవిధంగా ఈ సంవత్సరం పదవ తరగతిలో పాసైన విద్యార్థులు వివిధ గ్రూపులకు చెందిన ఎంపీసీ, బైపిసి, సిఇసి లలో అడ్మిషన్లు పొందగలరని తెలిపారు. మంచి నైపుణ్యం కలిగిన లెక్చరర్స్, ఫిజికల్ డైరెక్టర్ , మంచి పర్యవేక్షణతో కూడిన విద్య, స్టాఫ్ నర్స్, ఆడుకోవడానికి విశాలమైన కళాశాల మైదానం, క్రీడ సంబంధించిన స్పోర్ట్స్ రూమ్, విశాలమైన క్లాసులు, వసతి గృహం, మంచి పౌష్టిక విలువలతో కూడిన భోజనం , కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం అందుబాటులో ఉంది అని తెలిపారు. ఇంటర్మీడియట్ కోర్సులతోపాటు విద్యార్థులకు జేఈఈ మెయిన్స్, నీ ట్, సీఏ, క్లాట్ సంబంధించిన పోటీ పరీక్షలకు క్లాసులు నిర్వహిస్తారని అన్నారు. పూర్తి వివరాల కొరకు 9063921505,9160285477,9966969636,7377377707,9849033251 నెంబర్కు సంప్రదించాలని తెలిపారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భజన కళాకారుల పోటీలలో ప్రథమ స్థానం.

**శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వరస్వామి భజన మండలి బుధరావుపేట.**

**శ్రీశ్రీశ్రీ దండి చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా భజన బృందానికి ఘనంగా సన్మానం ప్రశంసపత్రం.**

**ఆలయ కమిటీ చైర్మన్ మహాలక్ష్మి వెంకటనరసయ్య.**





ఖానాపురం మే03(వుదయం ప్రతినిధి): హైదరాబాదులోని ముంచింతల ఆశ్రమంలో శ్రీ రామానుజుల శ్రీశ్రీశ్రీ దండి చిన్న జీయర్ స్వామి పుట్టినరోజు సందర్భంగా ఈ నెల రెండున ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న భజన బృందాల కళాకారుల పోటీలో పాల్గొనగా జిల్లా స్థాయి భజన బృందల పోటీలలో 18 భజన బృందాలు కళాకారులు పాల్గొనగా 18 భజన బృందాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వరస్వామి బుధరావుపేట ఆలయ భజన మండలి బృందం ప్రథమ స్థానంలో నిలిచి మొదటి బహుమతి పదివేల రూపాయలు ప్రశంస పత్రం చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా భజన మండలి బృందం అందుకున్నట్లు శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ మహాలక్ష్మి వెంకటనరసయ్య తెలిపారు. అలాగే 18 భజన బృందాలలో ప్రథమ స్థానం నిలిచిన శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వరస్వామి బుధరావుపేట ఆలయ భజన మండలి బృందానికి పదివేల రూపాయలు ప్రశంస పత్రాలు చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో శాలువలతో ఘనంగా సన్మానం చేసినట్లు ఆలయ చైర్మన్ తెలుపుతూ గ్రామ ప్రజల తరపున భక్తులు తరఫున ఆలయ కమిటీ తరపున జిల్లాస్థాయి భజన మండలి బృందం ప్రథమ స్థానంలో నిలిచిన భజన మండలి బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆలయ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన బృందం కర్ర పిచ్చిరెడ్డి, కట్లోజు రాఘవాచారి, సింగు రమేష్, బైరెడ్డి మంజుల, జటంగి గంగాభవాని, వాసంశెట్టి విజయలక్ష్మి, సింగ్ సునీత, బైరెడ్డి వసుమతి, నందగిరి తారమ్మ, చెడుపాక భారతమ్మ, సోమవారపు చంద్రకళ, సింగ్ పద్మ, రామగిరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అవార్డు పొందిన కాకర్ల భీమయ్య

## సామాజిక సేవలకు గుర్తింపుగా డాక్టరేట్




నారాయణపేట టౌన్ మే 03 (వుదయం ప్రతినిధి ) నారాయణపేట జిల్లా కేంద్రంలోని మూడో వార్డు శ్రీనగర్, శాంతినగర్, శాసన పల్లె రోడ్డు లో గల పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసినందుకు గుర్తింపుగా డాక్టరేట్ అవార్డు దక్కినట్లు ఆయన తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలోని కన్యాకుమారిలో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ విర్టోల్ ఇన్స్టిట్యూట్ వారు ఈ డాక్టరేట్ అవార్డును అందజేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలోని పలు సామాజిక సేవలను గుర్తించి ఈ అవార్డు ఆయనకు అందజేసినట్లు కాకర్ల భీమయ్య తెలిపారు. అంతేకాక పేద కుటుంబంలో వివాహం చేసుకునే వారికి పుస్తె మెట్టలతో సామాజిక సేవలను ప్రారంభించిన ఆయన వేసవికాలంలో తాగునీటి సౌకర్యం, సురేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు,

వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నట్లు గుర్తించిన యూనివర్సిటీ వారు ఆయనను కన్యాకుమారికి పిలిపించి ఈ అవార్డు అందజేసినట్లు ఆయన తెలిపారు. కాగా ఈ అవార్డుతో తనకు మరింత బాధ్యత పెరిగిందని ఈ సామాజిక సేవలను ఇలాగే కొనసాగించి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేస్తానని కాకర్ల భీమయ్య అన్నారు. ఈ అవార్డు దక్కినందుకు జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం ఆయనను అభినందించారు.

# బాబా కల్యాణి కోర్టులో మోసం చేశాడు సోదరి

హైదరాబాద్,మే03(వుదయం పతినిధి): పద్మభూషణ్ అవార్డు గ్రహీత బాబా కల్యాణి సోదరి ఆయన కోర్టులో మోసం చేశాడని ఆరోపించింది. ఈ తోబుట్టువులు ఇద్దరు వారి తల్లి సులోచన కల్యాణి యొక్క సమాధికి సంబంధించి కోర్టులో న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో, కేశవ్ నగర్, పూణెలోని ప్లాట్ లో ఉన్న తమ తండ్రి సమాధికి పక్కనే తమ తల్లికి కూడా సమాధి నిర్మించేందుకు అనుమతించాలని కోరుతూ, ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు భారత్ ఫోర్జ్ చెయిర్మన్ బాబా కల్యాణి పై సుగంధ ఒక దావా వేశారు. సులోచన కల్యాణి సోదరి ఫిబ్రవరి 2023లో మరణించారు. తమ తల్లి మరణించిన వెంటనే, ఆమె జ్ఞాపకార్థం ఒక సమాధిని కేశవ్ నగర్, పూణెలో ఉన్న ప్లాట్ లోని తమ తండ్రి సమాధి పక్కనే నిర్మించాలని తాను బాబాను కోరింది. కాని బాబా ఆమె అస్తికలను ఒక నదిలో కలపాలని అనుకున్నారు. తల్లి రెండవ వర్ధంతి సమీపిస్తుండగా, సమాధిని నిర్మించమని సుగంధ బాబాకు వ్రాసినప్పుడు, ఆయన సులోచన తన కుమారుడు గౌరిశంకర్ తో ఉంటున్న ఆ ప్లాట్ లోనే నిర్మించమని చెప్పారు. కాని కేశవ్ నగర్ ప్లాట్ లో ఉన్న తన భర్త సమాధి పక్కనే తన సమాధి కూడా నిర్మించబడాలనేది తన తల్లి కోరిక అని సుగంధ పట్టుబట్టారు.పద్మ భూషణ్ అవార్డు గ్రహీత బాబా కల్యాణి నిరాకరించడముతో, సుగంధ పూణె కోర్టును ఆశ్రయించి ఈ సంవత్సరం ఫిబ్రవరిలో ఒక దావా వేసింది. ఈ కేసులో అనేక మలుపులు ఉన్నాయి. ముందుగా బాబా తాను తన తోబుట్టువుల ఇష్టప్రకారం సమాధిని నిర్మించుటకు సిద్ధంగా ఉన్నారు.



సమావేశము సమయములో, ఆయన ఇప్పటికే వారి తల్లి జ్ఞాపకార్థం కాశిలో ఒక శివలింగ ప్రతిష్ఠ చేశానని సుగంధకు చెప్పారు. సుగంధ ఆ మఠానికి వెళ్ళి, అక్కడ కేవలం ఒక చిన్న శివలింగము ఉండడము, సమాధి వంటిది ఏది అక్కడ లేకపోవడం చూసి కలత చెందింది. తదుపరి కోర్టు విచారణలో సుగంధ సమాధిని కట్టాలని అనుకుంటున్న ప్లాట్ అతనిది కాదని, ఇవ్వలేనని పేర్కొన్నారు. బాబా వైఖరిని తప్పుగా తీసుకున్న సుగంధ “ఈ గౌరవనీయ న్యాయస్థానాన్ని తప్పుదోవపట్టించడము మరియు ఇటువంటి తప్పు ప్రకటనలు చేయడములో ఆయనకు ఎలాంటి సంకోచం లేదని స్పష్టం అవుతోంది” అని ఆరోపిస్తూ ఒక అఫిడవిట్ ఫైల్ చేసింది. ఈ గౌరవనీయ న్యాయస్థానాన్ని మోసం చేసే ప్రయత్నం చేసినందుకు బాబాకు వ్యతిరేకంగా “తీవ్రమైన శిక్షా చర్య” తీసుకోవాలని ఆమె న్యాయస్థానాని కోరింది. సుగంధ చేసిన ఆరోపణలను బాబా వైపు న్యాయవాది ఖండించారు. “శ్రీమతి. సుగంధ హీరేమత్ ఇటీవల చేసిన ఆరోపణలు శ్రీ. బాబా కల్యాణి పేరుప్రతిష్ఠలను కించపరచే ప్రయత్నమే. న్యాయస్థానము నుండి ఆమె పరంగా ఒక్క ఆదేశము కూడా తెచ్చుకోవడములో విఫలం కావడముతో– అనేక కేసులు ఫైల్ చేసినప్పటికీ– ఆమె ఇప్పుడు మీడియా విచారణను ఆశ్రయించింది. ఈ నిరాధారమైన మరియు హానికరమైన ఆరోపణలు వ్యక్తిత్వ హత్యకు ఒక ఉదాహరణ”, అని ఆయన విలేఖరి మీడియాకు చెప్పారు. ఈ కేసు యొక్క తదుపరి విచారణ జూన్ 27 నాడు ఉంది.

# సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన కె హెచ్ అర్...



కుత్బుల్లాపూర్, మే 3,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ పరిధిలోని పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల ముఖ్యమంత్రి సహాయ నిధిని మంజూరు చేయించారు. బాచుపల్లి వాసులు కమ్మరి దామోదర్ రూ. 21,000/- , 131 డివిజన్ డీ నగర్ వాసులు మంగలి ఈశ్వరమ్మ రూ. 42,500/- , 130 డివిజన్ హమీద్ బస్తి వాసులు ఒంటేరు చంద్ర శేఖర్ రెడ్డికి -రూ. 60,000/-, సూరారం వాసులు జ్యోతికి రూ. 60,000/-, 128 డివిజన్ చంద్ర నగర్ వాసులు బార్ల శిరీష రెడ్డికి రూ -60,000/- , 125 డివిజన్ గాజులారామారం వాసులు గోమారం రాజి రెడ్డికి రూ -60,000/- మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నాం...

**: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, మే 3,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11వ వార్డులోని కేటీఆర్ కాలనీ లోని పార్కు లో మౌళిక వసతుల కల్పనపై నిర్వహించిన సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో నిజాంపేట్ కార్పొరేషన్ లోని అన్ని బస్తీలలో వంద శాతం అభివృద్ధి పనులు పూర్తిచేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కుత్బుల్లాపూర్ ను అభివృద్ధి చేస్తామన్నారు. అదేవిధంగా అన్ని కాలనీల మధ్య ఆహ్లాదకర వాతావరణాన్ని అందిస్తూ అందరికీ ఉపయోగపడేలా ఈ పార్కును అభివృద్ధి పరుస్తామన్నారు. అనంతరం బాలాజీ హిల్స్, కేటీఆర్ కాలనీ, వినాయక నగర్, గాయత్రి గార్డెన్స్, తిరుమల నగర్, బాలాజీ మెడోస్, అఖిల్య బోర్డు కాలనీ వాసులు, రాజీవ్ గాంధీ నగర్ బెరాకా పాస్టర్ అసోసియేషన్ సభ్యులు, ఆయా కాలనీలలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులు, సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్, రాఘవేంద్రరావు, రజిత రవికాంత్, కొలను మీనా సునీల్ రెడ్డి, గాజుల సుజాత, నిజాంపేట్మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, మేనేజర్ పవన్, మున్సిపల్ డిఈలు యూనిస్, వసంత, వాటర్ వర్క్స్ డీజీఎం చంద్ర మోహన్, ఏఈ ప్రవీణ్, విద్యుత్ ఏఈ రాజు, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి.

**డాక్టర్ నాగబండి విద్యాసాగర్.**



పరకాల మే 03 (వుదయం ప్రతినిధి ):సాధన ఐడియల్ సొసైటీ మరియు శ్రీ అక్షర కంప్యూటర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన 40 రోజుల ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ఈరోజు మధ్యాహ్నం స్థానిక వి వి ర్ కాంప్లెక్స్ లో పొగాకుల రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ నాగబండి విద్యాసాగర్, ఆహ్వానితులుగా పెరుమాండ్ల లక్ష్మణ్ హాజరయ్యారు. సాధన ఐడియల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల రవి మాట్లాడుతూ గత 22 సంవత్సరాల నుండి సాధన ఐడియల్ సొసైటీ పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని ప్రస్తావించారు. రక్తదాన శిబిరాలు, వన మహోత్సవం, ఉచిత ఇంగ్లీష్ శిక్షణ కార్యక్రమాలు, రంగవల్లిక పోటీలు, మహిళలకు కుట్టు శిక్షణ, ఎంబ్రాయిడరీ వర్క్ లో శిక్షణ, బాలలకు ప్రతిభాపాటల పోటీలు లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించామని, ఈ సంవత్సరం వేసవిలో విద్యార్థులకు కంప్యూటర్ నైపుణ్యాలు పెంపొందించుకునే విధంగా 40 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిస్ అధ్యక్షులు రాధాకృష్ణ మాట్లాడుతూ వేసవి సమయాన్ని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం కోసం కేటాయించిన విద్యార్థుల్ని, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులని, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు.శ్రీ అక్షర కంప్యూటర్స్ వ్యవస్థాపకులు లక్ష్మణ్ మాట్లాడుతూ ఈరోజుల్లో అక్షరాస్యతతో పాటు కంప్యూటర్ నైపుణ్యాలు విద్యార్థులకు అవసరమని, ఈ కార్యక్రమాన్ని సాధన సొసైటీతో కలిసి 25 మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న ప్రతిభ గల బీద విద్యార్థులకు నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ నాగబండ విద్యాసాగర్ మాట్లాడుతూ, మారుతున్న పోటీ ప్రపంచంతో విద్యార్థులు పోటీపడాలంటే విద్య తో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలని, కంప్యూటర్ పరిజ్ఞానము విద్యార్థులకు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని చెప్పారు, సాధన ఐడియా సొసైటీ “సమాజంలో ఎవరికైతే సహాయ సహకారాలు అవసరమో, వారిని గుర్తించి, వారి శ్రేయస్సుకై పలు శిక్షణ కార్యక్రమాలు చేపడుతుందని అభినందించారు.కార్యక్రమంలో కంప్యూటర్ బోధకులు బి అనుదీప్, సాధన ఐడియల్ సొసైటీ ఆర్థిక కార్యదర్శి సుద్దాల రంజిత్, కార్యవర్గ సభ్యులు పల్నాటి రాజేందర్, సభ్యులు నడిగొట్టు శంకర్, కడివెండి ప్రభాకర్, కొడకండ్ల శ్రీనివాస్, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు మొదలగు వారు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.

రంగారెడ్డి జిల్లా. మే03(వుదయం ప్రతినిధి): శనివారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నీట్-2025 పరీక్షకుసంబంధించిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారాసమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 4న (ఆదివారం) నిర్వహించే నీట్ పరీక్షకు రంగారెడ్డి జిల్లాలో 19 కేంద్రాలను గుర్తించడం జరిగిందని, 6 వేల 964 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. నీట్పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందనితెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో పాటు 144 సెక్షన్విధించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్తుఉండేలా చూడాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ టీవీ కెమెరాలనుఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి అడ్మిట్ కార్డు,పాస్పోర్ట్ సైజ్ ఫోటో తప్పిస్తే ఎలాంటి వస్తువులు కూడా తీసుకురాకూడదనికలెక్టర్ సూచించారు. వేసవి కాలం అయినందున పరీక్ష కేంద్రాలలో త్రాగునీరుసౌకర్యాన్ని కల్పించాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్సిబ్బందిని నియమించి అక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగాజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీట్ పరీక్షకు వచ్చే అభ్యర్థులకుసౌకర్యార్థంగా ఉండే విధంగా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా

బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.

## మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో ఈనెల 5 నుండి 20 వరకు అడ్మిషన్ దరఖాస్తులు ప్రారంభం.

**ప్రిన్సిపల్ పెరక సునీత.**



ఖానాపురం మే03(వుదయం ప్రతినిధి):మండలంలోని బుధరావుపేట గ్రామంలోని మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో 2025 -2026 సంవత్సరానికిగాను ఇంటర్మీడియట్ విద్యార్థులు ఈనెల 5 నుండి 20 వరకు అడ్మిషన్ దరఖాస్తు ఆన్లైన్ ద్వారా చేసుకోవాలని ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ప్రిన్సిపల్ పెరక సునీత తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరానికి అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల అయిందని ఆసక్తిగల విద్యార్థులు అన్ని గ్రూపులకు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలుపుతూ ఆన్లైన్లో అప్లై చేస్తున్న విద్యార్థుల సెలెక్ట్ లిస్టు ఈనెల 26న విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

## జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత

ఆందోల్, మే03(వుదయం ప్రతినిధి): జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని శనివారం సదాశివపేట మండలంలోని ఎన్కేపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మలరెడ్డి హాజరై మాట్లాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలు పరిష్కరించాలి

నారాయణఖేడ్, మే03(వుదయం ప్రతినిధి): డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు డిమాండ్ చేశారు. సంగారెడ్డి మండలం ఫసల్ వాది శివారులోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద సమస్యలను శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ లేకపోవడంతో ఇక్కడి వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని చెప్పాడు. సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా అకాడమిక్ కో ఆర్డినేటర్ - నాగ రాజ శేఖర్





అన్నపురెడ్డిపల్లి మే 03 :(వుదయం ప్రతినిధి) అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణా శిబిరాన్ని ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అకాడమిక్ కో ఆర్డినేటర్ నాగరాజ శేఖర్ ప్రారంభించారు. ఈ శిబిరంలో విద్యార్థులు పాల్గొని వేసవి సెలవులను ఆహ్లాదంగా, ఆనందంగా గడపాలని నాగరాజ శేఖర్ అన్నారు. మండల విద్యాధికారి ఆనంద కుమార్ మాట్లాడుతూ యోగ, డ్రాయింగ్, ధ్యానం, వేద గణితం, ఆట పాటలలో శిక్షణ ఇస్తారని తెలియజేశారు. విద్యార్థులకు ఉపయోగపడే మరియు నైతిక విలువలను పెంపొందించే వీడియో లను కూడా చూపిస్తారని అన్నారు. 15 రోజుల శిక్షణకు కావలసిన అధ్యాపకులను ఏర్పాటు చేశారు. స్కౌట్స్, గైడ్స్ లలో కూడా ప్రత్యేక శిక్షణను ఇస్తారని తెలియజేశారు. ఈ శిక్షణా శిబిర ప్రారంభ సమావేశములో డ్రాయింగ్ మాస్టర్ రాజేష్, వేద గణితం టీచర్ శ్రావణి, గైడ్ కెప్టెన్ భారత మాత, వ్యాయామ ఉపాధ్యాయులు జయరాం, పాఠశాల ఉపాధ్యాయులు శాంత, వసంత, సుశీల, పద్మ, బాబులాల్, మండల విద్యావలారుల కేంద్ర సిబ్బంది శిరీష, నాగమణి, వెంకట రమణ, మరియు పాఠశాల బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు...

## నాడు వాగ్దానాలు చేసిన మంత్రికి నేడు రైతుల సమస్యల పరిష్కారం పై చిత్తశుద్ధి ఏది.?

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





జయశంకర్ భూపాలపల్లి మే 03(వుదయం ప్రతినిధి) నాడు ఎన్నికల సమయంలో రైతుల మీటింగ్‌లకు పోయి రైతు కుటుంబంలో పుట్టకపోయినా మీ గురించి ఆలోచన చేస్తానని చెప్పిన మంత్రికి నేడు రైతులు కన్నీటి పర్యంతమవుతుంటే వారి సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి ఏది అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ప్రశ్నించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని శనివారం ఆయన పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక కష్టాలను ఎదుర్కొంటూ పుట్టెడు పెట్టుబడులతో సాగు చేసిన పంటలు చేతికందే సమయంలో చేజారి పోతే ఎంత బాధ ఉంటుందో పాలకులు అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఏటా ఈ సీజన్‌లో అకాల వర్షాలు వస్తాయని తెలిసినా ముందస్తు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పదిహేను ఇరవై రోజుల క్రితం కేంద్రాలకు ధాన్యం తీసుకువస్తే మాయిశ్చర్ రాలేదంటూ కాంటాలు పెట్టకపోవడం మూలంగానే ఇంత పెద్ద మొత్తంలో నష్టం జరిగిందని ఆయన ఆరోపించారు. ఇంత పెద్ద ఎత్తున రైతులకు నష్టం జరిగితే అడిషనల్ కలెక్టర్ వచ్చి చూసివెళ్లాడే కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కనీసం స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో కాపుదనపోళ్ల మీటింగ్‌లకు పోయి కాపుదనం కుటుంబంలో పుట్టకపోయినా మీ గురించి ఆలోచన చేస్తానని చెప్పిన ఎమ్మెల్యే ఈనాడు రైతులకు కన్నీటి పర్వంతమవుతుంటే పట్టించుకోడా అని ప్రశ్నించారు. ఆనాడు తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పారని, కానీ ఇప్పుడు ధాన్యం తడిసిందని రైస్ మిల్లుల వద్ద దించుకోవడం లేదని, బస్తాలు దించుకోకపోతే రైతులతో కలిసి రైస్ మిల్లును ముట్టడిస్తామన్నారు. నియోజకవర్గంలోని గరీబోళ్లే ఓట్లు వేస్తే 40ఏండ్లుగా అధికారంలో ఉంటూ కనీసం ప్రజల గురించి ఆలోచన చేయడం లేదని, ఓట్లు వస్తే నోట్ల సంచులతో వచ్చి గెలువచ్చనే ఆలోచన మానుకోవాలన్నారు. హైదరాబాద్‌లో నాలుగు ఆఫీస్‌లు ప్రారంభించి దోపిడి చేస్తున్నారని, దోపిడి చేసిన దాంట్లో కొంతైనా పేద ప్రజలకు ఖర్చు పెట్టాలన్నారు. అంతేకాకుండా శ్రీపాద ట్రస్ట్ పేరున పంట నష్టపోయిన రైతులకు పదివేల చొప్పున అందించాలని ఆయన డిమాండ్ చేశారు. తండ్రి ఆశయాలంటూ పదపదే మాట్లాడే ఎమ్మెల్యే తన తండ్రి ఆశయాలేంటో చెప్పాలని, ఆ ఆశయాలు పేద ప్రజల గురించే అయితే అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేల చొప్పున ఇప్పించి ఆదుకోవాలన్నారు. మండలంలో ఇంత పెద్ద విపత్తుకు ప్రభుత్వంతోపాటు అధికారులు, పాలకులే కారణమని, స్థానిక పీఏసీఎస్ చైర్మన్ ఒక రైతు బిడ్డగా ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో ఇలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా కనీసం రైతులకు సౌకర్యాలు కల్పించకపోవడం ఏంటని ప్రశ్నించారు. కేంద్రాల నిర్వహణ ద్వారా వచ్చే కమీషన్‌లు మీ కోసం కాదని, రైతులకు కనీస సౌకర్యాలు కల్పించేందుకు వినియోగించాలని ఆయన హితవు పలికారు. ప్రజా ప్రభుత్వమని, వందేళ్ల చరిత్ర ఉందని గొప్పలు చెప్పుకోవడం కాదని, ఇలాంటి విపత్తు జరిగితే రైతులకు అండగా నిలిచి భరోసా ఇవ్వాలని ఆయన అన్నారు. నిత్యం ముఖ్యమంత్రి పక్కనే కూర్చుంటూ అనేక సలహాలు ఇచ్చే మంత్రి ఇక్కడి ప్రజల గురించి ఆలోచన చేయకపోవడం బాధాకరమని, ప్రజలకు ఉపయోగపడని పదవులు ఎందుకని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలు కష్టాల్లో ఉంటే వారికి అండగా నిలుస్తామని, ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే స్పందించి అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు సరైన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ రావు, శ్రీపతి బాపు, పెండ్యాల మనోహర్, ఆన్కారి ప్రకాష్, అలీమ్ ఖాన్, వంశీధర్ రావు, పోత వెంకటస్వామి, రవీందర్ రెడ్డి, చేకూర్తి శ్రీనివాస్, సుంకే మధు, వెన్నంపల్లి మహేష్, మహిళా నాయకురాలు కేదారి గీత, తోపాటు నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## నేడు కొవ్వొత్తుల ర్యాలీ..!



హనుమకొండ, మే 03(వుదయం జిల్లా ప్రతినిధి) : శ్రీ శివాజీ యువజన భక్తమండలి ఆధ్వర్యంలో పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి ఆదివారం సాయంత్రం 6 గంటలకు హనుమకొండ అంబేద్కర్ సర్కిల్ నుంచి అమరవీరుల స్తూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సభ్యులు భాస్కర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, అశోక్ రావు, ప్రదీప్ రావు, జానకి రామారావు అన్నారు. శనివారం హనుమకొండ ప్రెస్క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కుటుంబాలతో జమ్మూ కాశ్మీర్ అందాలను చూడడానికి వచ్చిన హిందువుల మీద వారి పిల్లల ఎదుట తల్లిదండ్రులను, భార్య ముందు భర్తను, కొత్తగా పెళ్లి చేసుకున్న యువ జంటలో భార్య ముందు భర్తను చంపిన వైనం, దేశంలోని 140 కోట్ల ప్రజల మనసు కదిలింపచేసిందన్నారు. ఇలాంటి సమయంలో కూడా మనం చేతులు ముడుచుకొని కూర్చుంటే మంచితనం కూడా చేతగానితనం అయిపోతుంది, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడానికి ప్రజలంతా సకల జనుల సమ్మె జరిపి ఎంతోమంది త్యాగాలతో రాష్ట్రాన్ని ఎలా సాధించుకున్నాము అలాగే అంతకంటే ఎక్కువగా ప్రాణాలను ఫణంగా పెట్టైనా మన దేశాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. మోడీ కుల మత రాజకీయాలకతీతంగా అండగా నిలబడి కయ్యానికి కాలు దువ్వుతున్న పాకిస్తాన్తో యుద్ధం చేయడానికి త్రివిధ దళాల సైన్యానికి మేము సైతం సిద్ధంగా ఉన్నామని వారికి మనోధైర్యాన్ని ఇచ్చి పహల్గాం మైదానంలో ఉగ్రవాదుల చేతిలో అసువులు బాసిన హిందువులకు నివాళులర్పి, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని వారు కోరారు. నగర ప్రజలంతా పెద్ద సంఖ్యలో కొవ్వొత్తులు ర్యాలీ కి తరలి రావలసినదిగా కోరారు.

## వన్ కార్నర్ మినీ సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి

**మహిళలు అన్ని రంగాలలో రాణించాలి సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ భార్గవి**



మధిర మే 3 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలో వన్ కార్నర్ సూపర్ మార్కెట్ రెడ్డి గార్డెన్ దగ్గర శనివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ యజమాని స్నేహ వల్లిని ఉద్దేశిస్తూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని కోరుకుంటూ సమాజానికి స్త్రీల అభివృద్ధి ముఖ్యమని బాధ్యతగల ప్రభుత్వ ఉద్యోగిగా నేను సైతం మహిళా సాధికారతకు ఎప్పుడు తోడ్పాటు ఇస్తానని పేర్కొన్నారు. యజమాని స్నేహ వల్లి మాట్లాడుతూ మా సూపర్ మార్కెట్లో ప్రజలకు కావలసిన నిత్యవసర సరుకులు ప్రతి ఒక్కటి కూడా సరసమైన ధరలకు లభించును. కావున ప్రతి ఒక్క వినియోగదారుడు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మా వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు చేయగలరని కోరుచున్నాము.

## పేదల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**



వెల్దండ మే 3 (వు దయం ప్రతినిధి) పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా కల్పిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు మండల పరిధిలో పోచమ్మ తండా గ్రామ పంచాయతీ కీ చెందిన వద్యాతావత్ సుక్లి %ఒ/శీ% దీప్ల నాయక్ కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయినా 16,500/- వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసం లో బాధిత కుటుంబ సభ్యులకూ అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుబ్బాతండా శ్రీను నాయక్, సురేందర్ రెడ్డి,జగన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రికార్డులు సక్రమంగా నిర్వహించాలి. అదనపు కలెక్టర్ పి రాంబాబు.



కోదాడ ,సూర్యాపేట మే 3(వుదయం) మోతే మండల పరిధిలోని ఐకెపి కేంద్రంలో నిర్వహించే మోతే, హుస్సేనాబాద్, మామిళ్లగూడెం, పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే నామవరం స్టేజి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దాన్యంలో తాలు గడ్డి లేకుండా శుభ్రంగా ఉంచాలని అలా ఉంటే మిల్లర్లు ఎలాంటి పెండింగ్ లేకుండా ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకుంటారని తెలిపారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం కాంటాలు వేగంగా వేసి లారీల ద్వారా ఎగుమతి కాగానే ట్యాబ్ ఎంట్రీ, బిల్లుల లాగింగ్ వెంటనే చేయాలని సూచించారు. ఇప్పటివరకు మోతే ,మామిల్లగూడెం, హుస్సేనాబాద్ ,నామవరం పీఏసీఎస్ ల నుండి 21858 క్వింటాళ్ల ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకయ్య, పిఏసిఎస్ సీఈవో అనంతరెడ్డి, సెంటర్ ఇన్చార్జీలు ఎస్ రామకృష్ణ ,వి సీనయ్య ,బి శ్రీను ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సి, ఎస్టీల హక్కుల కోసం పోరాడాలి!




హనుమకొండ, మే 03(వుదయం జిల్లా ప్రతినిధి) : బీసీ, ఎస్సి, ఎస్టీలకు రావల్సిన న్యాయమైన, రాజ్యాంగ పరమైన హక్కుల కోసం బహుజనులు పోరాటం చేయాలని బీసీ కుల సంఘల నాయకులు పిలునిచ్చారు శనివారం సుబేధారి వడ్డేపల్లి రోడ్ లోని సాయి శివాని ఒకేషన్ ట్రేనింగ్ సెంటర్ లొ ఈ నెల 4 తేదీ ఆదివారం కాజీపేట ఫాతిమా నగర్ వైష్ణవి గ్రాండ్ హోటల్లో జరుగు మన రాజ్యాంగ హక్కులు, మన అధికారం కరపత్రాన్ని ఆవిష్కరించారు.వారు మాట్లడతు తెలంగాణలో బహుజన రాజ్యాధికారము స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలునిచ్చారు. బీసీ, ఎస్సి,ఎస్టిల ఉద్యమ వేదిక అన్ని జిల్లాలొ విస్తరించాలన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి అగ్రకులాలు ఏకమై జేఏసీని ఏర్పాటు చేసుకొని రాష్ట్రాన్ని సాధించారు. అదే తరహాలో నేడు రాష్ట్రములో 90 శాతం ఉన్న బీసీ, ఎస్సి, ఎస్టీలంతా జేఏసీగా ఒక్కటై తెలంగాణలొ మన రాజ్యాన్ని స్థాపిద్దామని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పార్లమెంట్ లొ బిల్లుపెట్టి 9 వ షెడ్యూల్ ద్వార చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ అని రంగల్లో బీసీ, ఎస్సి, ఎస్టీ పెరిగిన జనాభాకు తగ్గాట్టుగా గా వాటాను పెంచాలని కోరారు.ప్రైవేట్ రంగములో రిజర్వేషన్ల పెంపు పై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ముప్పై మూడు శాతం మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళల ఉపగోత కేటాయించాలని మోడీని విజ్ఞప్తి చేశారు.సమావేశములో రామనాధం రజక, బుచ్చిరాములు, ఎదునూరి రాజమౌళి, విజయ్ కుమార్, గైని రవీందర్, పద్మజ పాల్గొన్నారు.

## కోదాడ గవర్నమెంట్ హాస్పిటల్ స్థలం కబ్జా ఆరోపణలపై మంత్రి ఉత్తమ్ స్పందించాలి.

**కొల్లు వెంకటేశ్వరరావు.**

కోదాడ టౌన్ మే 3(వుదయం) కోదాడ ప్రభుత్వ దావఖాణాకు చెందిన స్థలం కబ్జాకు గురైందంటూ గత పది సంవత్సరాలుగా వస్తున్న ఆరోపణలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించి తక్షణమే విచారణకు ఆదేశించాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. ఆదివారం కోదాడకు వస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్యక్రమాల్లో హాస్పిటల్ సందర్శన కూడా ఉన్నదని ఎన్నో ఏండ్లుగా కోట్లాది రూపాయల విలువ చేసే హాస్పిటల్ స్థలం అన్యాక్రాంతమైనదని ఆధారాలతో సహా సామాజిక కార్యకర్తలు ఎన్నిమార్లు అధికారులకు, అమాత్యులకు వినతిపత్రాలు సమర్పించినా స్పందించిన నాథుడే లేడని ఆరోపించారు. ప్రస్తుతం కోదాడలో వంద పడకల హాస్పిటల్ కొరకు నూతనంగా భవనాలు నిర్మిస్తున్నందున అన్యాక్రాంతమైన స్థలాన్ని స్వాధీనం చేసుకొని హాస్పిటల్ లో కలిపితే ప్రజలకు విశాలమైన హాస్పిటల్ అందుబాటులోకి వస్తుందని చెప్పారు. కనుక మంత్రి తక్షణమే కబ్జా ఆరోపణలపై స్పందించాలని, అన్యాక్రాంతమైన స్థలాన్ని స్వాధీనపర్చుకొని హాస్పిటల్ స్థలంలో కలపాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో





మధిర మే 3 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో రైతులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకోవాలని సిపిఎం పార్టీ బృందం ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పై సమస్యలను గుర్తించిన సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు రైతులు నిర్వహిస్తున్న రాస్తారోకోను ఉద్దేశించి మాట్లాడుతూ రైతాంగం ఇన్ని ఇబ్బందుల్లో ఉంటే అధికారులు ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికైనా మార్కెట్లో తగిన వసతులు ఏర్పాటు చేసి తారం తీయడం వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. రైతులందరిని సమానంగా పంట కొనుగోలు చేయాలని అన్నారు. రైతులకు అండగా సిపిఎం పార్టీ ఉంటుందని రైతులకు భరోసా కల్పించారు. పోలీసుల జోక్యంతో ఉన్నత అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇచ్చిన హామీ మేరకు రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మందా సైదులు, పట్టణ కార్యదర్శి పడకంటి మురళి డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు పాపినేని రామ నరసయ్య, తేలపోలు రాధాకృష్ణ, ఊట్ల శంకర్రావు, పుచ్చకాయల కిషోర్, తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ పరిరక్షణ యాత్ర లో కాంగ్రెస్ నాయకులు



మధిర మే 3 (వుదయం ప్రతినిధి) ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారు భారత పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం శనివారం మధిర మండలం సిరిపురం గ్రామం నుండి బయలుదేరి వంగవీడు కృష్ణాపురం గ్రామాల్లో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ను రెండో రోజు విజయవంతంగా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీజిని ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అంకితం ఇచ్చిన మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాలు భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సంస్కృతిని పెంచి పోషిస్తూ సమాజాన్ని కులమతాలుగా వర్గీకరిస్తూ విష సంస్కృతిని పెంచి పోషిస్తున్న తరుణంలో ఇటువంటి వినాశనకరమైన విధానాలు విధ్వంసకరమైనటువంటి పాలన ఈ దేశానికి అవసరం లేదని భారతదేశం స్వతంత్రం రావడం కొరకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలు ఎంతోమంది వీరులను కోల్పోయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టి దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి చేపట్టడంజరిగిందని ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఆ తరువాత ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్ ల వంటి వారు ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టడం అలీన విధానం గరీబీ హటావో పారిశ్రామికీకరణ వ్యవసాయ విధానాలతో దేశంలో ఉన్న పేదరికం తరిమే విధంగా వ్యవసాయ పారిశ్రామిక సేవా రంగాల్లో అభివృద్ధిని చేపడితే మతతత్వ పార్టీలు అటువంటి పనులు చేయకుండా ఈరోజు కేవలం మతం ముసుగులో విభజించి పాలించు అనే విధంగా గాంధీని చంపిన గాడ్సేని పూజిస్తున్న అసలైన సంఘవిద్రోహులు దేశభక్తి లేనటువంటివారు ఇటువంటి విధానాలు పాటించేవారు మాత్రమేనని వారికి అధికారమే పరమావిది గా హిందూ ముస్లింల మధ్య హిందూ క్రిస్టియన్ల మధ్య మత ఘర్షణలో ఆందోళనలు రేగే విధంగా కాషాయ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నదని అటువంటి విధానాలు ఈ సమాజానికి పెను ప్రమాదమని , దేశాన్ని సమైక్యంగా ఉంచే లౌకికత్వం ఫెడరల్ విధానాన్ని పాటించే కాంగ్రెస్ పార్టీ మాత్రమే భారత దేశంలో ఉన్న ప్రజలందరికీ సమాన అవకాశాలు ఇవ్వగలుగుతుందని రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిగా చేసుకుని సమాజానికి ఎటువంటి పరిపాలన అవసరమో ఆ విధంగా అందిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాలకే కాకుండా రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ ఉద్యోగ నియామకాలు చేపట్టి కులమత తారతమ్యాలు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తూ ఆర్థిక అభివృద్ధి పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తున్నారని అటువంటి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణరెడ్డి, నిడమానూరు వంశీకృష్ణ,మండల బీసీ సెల్ అధ్యక్షులు చిరువేరు బుచ్చిరామయ్య, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య, పులిబండ్ల చిట్టిబాబు, వంగవీడు గ్రామ శాఖ అధ్యక్షులు ఓబుల శ్రీనివాసరెడ్డి, కృష్ణాపురం గ్రామ శాఖ అధ్యక్షులు పోచేపల్లి శంకర్రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేల్పుల చెంచ య్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోచేపల్లి సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## లియువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంలి

**లికాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డిలి**




శాయంపేట 03 (వుదయం ప్రతినిధి) శాయంపేట మండల గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన కార్యక్రమంలో భాగంగా గ్రామీణ నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ చేసి ఉపాధి వైపు మళ్లించే విధంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలోని 18-30 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువకులు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో నాలుగు నెలలు వివిధ రంగాలలో ఉచితంగా నైపుణ్య శిక్షణ అందించి, ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ జ్ఞానాన్ని పెంచి భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడం ప్రధానంగా తీసుకున్నారని, ఈ కోవలోనే ఇలాంటి కార్యక్రమాలు, జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రాబోవు రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టడం జరుగుతుందన్నారు. శిక్షణలో భాగంగా మండల పరిధిలో సుమారు 50 మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నట్లు %ణణఖ -+ఖ్% అధికారులు సునీల్, శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చల్ల చక్రపాణిబిమారేపల్లి రవీందర్ చిందం రవి దుబాసికృష్ణమూర్తి భాస్కర్ మారేపల్లి రాజు కటయ్య కుమారస్వామి పల్లెబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి,ఇంటర్మీడియట్ మెరిట్ విద్యార్థులను సన్మానించిన స్విమ్మర్స్ అసోసియేషన్





మధిర మే 3 (వుదయం ప్రతినిధి) మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధిర మండలంలోని మాటూరు,నిదానపురం,మడుపల్లి మహాదేవపురం గ్రామాల్లోని హై స్కూల్, మధిర సిపిఎస్ స్కూల్ భరత్ స్కూల్, సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ శ్రీనిధి స్కూల్ లోని పదవ తరగతి, ఇంటర్మీడియట్ అత్యుత్తమ మార్కులు సాధించినందుకు మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పుష్పగుచ్చాలు, మెమొంటోలు,వాటర్ బాటిల్స్ లతో పాగి శశాంక్ , చిట్యాల లక్ష్మి శ్రావ్య, వెచ్చ కార్తిక్ సాయి, బొడ్డుపల్లి ప్రియాన్స్, భూక్య కావ్య, జింకల చరిష్మా, బొడ్డుపల్లి శ్రీ భద్రలతో 26 మందినిసత్కరించారు. ఉపాధ్యాయులు కటకం వెంకటకృష్ణారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా పక్క వారితో కంపేర్ చేయకుండా చదువుకునే స్వేచ్ఛ వారికి ఇవ్వాలని అప్పుడే వారి నుండి అత్యుత్తమ ప్రతిభ వెలికి తీయవచ్చుఅని అన్నారు. ఈ కార్యక్రమానికి కటకం రాంబాబు,శైలజ దంపతులు, కుమార్తె తనుజ ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, పాగి బాలస్వామి, డాక్టర్ మనోరమ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు భరత్ స్కూల్ ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, చుక్కా రాంబాబు, పల్లపోతు ప్రసాదరావు, కటికల సీతారాం రెడ్డి, లింగంపల్లి అప్పారావు, జంగా శ్రీనివాస్ రెడ్డి, చెరుకూరి కృష్ణారావు, కళ్యాణపు పూర్ణచంద్రరావు, చల్లా సత్యనారాయణ, వేముల నవీన్ శీలం శ్రీనివాసరెడ్డి, అబ్దుల్ హనీఫ్ ఇన్ స్టైల్ రాము, గండూరి రాంబాబు, రంగశెట్టి శ్రీనివాసరావు ఊటుకూరి భాస్కరరావు, చిట్యాల శేషు తూములూరి రాజా కస్తాల సతీష్, ఏలూరి దుర్గాప్రసాద్ ఎల్వీ రెడ్డి, మస్తాన్ రెడ్డి, షేక్ జానీ, ఆదూరి అబ్రహం, ఒట్టే సైదులు మేడ గోపీనాథ్, జింకల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో అన్నమాచార్య కీర్తనల పోటీలు నిర్వహించడం అభినందనీయం - సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



మే 03(వుదయం ప్రతినిధి) రాష్ట్ర స్థాయి అన్నమాచార్య సంకీర్తనల పోటీలు పెద్ద ఎత్తున నిర్వహించడం హర్షణీయమని, నిర్వాహకులకు అభినందనలు తెలియజేయడం కరీంనగర్ వాసిగా గర్వపడుతున్నానని సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సప్తగిరి కాలనీ శ్రీ కోదండ రామాలయ ప్రాగణంలో నిర్వహించిన సందర్భంగా అన్నమాచార్య కీర్తనల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. లీడ్ ఇండియా నేషనల్ క్లబ్, స్వరమాధురి సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ఈ పోటీలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. సభాధ్యక్షత వహించిన లీడ్ ఇండియా ఫౌండేషన్ అధ్యక్షులు కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీల్లో 10 జిల్లాల నుంచి 200 మంది పాల్గొన్నారు. ఇందులో 7 ఏండ్ల నుండి 75 ఏండ్ల వయసున్న వారు కీర్తనలు పాడి ప్రేక్షకుల మన్ననలు పొందారని అన్నారు. స్వరమాధురి అధ్యక్షులు కె బి శర్మ మాట్లాడుతూ సంగీత సాహిత్యాల కలయిక ఒక అపూర్వ అనుభూతిని కలుగజేస్తుందని అన్నారు. గౌరవ అతిథి డా: గంద్ర లక్ష్మణ్ రావు మాట్లాడుతూ 33 వేల సంకీర్తనలు అలవోకగా రచించిన అన్నమయ్య విష్ణుమూర్తి అంశగా జన్మించడం, సరళ భాషలో స్వామి వారిని సంకీర్తన రూపంలో కొలుచుకోవడం మనందరికీ ఆదర్శమన్నారు. అన్నమయ్య కీర్తనల పోటీలకు సౌజన్య ప్రదాతలుగా ఏ జె అనంతరావు, ఇనుగుర్తి రమేష్, వడకాపురం జగదీశ్వరాచారి, పోరెడ్డి శ్రీహరి రెడ్డి, జాలి రవీందర్ రెడ్డి, డా: శ్రీలత మోహనరెడ్డి, సాయి వెంకటరమణ రైస్ మిల్ వారు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఎస్ కె అనంతాచార్య నేతృత్వంలో పోటీలు సజావుగా జరిగాయి. నాలుగు విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్రం, బాలాజీ కండువాలను అందజేశారు. ఈ కీర్తనల పోటీలకు న్యాయనిర్ణేతగా కెప్టెన్ నరహరి శర్మ, గుండి జగదీశ్వర శర్మ, సుకృతి మేఘమాల, బ్రహ్మాండం శ్రీ కుమారి సేవలు అందించారు విజేతల వివరాలు: సబ్ జూనియర్స్ విభాగం: ప్రథమ బహుమతి కోటిరెడ్డి నిధి చంద్రిక, ద్వితీయ బహుమతి డి భవిష, తృతీయ బహుమతి బండారి అనిరుద్? గెలుచుకోగా జూనియర్స్ విభాగం అకినపల్లి అభిరామ్, ఎడవెల్లి సింధుశ్రీ గెలుచుకున్నారు. సీనియర్స్ విభాగంలో మొదటి మూడు బహుమతులను కె బాస్వంత్ శర్మ, కాచేది సుష్మితా, బెజ్జంకి జ్యోతి గెలుచుకున్నారు. సూపర్ సీనియర్స్ విభాగంలో తోట సుదర్శన్, ముద్దసాని శంకర్, వడ్లూరి సుధాకర్ గెలుచుకున్నారు.

## పోలీసుల నిఘా నీడలో నీట్ ప్రవేశ పరీక్ష!




హనుమకొండ, మే 03(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరగనున్న నీట్ (యు.జి) పరీక్ష సజావుగా నిర్వహించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేస్తూ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న ఈ పరీక్షకు అభ్యర్థులను కేంద్రంలోనికి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు మాత్రమే అనుమతించాలని. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్, /(144) సెక్షన్ అమలులో ఉంటుందని, సెంటర్ల వద్ద గుంపులు, గుంపులుగా తిరగడానికి వీలులేదని, 100 మీటర్స్ వపల ఉన్న అన్నీ జిరాక్స్ షాప్ మూసివేయాలన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్స్ ఎవ్వరూ ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకొని వెళ్లరాదన్నారు. అన్నీ పరీక్ష కేంద్రాలు సిసి కెమెరాల పర్యాయవేక్షణలో ఉంటాయన్నారు. సంబంధిత పోలీస్ అధికారులు ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని, పరీక్షా సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ.. పటిష్ట బందోబస్తు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. అలాగే పరీక్ష కు హాజరయ్యే అభ్యర్థులకు సీపీ సూచనలు చేస్తూ అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, 2- పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, 1- పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకొని రావాలని అన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లల యొక్క ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించేది లేదని, అలాగే షూస్, సాక్స్, బెల్ట్, బంగారు,వెండి, ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవని, ఇవి లేకుండా అభ్యర్థులు పరీక్షకు రావాలని. ఫుల్ షర్ట్స్ కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షర్ట్స్ మాత్రమే వేసుకోవాలి. ట్రాన్సురెంట్/ పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్ కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అడ్మిట్ కార్డ్ నందున్న సూచనలు పాటిస్తూ.. పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు కావాలని పోలీస్ కమిషనర్ అభ్యర్థులు సూచనలు చేశారు.

## జన హృదయ నేత భాస్కర్ రావుకు నివాళ్లు అర్పించిన

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, సలీమ్**



మే 3 దమ్మపేట,( వుదయం ప్రతినిధి): సిపిఐ పార్టీ అభివృద్ధి కి కృషి చేసీ దమ్మపేట మండలం లో ప్రజా సమస్య ల పరిష్కారం నిరంతరం కృషి చేసిన జన హృదయ నేత యార్లగడ్డ భాస్కర్ రావు అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి యస్ డీ సలీమ్ అన్నారు, శుక్రవారం దమ్మపేట మండల కేంద్రము లో జరిగిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అమరజీవి యార్లగడ్డ భాస్కర్ రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా స్మారక స్తూపం వద్ద,విగ్రహం కి పూల మాల వేసి నివాళ్ళు అర్పించడం జరిగింది, ఈ సందర్భంగా సుంకి పాక ధర్మ అధ్యక్షత న జరిగిన సభ లో వక్తలు మాట్లాడుతూ కమ్యూనిస్ట్ పార్టీ లో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నాయకులు గా ఎదిగిన నాయకుడు భాస్కర్ రావు అని పోడు, భూమి, ఇండ్ల స్థలము లేని వారికీ అండ గా ఉండి భూములు ఇప్పించిన చరిత్ర సిపిఐ కి భాస్కర్ కే దక్కింది అని పేద వారికీ ఏ కష్టం వచ్చిన సిపిఐ పార్టీ భాస్కర్ రావు అందుబాటులో ఉండే వారు అని అన్నారు, ప్రస్తుతం పాలక పక్షాలు ప్రజా సమస్యలు పట్టించు కునే పరిస్థితి లేదు అని హామీ లు అమలు చెయకుండా కాలయాపన చేస్తున్నారు అని అన్నారు. అమర వీరుల త్యాగం వృధా కాకుండా సిపిఐ శ్రేణులు పని చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమం జిల్లా కౌన్సిల్ సభ్యులు తంగేడు శివకృష్ణ మండల సహాయ కార్యదర్శులు బత్తుల సాయి, యార్లగడ్డమణికంఠ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి బెజవాడ రాము, దొంగ లక్ష్మీనారాయణ, శ్రీమన్నారాయణ, ప్రసాదు, మహిళా సమాఖ్య షేక్ జాన్ బి, నక్క నాగమణి, గాజు బోయిన కృష్ణవేణి, శ్రీను, వెంకటేష్, తిరుపతమ్మ,నాగరాజు, సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాస్ రావు, దొడ్డ లక్ష్మీనారాయణ, కొప్పుల శ్రీను, భారత్ ఆటో యూనియన్ నాయకులు సంకు రమేష్, మౌలాలి, గ్రామపంచాయతీ కార్మికులు బసవయ్య,అన్నవరం, చిన్న, సింగు,రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రభుత్వం సమాచార పౌర సంబంధాల శాఖ

మే 3 (వుదయం ప్రతినిధి) రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే సమయాలలో నేరుగా సూర్య కిరణాలు తాకే స్థలాలలో పని చేసే వారు వడదెబ్బ కు గురి కాకుండా ఉండేలా నివారణ చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు.. వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్లాల్సి వచ్చినా తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయంలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు పెట్టుకోకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాలకంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి కాటన్ వస్త్రాలను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బ లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హితవు పలికారు. వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు కూడళ్ల దగ్గర, పార్కుల వంటి స్థలాల వద్ద చలి వేంద్రాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసి త్రాగు నీటిని, చలి వేంద్రాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను యూ పి హెచ్ సి , పి హెచ్ సి కేంద్రాలకు ఏ ఎన్ ఎం, ఆశ వర్కర్లతో పంపిణి చేయించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి శీతల పానీయాలు కాకుండా , మంచి నీళ్లు, ఓ ఆర్ ఎస్ కలిపిన నీళ్లు వెంటనే త్రాగించాలి, నీడ ఉండే ప్రదేశాలలో ఉండేలా చూడాలన్నారు. ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉండే ప్రదేశాలలో నీడ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మూగజీవాలకు, పక్షులకు మంచినీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు

## బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడి ఇంటి వద్ద ఘనంగా హనుమాన్ పూజలు.

**పూజల అనంతరం స్వాములకు బిక్ష.**





ఖానాపురం మే 3 (వుదయం ప్రతినిధి) మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మచ్చిక అశోక్ గౌడ్ మాలత దంపతుల ఇంటి వద్ద హనుమాన్ స్వాములచే హనుమాన్ పూజలు ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం హనుమాన్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మచ్చిక కుమారస్వామిఎల్లమ్మ దంపతులు మచ్చిక దివ్య, మర్రి రామస్వామికవిత దంపతులు, ముడుసు రమేష్, వీరేష్, హనుమాన్ స్వాములు వెంకటేశ్వర్లు, రాము, సంతోష్, వెంకటేష్, శ్రీధర్, కిరణ్, రమేష్, నాగరాజు, ప్రభాకర్ తదితర స్వాములు పాల్గొన్నారు.

## గ్రామస్తుల సహకారంతో వచ్చే నెల 3న మారెమ్మ అవ్వ జాతర



గద్వాల మే 3 (వుదయం ప్రతినిధి) కొండాపురం గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న, ఎంతో మంది ప్రయత్నించిన ముందుకు సాగని మరేమ్మ అవ్వ జాతర శనివారం గ్రామ ప్రజలందరి సహకారంతో జరుపుకునే సమయం రానే వచ్చిందని ఎన్.మహానంది రెడ్డి తెలిపారు. కనుక గ్రామ ప్రజలందరికీ 6 వ నెల 3 వ తేదీ మంగళవారం నాడు మారెమ్మ అవ్వ గుడి దగ్గర సలవ కుండ పెట్టాలని గ్రామస్థులు నిశ్చయించారు. సలవ కుండ పెట్టిన మరుసటి వారం అనగా 6 వ నెల 10 వ తేదీన మారేమ్మ అవ్వ జాతర జరపాలని పెద్దలు నిశ్చయించారు. కనుక గ్రామస్తులు అందరూ సంతోషంగా జాతర జరుపుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల కోరిక. ఈ సందర్భంగా గ్రామంలోని ఎవరైనా పెళ్లిళ్లు, శుభకార్యాలు ఏవైనా జరపవలసి వస్తే దయచేసి 5 వ నెల 27 వ తేదీ వరకు ముగించుకొగలరు. అలాగే జాతర జరిగిన తేదీ నుంచి మళ్ళీ నెల రోజులు లోపు కూడా ఎలాంటి శుభకార్యాలు జరపకుండా ఉండాలని గ్రామస్తులకు ఈ సందర్భంగా తెలియజేశారు

## పొరపాట్లకు తావు లేకుండా


**-వారి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలి**
**-జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు**



అలంపూర్ మే 3 (వుదయం ప్రతినిధి) వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులకు ఆదేశించారు. శనివారం ఐజ మండలంలోని ఉప్పల గ్రామంలోని ఐకెపి సెంటర్ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ, ధాన్యం నాణ్యత, గోడౌన్ సదుపాయాలు, రైతులకు జారీ చేసే రసీదులు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరగాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తదనంతరం మల్దకల్, ఐజ లోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంను అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐజ పురపాలక సంఘమును కూడా ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను తనిఖీ చేశారు సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికార్లులు, పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**కాంగ్రెస్ నాయకులు కొయ్యల పుల్లయ్య**



వెల్దండ మే 3 (వుదయం ప్రతినిధి) ఇల్లు లేని ప్రతి ఒక్క కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వెల్లి కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య పేర్కొన్నారు శనివారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి నీ గ్రామంలో పర్యటించి స్థలాలను పరిశీలించారు వెల్దండ కు చెందిన భీమమ్మ దివ్యాంగురాలికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు కు అర్హులైనట్లు ఇళ్ల స్థలాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఏపీవో ఈశ్వర్, తదితరులు ఉన్నారు

## వాలంటీర్లకు ఒకరోజు శిక్షణ



జన్నారం, మే 3(వుదయం విలేకరి) విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయాలని జన్నారం ఎంఈఓ విజయ్ కుమార్ సూచించారు. వేసవి నేపథ్యంలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు శిక్షణ ఇచ్చే వాలంటీర్లకు శనివారం జడ్పీ బాలుర పాఠశాలలో శిక్షణ తరగతులు నిర్వహించి పలు క్రీడా అంశాలపై వారికి అవగాహన కల్పించారు. విద్యార్థులు వివిధ క్రీడల్లో రాణించేలా శిక్షకులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**విద్యుత్ ఉపకేంద్రాల శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు దనసరి అనసూయ(సీతక్క)**





కొత్తగూడ మే 03(వుదయం ప్రతినిధి ):నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి సీతక్క అన్నారు. శనివారం మండలంలోని బత్తులపెల్లి, గంగారం మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో 33/11 కెవి సబ్‌స్టేషన్‌లకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పేదలకు నిరంతరం కరెంటు సమస్య లేకుండా అందించాలనే లక్ష్యంతో,నేడు బత్తులపెల్లి ,కోమట్లగూడెం గ్రామాల్లో 4 కోట్లతో నూతనంగా మంజూరు చేయడం జరిగిందని,సబ్‌స్టేషన్ నిర్మాణాలను మూడు నెలల్లో పూర్తి చేయాలన్నారు. సబ్‌స్టేషన్ నిర్మాణం వల్ల పలు గ్రామాల్లో లోఓల్టేజీ సమస్య తీరడంతో పాటు నిరంతరం విద్యుత్ అందుతుందన్నారు. బత్తులపెల్లి లో 2 కోట్లు, కోమాట్లగూడెంలో 2 కోట్లతో 33/11 కేవీ సబ్‌స్టేషన్లు నిర్మిస్తున్నామన్నారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాలపై దృష్టి సారించిన విద్యుత్ యంత్రాంగంలో వోల్టేజీ సమస్యను రూపు మాపేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో విద్యుత్ కోతలతో ప్రజలు నానా పాట్లు పడే వారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిరంతరం విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విజయం సాధించిందన్నారు. అదేవిధంగా విద్యుత్ ప్రమాదాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. పంట పొలాల వద్ద నాణ్యమైన విద్యుత్ అందించటంలో ప్రభుత్వం తగు చర్యలు చేపడుతుందని అన్నారు. అదే కాకుండా ఈ గిరిజన ప్రాంతం లో లో ఓల్టేజ్ సమస్యలు తీర్చడం కోసం సుమారు 75 కోట్ల వ్యయం తో 132/33కేవీ మడగూడెం ఉపకేంద్రం మంజూరు చేయించి త్వరలో పనులు మొదలు పెడతారని తెలియ చేశారు మరియు ఇప్పుడున్నటువంటి విద్యుత్ ఉపకేంద్రాలకు దూరంగా ఉన్నటువంటి ప్రాంతాలైన కామారం మరియు మొండ్రాయిగూడెం విద్యుత్ వినియోగదారుల అవసరార్థం విద్యుత్ ఉపకేంద్రాల ప్రతిపాదనలు పంపించాలానీ విద్యుత్ అధికారులకు ఆదేశించారు. మరియు విద్యుత్ భద్రత మరియు పొదుపు వారోత్సవాలను పురస్కరించుకొని గోడ పత్రికను మరియు కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మినిస్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యుత్ పొదుపును మరియు విద్యుత్ భద్రతను పాటించాలని పలు సూచనలు చేస్తూ రైతులు వాడే విద్యుత్ మోటర్లకు ,స్టార్టర్ లకు ఎర్తింగ్ చేసుకోవాలని అన్నారు. ఇంట్లో తప్పనిసరిగా ఎర్తింగ్ చేసుకోవాలని అన్నారు. అలాగే గాలి దుమారం వచ్చినప్పుడు వైర్లు తెగిపడితే ప్రజలు గమనించాలని అన్నారు. రానున్న కాలం లో ఈ రెండు మండలలో ఒక్క విద్యుత్ ప్రమాదం జరగకూడదని ఆదేశించారు. అర్హులైన గృహజ్యోతి లబ్ధిదారులకు ముందు ముందు అవకాశం కల్పిస్తామని అన్నారు. అలాగే అవసరమైన చోట వ్యవసాయ దారులకు అదనపు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేస్తామని అన్నారు. గ్రామాలలో ఇంటి వాడకానికి మరియు వ్యవసాయ దారులకు అదనపు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయించి లో ఓల్టేజ్ సమస్యలు తీరుస్తామని అన్నారు. అదే విధంగా కుల గణన చారిత్రాత్మక నిర్ణయం అని కుల గణనపై బిఆర్ఎస్ బిజెపి నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి సీతక్క ఘాటుగా విమర్శించారు. కచ్చితంగా ఇతర మండలాల వలే కొత్తగూడ గంగారం మండలాలను అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా కొత్తగూడ గంగారం మండలాలలో దాదాపు అన్ని గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని , త్వరలో మిగిలిన రోడ్లను కూడా ప్రతి గ్రామం లో గల్లీ గల్లీన నిర్మాణం చేపడతామని అన్నారు. గతంలో గంగారం మండల ప్రజలు భారీ వర్షాల కారణంగా వాగులు ఉధృతంగా ప్రవహించడంతో అనేక ఇబ్బందులు పడేవారని నేడు ఆ సమస్య లేకుండా బ్రిడ్జిలు కల్వర్ట్ ల నిర్మాణం, వెడల్పు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజు చౌహాన్ చీఫ్ ఇంజనీర్,జె.నరేష్ ఎస్ ఈ మహబూబాబాద్, పి.విజయ్ ఆపరేషన్ డిఈ మహబూబాబాద్ , సునిత కన్స్ట్రక్షన్ డి ఈ , కవిత ఆపరేషన్ ఏడిఈ గూడూరు, ఐలయ్య కన్స్ట్రక్షన్ ఎ డిఈ , ప్రణయ్ ఎ డిఈ సివిల్, సురేష్ ఎ ఈ ఆపరేషన్,రమణ ఎ ఈ కన్స్ట్రక్షన్, శ్రీధర్ ఎ ఈ సివిల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానికంగా ఉండని వారికి అధ్యక్ష పదవి, ఇది ఎక్కడి న్యాయం.



అందోల్ , స్థానికంగా ఉండని వారికి అధ్యక్ష పదవి, ఇది ఎక్కడి న్యాయం చేయాలని మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం బిజెపి అధ్యక్ష పదవి స్థానికంగా ఉండని, నిన్న మొన్న వచ్చిన కొత్తవారికి అధ్యక్ష పదవి ఎలా ఎంపిక చేస్తారని మండల బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు అవిశ్వాసం వ్యక్తం చేశారు. శనివారం బిజెపి కార్యకర్తలు, సీనియర్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏకపక్షంగా ఎక్కడో కూర్చుని కార్యకర్తల అభిప్రాయాలు, సీనియర్ నాయకుల సూచనలు తీసుకోకుండా బిజెపి అధ్యక్ష పదవి ఎలా ఎంపిక చేస్తారని, ఎవరికి పరిచయం లేని వ్యక్తి, పార్టీలో కొత్తగా చేరిన వ్యక్తిని ఎంపిక చేసి, బూత్ స్థాయి, పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా అవిర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలను అధిష్టానం మరవడం అన్యాయం అన్నారు. బిజెపి పార్టీ సిద్ధాంతాలు కలిగిన పార్టీ అయినప్పటికీ, కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని అంతర్గత ప్రజాస్వామ్యం లేకుండా చేస్తున్నారని, అనుభవం లేని వ్యక్తికి బాధ్యతలు ఇవ్వడం వల్ల పార్టీ నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నియామకంపై జిల్లా, రాష్ట్ర పార్టీ నాయకులు చొరవ చూపి అందరికీ ఆమోదయోగ్యం కలిగిన, నాయకున్ని ఎంపిక చేయాలని కార్యకర్తల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోవాలని లేనిపక్షంలో పార్టీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు పార్టీకి దూరమయ్యేలా ఉన్నారని, పార్టీకి నష్టం కలగకుండా మండల అధ్యక్షుని విషయంలో పునరాలోచించాలని మండల సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సాయిలు గౌడ్, మందాపూర్ కృష్ణ, బిజెపి బూత్అధ్యక్షులు శంకర్, నరేందర్, శ్రీకాంత్, గణపతి నాయక్, రజనీకాంత్, శ్రీకాంత్, జైపాల్, మల్లికార్జున్, మారుతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## లిరైతులు ఐకేపి సెంటర్లను వినియోగించుకోవాలిలి

**లిచిట్యాల తిరుపతి రెడ్డిలి**



నల్లబెల్లి, మే 3(వుదయం ప్రతినిధి) యాసంగి వరి పంట పండించిన రైతులు ఐకెపి సెంటర్స్ ను వినియోగించుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని శనిగరం, ముచ్చింపుల, రంగాపురం, రేలకుంట గ్రామలలో ఐకెపి సెంటర్ లను అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సన్న వడ్లకు 500 రూపాయలు బోనసిస్తుందని దానిని రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సునీత, మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్, ఇస్తారు శేఖర్, యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు పురషోత్తం సురేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య బౌసింగ్, బత్తిని మహేష్, జిల్లా మునీందర్, ద్యాగాల కృష్ణ, జట్టి రామూర్తి, ములక రాజేష్, ఎంగల్దాసు రమేష్, బోయిని రాజు, దూలపల్లి రవీందర్ రావు, రాపర్తి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలి...

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్.**



జగిత్యాల మే 03 (వుదయం ప్రతినిధి) మేడిపల్లి మండలం వల్లంపల్లి దమ్మన్నపేట్ భీమారం మండలం వెంకట్రావుపేట్ ఐకెపి వరి ధాన్యం కేంద్రాలను భీమారం మండలంలోని పిఏసిఎస్ కోరుట్ల మండలం ఎకిన్ పూర్ పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ యాసంగి పంటలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు శనివారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ వరి ధాన్యం కొనుగోలు కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలన్నారు కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోగా రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సెంటర్లలో అవకతవకలు జరిగినట్లయితే కఠిన చర్యలు తప్పవని సెంటర్ల నిర్వాహకులకు తెలిపారు ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి డిఆర్డిఓ రఘువరన్ డిసిఓ మనోజ్ కుమార్ మండల ఎమ్మార్వోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అయిజలో పుష్కల్ ఆగ్రోటెక్ పురుగు మందుల షాప్ ప్రారంభం






అలంపూర్ మే 3 (పుదయం ప్రతినిధి) అలంపూర్ నియోజక వర్గంలోని అయిజ పట్టణంలో శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ లో ఒకటైన పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను శనివారం ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని సీఈఓ నరసింహారావు తెలిపారు. మా శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీ స్ గత 29 సంవత్సరాలు గా నాణ్యమైన సేంద్రియ , జీవన ఎరువులు, ఆగ్రో కెమికల్స్ లాంటి అద్భుతమైన ఉత్పత్తులను రైతులకు అందిస్తూ, రైతుల యొక్క పురోగతికి ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ రైతన్నల మన్ననలు పొందుతున్న ఏకైక సంస్థ మా శివశక్తి గ్రూప్ అని సీఈఓ నరసింహా రావు తెలిపారు. ఈ ప్రాంత రైతులకు నూతన వ్యవసాయం పై ఎంతో శ్రద్ధ ఉందని కొత్త ప్రయోగాలకు ఇక్కడి రైతులు ముందు ఉంటారని ఈ ప్రాంత రైతులు నూతన టెక్నాలజీ అవలంభించటంలో ముందు ఉంటారని తెలిపారు. ఈ పరిసరాల గ్రామాలలో హార్టికల్చర్, అగ్రికల్చర్ బాగా అభివృద్ధి ఉందని అలాగే మా సంస్థ కూడా నూతన టెక్నాలజీ, నాణ్యమైన నూతన వ్యవసాయం ఉత్పత్తులను రైతులకు అందిస్తామని శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సీఈవో నరసింహారావు అన్నారు. మా పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ నందు నాణ్యమైన ఉత్పత్తుల తో పాటు రైతులకు కావలసిన ఆగ్రో కెమికల్స్, సేంద్రియ , జీవన ఎరువులు అందించటమే కాకుండా రైతులకు కావలసిన పంటల విషయాలను, పంటలను ఆశించే చీడ పీడలను అరికట్టుటకు కావలసిన విషయాలను తెలుపుటకు మా అవుట్ లెట్ నందు ఆఫీసర్స్ ను, రైతుల పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగు నివారణ చర్యలను తెలుపుటకు, ఫీల్డ్ ఆఫీసర్లను రైతులకు అందుబాటులో ఉంటారని సీఈవో నరసింహారావు తెలిపారు. ఈ పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ప్రారంభోత్సవ కార్యక్రమములో కంపెనీ ఏఆర్ఎస్ఎం అయ్య స్వామి, డిఎస్ఎం చిన్న మల్లికల్, రామానాయుడు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం.



కోరుట్ల మే 03 (పుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా బీసీ కులగణన నిర్వహించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న చారిత్రక నిర్ణయానికి స్వాగతిస్తూ కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేశ్ ఆధ్వర్యంలో స్థానిక నంది చౌరస్తా వద్ద మోడీజీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు హాజరై మాట్లాడుతూ బీసీల హక్కులను గుర్తించి గౌరవ ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయం దేశ వ్యాప్తంగా ప్రజల నుండి అభినందనలు అందుకుంటుందని అన్ని వర్గాల పట్ల సమాన దృష్టి కోణం కలిగిన నాయకుడు కేవలం నరేంద్ర మోడీ అని మన ప్రధానమంత్రి ప్రపంచ దేశాలకి ఆదర్శమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ పార్లమెంట్ కోకన్వీనర్ గుంటుక సదాశివ్ జిల్లా నాయకులు సుధవేణి మహేష్ ఇందూరి తిరుమల వాసు కస్తూరి లక్ష్మీనారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్ మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి కైలాకొండ రాజగంగాధర్ మేకల గణేష్ తోట రాజేష్ యంఎస్ అక్మల్ తాహెర్ తోట దుర్గాప్రసాద్ ఓం ప్రకాష్ ముల్క మణిరాజ్ గిన్నెల శ్రీకాంత్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గ ఇంచార్జ్ మెచ్చాతో కలిసి మండలంలో పర్యటించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



అన్నపురెడ్డిపల్లి మే 3 :(పుదయం ప్రతినిధి) ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అశ్వారావుపేట నియోజకవర్గ బీ ఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ, మాజీ %మీాా% మెచ్చా నాగేశ్వరరావు తో కలిసి అశ్వారావుపేట(నియోజకవర్గం), అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించారు. ముందుగా అబ్బుగూడెం(గ్రామం)లో పైడిమల్ల శ్రీనివాస్ రెడ్డి. కుమారుడు సాయి వివాహం ఇటీవలే జరగగా ఈరోజు వారి వద్దకు వెళ్లి నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మర్రిగూడెం(గ్రామం)లో వీరబోయిన వెంకటేశ్వర్లు. నాన్న గారు ఇటీవలే మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించారు అనంతరం బుచన్నగూడెం(గ్రామం)లో పలగాని పుల్లయ్య, మనవడు ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందగా దశ దిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ %గ్రుజ% సున్నం నాగమణి,వగ్గెల పూజ, ములకలపల్లి మండల %దీ=ా% పార్టీ అధ్యక్షులు మొరంపూడి అప్పారావు,భారత రాంబాబు,కొత్తూరు వెంకటేశ్వరరావు, నర్సారెడ్డి,కృష్ణ,మోహన్ రావు,ప్రసాద్, చెన్నారెడ్డి,రాఘవులు,గోపాల్,వెంకటేష్,వేణు, చల్ల రాంబాబు,నుర, యాకుబ్,బాదుషా,భూపతి శ్రీను,తదితరులు ఉన్నారు..

# వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు.



కాసిపేట మే 3 (పుదయం విలేకరి) కాసిపేట గని ఉద్యోగులకు వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రతలు, వడదెబ్బ నుండి ఎలా నివారించుకోవచ్చు అనే అంశంపై రామకృష్ణపూర్ ఏరియా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ లోకనాథ్ రెడ్డి అవగాహన సూచనలు చేశారు .ఎండాకాలంలో ఉదయం ఎండ కాక ముందు మాత్రమే పనులు చేసుకోవాలని,శరీరంలో నీటి శాతం తగ్గడం వల్ల వడదెబ్బ తగులుతుంది వాటి నుండి ఉపశమనం పొందేందుకు నీరు ఎక్కువగా తీసుకోవాలని డ బ్ల్యూ హెచ్ ఓ సర్టిఫైడ్ చేసిన ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ 200 మీ.లీటర్ల నీటిలో కలుపుకొని తాగాలని లేదా నీటిలో నిమ్మరసం,కొద్దిగా ఉప్పు వేసుకొని తాగిన ఏలాంటి ప్రమాదం ఉండదని అన్నారు.కులర్ వాడే వారు తరుచుగా నీటిని మార్చాలని లేదంటే అందులో డెంగ్యూ దోమలు వృద్ధి చెందుతాయని వాటి వల్ల మరో ప్రమాదం పొంచి ఉందని అన్నారు.ఏసీ వాడే వారు 26 నుండి 24 డిగ్రీల మధ్య చల్లదనం ఉండేలా చూసుకోవాలి అన్నారు.కారు వాడుతున్నప్పుడు ఎండలో ఉండడం వల్ల వేడి పెరిగి ఏసీ వేయడం వల్ల వేడి గాలి వచ్చి ప్రమాదం బారిన పడే అవకాశాలు ఉన్నాయని,తప్పనిసరి బయటకు వెళ్ళవలసి వచ్చినప్పుడు టోపి,తలకు తెల్లని గుడ్డ ధరించి అవసరాన్ని బట్టి నీరు తీసుకోవాలని అన్నారు.ఏరియా రక్షణ అధికారి రవీందర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ఆయిల్ పదార్థాలకు దూరంగా ఉండాలని శరీరంలో ఎప్పటికప్పుడు నీరు ఉండేలా చూసుకోవాలి అని అన్నారు..మేనేజర్ భూశంకరయ్య మాట్లాడుతూ డ్యూటీ నుండి వెళ్ళేటప్పుడు తగిన రక్షణ సూత్రాలు పాటించి వడదెబ్బ నుండి రక్షణ పొందాలని అన్నారు.ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి సెక్రెటరీ దాగం మల్లేష్ మాట్లాడుతూ డాక్టర్ చెప్పిన పద్దతులను పాటించి వేసవి కాలంలో ఉపశమనం పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య,పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మీ నారాయణ, రక్షణ అదికారి నిఖిల్,డిప్యూటీ మేనేజర్ వేంకటేశ్వర్, బన్న లక్ష్మన్ దాస్,రాజేందర్,సురేష్,చోల్లంగి శ్రీనివాస్, బైరి శంకర్,అశోక్,రంజిత్ పాల్గొన్నారు.

# రేపు మాజీ స్పీకర్ మాజీ శాసన సభ్యుల పర్యటన

జయశంకర్ భూపాలపల్లి మే 03(పుదయం ప్రతినిధి) రేపు మాజీ స్పీకర్ మధుసూధనా చారి తోపాటు మాజీ శాసనసభ్యులు మహాదేవపూర్ మండలంలోని కాలేశ్వరం పర్యటిస్తున్నట్లు మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు కాళేశ్వరం మాజీ సర్పంచ్ వసంత-మోహన్ రెడ్డి లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మే 5 వాతేదీ సోమవారం ఉదయం 11.00 గంటలకు మాజీ స్పీకర్ శాసన మండలి సభ్యులు మధుసూధనా చారి మాజీ శాసన సభ్యులు తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ ను ఎండగొట్టి అటు రైతులకు సాగు నీరు , తాగు నీరు లేకుండ చేసి త్వరలో జరగనున్న సరస్వతి పుష్కరాలకు పుష్కర స్నానానికి కూడా గోదావరి నది అడుగంటి పోతున్న సంధర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అధ్యక్షన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుందని తెలిపారు బిఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# తల్లిదండ్రుల స్మారకార్థం సరస్వతీ విగ్రహ ప్రతిష్ఠాపన



ఖానాపూర్, మే 3(పుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలంలోని ధర్మారం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ప్రతిష్టాపన చేశారు.ఆ గ్రామానికి చెందిన రాగుల రామచంద్రం వారి అమ్మానాన్నల స్మారకార్థం పాఠశాలలో సరస్వతి మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా బిజెపి రాష్ట్ర నాయకులు రితేష్ రాథోడ్ శనివారం విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్నారు.చదువుల తల్లి సరస్వతీ మాత అందరి పిల్లలకు మంచి విద్యను అందించాలని అయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, జిల్లా నాయకులు కొంతం శంకరయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్,బ్రహ్మశ్రీ ముల్కల్లా ఎర్రోజు చంద్రమౌళి ఆచార్యులు,శిష్య బృందం, తదితరులు పాల్గొన్నారు.

# మే 20న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు మహాధర్నా

**- ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని రామ రాజేష్ ఖన్నా పిలుపు**



హనుమకొండ, మే 03(పుదయం జిల్లా ప్రతినిధి) : జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... 20 మే 2025 న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ హైదరాబాద్ మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు ఇందిరా పార్క్ లో మహాధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఆల్ క్యాడర్స్ ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

# విజయవంతమైన ఉచిత సంతాన సాఫల్య శిబిరం



నారాయణపేట టౌన్ మే 03 (పుదయం ప్రతినిధి) హైదరాబాద్ ఇందిరా ఐవిఫ్ హాస్పిటల్ లిమిటెడ్,గీత మల్టి స్పెషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం గీత మల్టి స్పెషాలిటి హాస్పిటల్ లో నిర్వహించిన పిల్లలు లేని దంపతులకు ఉచిత సాఫల్యత శిభిరంలో హైదరాబాద్ కు చెందిన ప్రముఖ గైనకాలాజిస్ట్ లు డాక్టర్స్ శిరీష ఐషా ఫాతిమా, గీత 40మంది స్త్రీలకు కౌన్సిలింగ్ ఇస్తూ తగు సూచనలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతు పిల్లలు లేని దంపతులు సరైన సమయంలో సంబంధిత వైద్యు లను సంప్రదించి ప్రత్యేక పరీక్షలు చేయించుకుని తగు వైద్యం తీసుకోవాలనీ సూచించారు .ఈ కార్యక్రమంలో సీనియర్ ఎగ్జిక్యూటివ్ సనిఉల్లా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రామభక్తునికి ఘన సత్కారం చేసిన

**బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి**



అలంపూర్ మే 3 (పుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ఐయిజ మండల కేంద్రంలో జోగులాంబ జిల్లా ధూప దీప నైవేద్య జిల్లా అధ్యక్షుడు చక్రవర్తి ఆచార్యులు గత పదిహేను సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి సందర్భంగా తమ భక్తిశ్రద్ధలతో బియ్యపు గింజలపై శ్రీరామ నామాన్ని లిఖించడంతో ఐదు లక్షల శ్రీరామ నామాన్ని పూర్తి చేసినందుకు బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి ఘనంగా సన్మానించారు. చక్రవర్తి ఆచార్యులు నిరంతరం రామనామ స్మరణ ధ్యేయంగా సనాతన ధర్మాన్ని హిందూ ధర్మాన్ని ప్రజలలోకి నిరంతరం తీసుకువెళ్లడానికి తనకు ఉన్నటువంటి సమయాన్ని నిరంతరం కేటాయించి ధూప దీప నైవేద్య లో భాగంగా ఎంతో మంది అర్చకులను మేల్కొలుపుతూ సనాతన ధర్మాన్ని ఎల్లవేళలా ప్రజలకు భక్తులకు చేరవేస్తూ ఉండాలని సూచిస్తూ మమేకమై హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తునన్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు గోపాల్ కృష్ణ, నాగరాజు, వెంకటాచార్యులు, నాగభూషణ శర్మ, లక్ష్మణ గౌడ్, అశోక్, గోపాల్, రిపోర్టర్ అమర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్

**వందలాదిగా హాజరైన నిరుద్యోగ యువత**





నారాయణపేట టౌన్ మే 03 (పుదయం ప్రతినిధి) భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్ అయ్యింది. భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో శనివారం నారాయణపేట పట్టణంలోని ఎస్.ఆర్.గార్డెన్స్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నారాయణపేట జిల్లాతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు. అంతకుముందు తనకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులచే డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేయించి కార్యక్రమాన్ని ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. తాను పుట్టిన గడ్డను అభివృద్ధి చేసుకునే క్రమంలో రాజ్ కుమార్ రెడ్డి నారాయణపేటలో ఉన్న సమస్యల పరిష్కారంతోపాటు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం హర్షనీయమని అన్నారు. ఇప్పటికే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, లాప్ టాపుల అందజేత, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందించడం, అనేక దేవాలయాల పునర్మిణాలకు సహకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమంలో భాగంగా మెగా ఉద్యోగ మేళాను నిర్వహించినట్లు తెలిపారు. లినిరుద్యోగుల నుండి భారీ స్పందనలి భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలో శనివారం నిర్వహించిన మెగా జామేలకు నిరుద్యోగుల నుండి విశేష స్పందన లభించింది. నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించడమే ఏకైక లక్ష్యంగా భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి మెగా జాబ్ మేళా ను నిర్వహించి ఎంతోమందికి ఉద్యోగాలు కల్పించడం పట్ల నిరుద్యోగుల కుటుంబ సభ్యులు, జాబ్ మేళాకు వచ్చిన అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేశారు. నారాయణపేట జిల్లాలో ఉన్న నిరుద్యోగుల కోసం ఇప్పటివరకు మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయలేదని, భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి తమకు ఉద్యోగాలు కల్పించడం సంతోషంగా ఉంది అని పలువురు నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి జాబ్ మేళాను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనంతరం వివిధ కంపెనీలలో ఇంటర్వ్యూలకు హాజరై 380 మంది ఉద్యోగాలకు ఎంపిక కాగా, అందులో 80 మంది నిరుద్యోగ యువతకు భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఉద్యోగాలు రావడంతో నిరుద్యోగులు మురిసిపోయారు. అంతకుముందు నిర్వాహకులు వివిధ కంపనీల ప్రతినిధులను, అధ్యాపకులను, ఫౌండేషన్ సభ్యులను శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మణిమాల, వేణుగోపాల్, అంజయ్య, ఫౌండేషన్ సభ్యులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో నష్టపోయిన రైతులపై లేని ప్రేమ ఇప్పుడు ఎందుకు.?



జయశంకర్ భూపాలపల్లి మే 03(పుదయం ప్రతినిధి) బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో నష్టపోయిన రైతులపై చూపని ప్రేమ నేడు బిఆర్ఎస్, బిజెపి నాయకులు రైతులపై చూపించడం విడ్డూరంగా ఉందని మహదేవపూర్ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి,మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ వామన్ రావు లు అన్నారు శనివారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ గురువారం రాత్రి కురిసిన అకాల వర్షం గంట వ్యవధిలోనే 66 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని దానితో రైతులకు భారీ నష్టం వాటిలిందని అన్నారు మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో 176 మంది రైతులకు సంబంధించి 14 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉండే అని అకారణంగా కురిసిన వర్షానికి 63 మంది రైతులకు సంబంధించి 2000 క్వింటాళ్ల ధాన్యం తడిసింది అని అన్నారు సందర్భం లేని సమయాల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు బిజెపి నాయకుడు నారాయణరెడ్డి మంత్రి శ్రీధర్ బాబు అతని సోదరుడు శ్రీను బాబు పై విమర్శిస్తూ ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు విపత్కార పరిస్థితుల్లో రైతులను ఆదుకోకుండా విమర్శలు చేయడం సమంజసం కాదని బిజెపి బి ఆర్ ఎస్ నేతలపై మండిపడ్డారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిన మాట వాస్తవమే అయినా విషయం తెలిసిన వెంటనే స్పందించి అధికార యంత్రాంగాన్ని పంపించి నష్ట నివారణ చర్యలకు కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబును విమర్శించే స్థాయిలో బిజెపి బీఆర్ఎస్ నాయకులు లేరని అన్నారు. రైతులను ఆదుకోవడంలో అధికారం పనిచేస్తుందని తడిసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించింది అని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో వర్షాలకు వందల ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని ఎంతమందికి సహాయం అందించారు తెలపాలని ప్రశ్నించారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యం విషయాన్ని రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లామని వెంటనే స్పందించిన మంత్రి అధికార యంత్రాంగాన్ని పంపించి జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని అధికారులు ఆదేశించారని అన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులపై రైతుల పట్ల బాధ్యతగా వ్యవహరించి రైతులను ఎలా ఆదుకోవాలని సలహాలు సూచనలు చేయాలి కానీ రాజకీయం చేయడం సమంజసం కాదని అన్నారు. ఇదిలా ఉంటే గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో వేల ఎకరాల పంట నష్టం వాటిల్లిన రైతులపై శ్రద్ధ చూపలేదని నష్టపరిహారం కోసం రైతులు ఎన్ని మార్లు ఆందోళన కార్యక్రమాలు చేసిన పట్టించుకోని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు నేడు రైతులపై కపట ప్రేమను చూపించడం విడ్డూరంగా ఉందని అన్నారు రైతులు ఎవరు అధైర్య పడవద్దని మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాణి బాయి,నాయకులు గుడాల శ్రీనివాస్, కోట సమ్మయ్య పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన జువ్వడి కృష్ణారావు



కోరుట్ల మే 03 (పుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన ఇరువురు ఇటీవల మరణించగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు శనివారం గ్రామంలో మృతుల కుటుంబీకుల కుటుంబాలను పరామర్శించారు అయిలాపూర్ గ్రామానికి చెందిన బెజ్జారపు శ్రీనివాస్ చెప్యాల నరేష్ లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా మృతుల స్వగృహాలలో ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మాజీ కెడీసీసీబి డైరెక్టర్ నగునూరి గంగాధర్ గౌడ్ ఏలేటి పుల్లారెడ్డి బెజ్జారపు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

# నీలగిరి పెద్దమ్మ తల్లి దర్శించుకున్న సుజిత్ రావు



మేట్ పల్లి మే 03 (పుదయం విలేఖరి) మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో జరుగుతున్న నీలగిరి పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని అనంతరం కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఈ కార్యక్రమంలో సుజిత్ రావు తో పాటు రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి కుటుంబ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ అందె మారుతీ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంధం రాజేశం మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దిన్ పాషా ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్ వెంకట గిరి కల్లెడ గంగాధర్ జఫర్ బైండ్ల శ్రీకాంత్ గోపిడి నరేష్ వెంకటేష్ మిట్టపెల్లి మహేష్ దామ రాజేష్ శంకర్ వినోద్ నందయ్య అశోక్ రమేష్ గణేష్ రాజేందర్ నరేష్ కోరే రాజ్ కుమార్ సమీర్ సర్కార్ ముదిరాజ్ సంఘ కమిటీ సభ్యులు గ్రామ వీడీసీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వీధి వర్తకు వ్యాపార చట్టం అమలు చేయండి

## కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా

## చిరు వ్యాపారులపై టౌన్ ప్లానింగ్ అధికారుల దౌర్జన్యం నశించాలి ఏఐటియుసి





తిరుపతి, మే 03 (వుదయం ప్రతినిధి). తిరుపతి కార్పొరేషన్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు చిరు వ్యాపారులపై దౌర్జన్యాలకు పూనుకోవడం చాలా సిగ్గుచేటని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ వీధి వర్తక వ్యాపార కార్మిక ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సిహెచ్ శివకుమార్ లు మాట్లాడుతూ 2014 వీధి వర్తక వ్యాపార చట్టం వ్యాపారస్తులకు అండగా ఉన్న వాటిని అమలు చేయవలసిన అధికారులు పెడచెవిని పెట్టి రాజకీయ వ్యక్తులకు తలువుకి చిరు వ్యాపారులపై రాజకీయ వేధింపులకు పూనుకుంటున్నారని చిన్న చిన్న కారణాలతో షాపులు తొలగించడానికి పెద్ద పెద్ద జెసిబిలు ట్రాక్టర్లు తీసుకువచ్చి వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని దీన్ని ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని వారు హెచ్చరించారు. నిన్న బొంతాలమ్మ గుడి వద్ద ఉన్న చిరు వ్యాపారస్తులపై టౌన్ ప్లానింగ్ అధికారులు చేసిన దౌర్జన్యాలు ధర్మగాలకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తిరుపతి నగర కార్పొరేషన్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి కే రాధాకృష్ణ లు ఏఐటియుసి తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి వీధి వార్తక వ్యాపార కార్మిక ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి నగరంలో కూటమినేతల ఒత్తిడితో అధికారులు చిరు వ్యాపారస్తులపై రాజకీయ ఒత్తిడి చేస్తున్నారని పెద్ద పెద్ద ఆక్రమణలను వదిలేసి .. రాజకీయ దందా చేస్తూ శ్రీనివాస%శీ% వద్ద ప్రధాన కూడాలి లలో వ్యాపారుల వద్ద వేలకు వేలు వసూలు చేస్తున్న వారిని వదిలేసి అధికారులు ఖాళీ చేయించడం కుటమి నేతలు వచ్చి చిరు వ్యాపారు దగ్గర అంగడి పెట్టించి రోజువారి వసూలు చేసుకోవడానికి అధికారులు ప్రయత్నం చేయడం చాలా సిగ్గుచేటని వారు అన్నారు . తిరుపతి కార్పొరేషన్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు వారి డ్యూటీలు వదిలేసి జి ప్లస్ టు అనుమతి తీసుకుని ఐదు అంతస్తుల నిర్మాణం చేపడుతున్న వారి జోలికి పోయే ధైర్యం లేదు చిరు వ్యాపారుల పైకి మాత్రం జెసిబి లు ట్రాక్టర్లతో వెళ్లే ధైర్యం ఉందా సత్యం అమలు చేయవలసిన అధికారులు వారి విధులు వారి డ్యూటీలు వదిలేసి రాజకీయ నాయకులకు మామూలు వసూలు చేసే ముఠాల తయారవడం చాలా సిగ్గుచేటని ఇప్పటికైనా దందాలు ఆపి సక్రమంగా విధులు నిర్వహించాలని 2014 వీధి వర్తక వ్యాపార చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలని గుర్తింపు కార్డు ఇవ్వాలని రెగ్యులర్గా రెన్యువల్ చేయాలని బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని నైట్ ఫుడ్ కోర్ట్ లు ఏర్పాటు చేయాలని. కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న షాపుల నిర్మాణంలో చిరు వ్యాపారులకు కోటా నిర్ణయించి వారికి కూడా ఇవ్వాలని రానున్న కాలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ డిమాండ్ల సాధన కోసం పెద్ద ఎత్తున పోరాటాలకు పూనుకుంటామని అన్నారు ధర్నా అనంతరం అదనపు కమిషనర్ గారికి వినతి పత్రాన్ని సమర్పించారు అందరితో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలపై కమిషనర్ గారితో చర్చించే విధంగా ప్రయత్నం చేస్తామని అప్పటి వరకు చిరు వ్యాపారులపై మునిసిపల్ అధికారులు ఎవరూ వెళ్ళరని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వీధి వర్తక వ్యాపార కార్మిక ఫెడరేషన్ నగర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు కే వై రాజా, వెంకటేష్, సురేష్, రైల్వే బాల, శ్రీనివాసులు పురుషోత్తం బాలాజీ, విజయ్, గురవయ్య, సుధాకర్, కిషోర్. కిరణ్, పద్మ. బైరాగి పట్టెడ శ్రీనివాసులు, భాష, రమేష్, జావిద్, తులసీరామ్, మస్తాన్, ఎల్ మలై, రామ్మూర్తి, వాసు, శంకర, రవి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్రైం డీసీపీని సన్మానించిన టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ రావు






వరంగల్ మే3 ( వుదయం ప్రతినిధి ) :హన్మకొండ క్రైం డీసీపీ జనార్ధన్ ని టీవైజేఎఫ్ (తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హన్మకొండ క్రైం డీసీపీ జనార్ధన్ కు టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు పూలబొకే అందించి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రైం డీసిపి జనార్ధన్ టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావును శాలువాతో సత్కరించారు. సమాజంలో పెరుగుతున్న నేరచరితను నిర్మూలించడానికి జర్నలిస్ట్ లు పోలీసులకు సహకరించాలని ఈసందర్భంగా డీసీపీ సూచించారు. ఈకార్యక్రమంలో టీవైజేఎఫ్ (తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ) రాష్ట్ర వైస్ ప్రెసెడెంట్ గజ్జెల జీవన్ కుమార్ ,టీవైజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బి.మల్లేష్ , ఎం.రాజేష్ , టీవైజేఎఫ్ రాష్ట్ర కార్యాలయ ఇంఛార్జీ నర్సింహారావు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి మే 03(వుదయం ప్రతినిధి)నీట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను ఎస్పికిరణ్ ఖరేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో నీట్ పరీక్షల నిర్వహించనున్నట్లు తెలిపారు. డిగ్రీ కళాశాలలో 240 మంది, జూనియర్ కళాశాలల్లో 105 మంది మొత్తం 345 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులను రెండంచల నిశిత తనిఖీ తదుపరి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. విద్యుత్ అతరాయం లేకుండా నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. వేడి దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలతో పాటు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. అత్యవసర సేవలకు గాను అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. అభ్యర్థులకు చల్లటి మంచినీరు అందించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వ్యర్థాలు లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.
అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి సూచించారు. 4వ తేది మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహణ ఉంటుందని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులనుఅనుమతిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 1.30 నిమిషాల తర్వాత గేట్ మూసి వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణలో భాగంగా అభ్యర్థులు, సిబ్బంది పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, ట్యాబ్లెట్, బ్లూటూత్, స్మార్ట్ వాచ్, ఇయర్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదని, షూస్, బెల్ట్, ఆభరణాలు ధరించవద్దనితెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పకడ్బందీగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ ప్రింట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు రావాలని, అడ్మిట్ కార్డు లేకుండా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని, పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ ఒక కాపీ అడ్మిట్ కార్డ్ కలెక్ట్ చేసుకుంటారని, అభ్యర్థులు రెండు కాపీలు తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు
ముందుగానే నీట్ ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డ్ లను డౌన్ లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, పోస్ట్ కార్డు సైజు ఫోటో, ఫోటోతో కూడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ ఫోటో) తప్పనిసరిగా వెంట తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని, గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించరని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న,పర్యవేక్షక అధికారులు ఆర్ శ్రీధర్, బి.బాలు నాయక్, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధుల ద్వారా లక్ష్మీపూర్, వేగురుపల్లి గ్రామాలలో తాగునీటి బోర్ల పనుల ప్రారంభం



మానకొండూరు 03 (వుదయం ప్రతినిధి):కేంద్ర మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రత్యేక నిధుల ద్వారా మంజూరైన తాగునీటి బోర్ పనులను మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్, వేగురుపల్లి గ్రామాలలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలోపనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర ఫిలిం బోర్డ్ సభ్యులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరా చారీ మరియు బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి శ్రీనివాస్, ముద్దసాని వెంకట రాజీరెడ్డి,బండారి హరీష్, ఎడ్ల రాజీరెడ్డి, తొంటి ఓదెలు, తొంటి అశోక్, జడ తిరుపతి, భూమల్ల రాయమల్లు, గుంటి శేఖర్, ఓదెలు, ఎర్ర మల్లయ్య, సారయ్య,అమ్ముల కుమారస్వామి, ఉడ్నాల శ్రీనివాస్, నరేందర్, భూముల శ్రీనివాస్, పెద్ద శ్రీకాంత్ ,గుంటి సతీష్, అశోక్, విక్రమ్ అనిల్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ పేద మధ్య తరగతి ప్రజలకు వరం...

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది...

## కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు





కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతన చైర్మన్ ఛాంబర్ ను ప్రారంభించి అనంతరం అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనీ కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి 17 లక్షల 35 వేల 500 రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కులగణన చేపట్టి భారత దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా గులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైన నిర్ణయమని కులగణన త్వరగా చేపట్టి రాబోయే ఎన్నికల్లో కులగణనకు అనుకూలంగా రిజర్వేషన్లు చేపట్టాలని కోరుకుంటున్నామన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ విద్యార్థులను అభినందించిన ఏసీపీ

చెన్నూరు, మే03(వుదయం (ప్రతినిధి): బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారు. 2024-2025 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన10వ తరగతి పరీక్ష ఫలితాలలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు వావిలాల సాయి త్రిగుణ్(558), బోడకుంట వర్ష (553)మార్కులు సాధించారు. స్కూల్ టాపర్లైన విద్యార్థులను బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ శనివారం ప్రత్యేకంగా అభినందించారు.

# ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి

మంథని, మే03(వుదయం (ప్రతినిధి): కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్లో ధాన్యం కొనుగోలు పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. హమాలీల కొరత లేకుండా చూసి ఎప్పటికప్పుడు ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలిస్తూ కొనుగోలు జరపాలని తెలిపారు.

# వడదెబ్బ నివారణ పై అవగాహన సదస్సులు

ఆసిఫాబాద్, మే03(వుదయం (ప్రతినిధి): వడదెబ్బ నివారణ జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంచిర్యాలలో ఆయన మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖతో పాటు ఇతర శాఖల జిల్లా అధికారులు వారి శాఖల ప్రణాళికలకు అనుగుణంగా వడదెబ్బ నివారణ పై ప్రజలకు తెలియజేశసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరికైనా వడదెబ్బ తగిలితే సమీపంలోని ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లాలన్నారు.

# అయ్యప్ప భక్తులకు పురస్కారం

సంగారెడ్డి, మే03(వుదయం (ప్రతినిధి): సంగారెడ్డి పట్టణం బైపాస్ రహదారిలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నీ గానమే నా ప్రాణం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు పురస్కారం లభించింది. కొత్తపేట బాబు జగ్జీవన్ రావ్ భవన్ లో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు రాజు దేశ్పాండే గురుస్వామి ఆధ్వర్యంలో పురస్కారాన్ని అందజేశారు. గురుస్వాములు శ్రీశైలం , జయప్రకాష్, సత్యనారాయణ, నరేష్ కుమార్ పాల్గొన్నారు.

# జనాభాకు రక్షిత మంచినీటి సదుపాయం

పటాన్చెరు, మే03(వుదయం (ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపల్ కృష్ణ బృందావన్ కాలనీలో 10 కోట్లతో నిర్మించిన 20 లక్షల లీటర్ల నూతన రిజర్వాయర్ ను శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. నూతన రిజర్వాయర్ ద్వారా 8 కిలోమీటర్ల పైప్ లైన్ తో 30, 000 జనాభాకు రక్షిత మంచినీరు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అతి త్వరలో రిజర్వాయర్ ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

# బెల్లంపల్లి ఏరియాలో 78 శాతం బొగ్గు ఉత్పత్తి

సిర్పూర్, మే03(వుదయం (ప్రతినిధి): బెల్లంపల్లి ఏరియాలోని గనులలో ఏప్రిల్ నెలలో 78% బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు సింగరేణి అధికారులు తెలిపారు. 3. 50 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2. 74 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఖైర్ గూడా ఓసీపీలో పనుల కారణంగా ఉత్పత్తి కొంత తగ్గిందని తెలిపారు. సంస్థ నిర్దేశించిన ఉత్పత్తిని అందరి సహకారంతో అధిగమిస్తామని వెల్లడించారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

సిరిసిల్ల, మే03(వుదయం (ప్రతినిధి): పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన బొల్లారం గ్రామానికి చెందిన విద్యార్థులకు శనివారం పవర్ యూత్ సభ్యులు గ్రామ పంచాయతీ వద్ద ఘనంగా సన్మానించారు. చదువుల్లో ప్రతి విద్యార్థి రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని యూత్ అధ్యక్షుడు దుద్దెటి రాకేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇరువాల మల్లేశం, పర్శరాములు, ప్రశాంత్, అనిల్ పవర్ యూత్ సభ్యులు గౌతమ్, వివేక్, రాహూల్, అభి, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి క్షేత్రంలో అమ్మవారికి వైశాఖ మాసం పూజలు

భువనగిరి, మే03(వుదయం (ప్రతినిధి): యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో నిత్యపూజలతో పాటు సంప్రదాయ కైంకర్యాలను ఆలయ ఆచారంగా కొనసాగించారు. వైశాఖ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుప్రభాతం లో గర్భాలయంలోని స్వయంభువులను మేల్కొల్పి హారతితో కొలిచారు. వేద పఠనం, మంత్రోచ్చారణల మధ్య గోవుపాలతో నిజాభిషేకం నిర్వహించి, తులసీ దళాలతో అర్చన చేప ట్టారు. ఆళ్వారుల మండపంలో యజ్ఞమూర్తు లకు స్వర్ణ పుష్పాలతో అర్చన జరిపారు.


# మాజీ సర్పంచ్ కు నివాళి అర్పించిన ఎమ్మెల్యే

మక్తల్,మే03(వుదయం (ప్రతినిధి): నర్వ మండలం పాతర్ చెడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కథలప్ప మృతి చెందారు. శనివారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కథలప్ప ఉన్న పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీనియర్ నాయకుడిని పార్టీ కోల్పోవడం బాధాకరమని అన్నారు. గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. నాయకులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫార్మర్లు, మోటార్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

దేవరకద్ర, మే03(వుదయం (ప్రతినిధి): మహబూబ్ నగర్ జిల్లా భూత్ పూర్ మండలం ఇప్పలపల్లి లో నూతన ట్రాన్స్ ఫార్మర్లు, త్రాగునీటి మోటార్లను శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. తాగునీటి వేసవిలో ఎద్దడి లేకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# బిజినెస్



## బంగారం కొనాలనుకుంటున్నారా..?



గత మూడు రోజులుగా దిగివస్తున్న బంగారం ధరలు ఈరోజు మరోసారి స్వల్పంగా తగ్గాయి. హైదరాబాద్, ఢిల్లీలో 22, 24 క్యారెట్ల బంగారం ధరలు ఇప్పుడు తగ్గుముఖం పట్టాయి. పెళ్లిళ్లు, శుభకార్యాలకు బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి కాస్త ఊరట కలిగిస్తున్నాయి పసిడి ధరలు భారతీయ మహిళలకు బంగారం అంటే ఎంత ఇష్టం ఉంటుందో చెప్పక్కర్లేదు. ధర పెరిగినా.. తగ్గినా ఏమాత్రం లెక్కచేయకుండా కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఇక ఇప్పుడు పెళ్ళి సీజన్ కావడంతో శుభకార్యాల కోసం బంగారం విక్రయాలు మరింత పెరిగాయి. మరోవైపు గత కొన్ని రోజులుగా పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి. ఇటీవల బంగారం ధర లక్షకు చేరి పసిడి ప్రియులకు షాకిచ్చిన సంగతి తెలిసిందే. కానీ వారం రోజులుగా గోల్డ్ రేట్స్ నెమ్మదిగా దిగివస్తున్నాయి. నాలుగైదు రోజుల క్రితం భారీగా పడిపోయిన పసిడి ధరలు గత మూడు రోజులుగా స్వల్పంగా తగ్గుతున్నాయి. ఇప్పుడిప్పుడే దేశీయ మార్కెట్లో గోల్డ్ రేట్స్ తగ్గుముఖం పట్టాయి. దీంతో దేశంలోని పలు ప్రధాన నగరాలు ముంబై, ఢిల్లీ, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్ మార్కెట్లో బంగారం ధరలు మరోసారి స్వల్పంగా తగ్గాయి. శుక్రవారం 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.95,510 ఉండగా.. ఈరోజు ఉదయం స్వల్పంగా తగ్గి రూ.95,500కు చేరింది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,540 వద్ద కొనసాగుతుంది. హైదరాబాద్?తోపాటు విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, నిజామాబాద్, వరంగల్ వంటి నగరాల్లోనూ ఇవే పసిడి ధరలు కొనసాగుతున్నాయి.

## ఆ ప్రభుత్వ స్టాక్‌లో పెట్టుబడితో రాబడి వరద.



ప్రస్తుత రోజుల్లో పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానాలు మారాయి. ముఖ్యంగా స్థిర ఆదాయాన్ని ఇచ్చే చిన్న మొత్తాల పొదుపు పథకాలతో కాకుండా రిస్క్ ఎక్కువైనా పర్లేదని మంచి రాబడినిచ్చే స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో పెట్టుబడికి తక్కువ రిస్క్ ఉండడంతో పాటు రాబడినిచ్చే మంచి స్టాక్స్ కోసం యువత అన్వేషిస్తున్నారు. ఇలాంటి వారికి ఓ ప్రభుత్వ రంగ స్టాక్ అధిక రాబడినిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అధిక రాబడి అవకాశాల కోసం చూస్తున్న పెట్టుబడిదారులు ప్రభుత్వ మద్దతు ఉన్న స్టాక్‌ను ఎంచుకోవడం ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కేవలం ఒక నెలలోనే 49 శాతం వరకు రాబడిని అందించిందని వివరిస్తున్నారు. ఈ కంపెనీ మార్చి త్రైమాసికంలో బలమైన పనితీరుతో మెరుగైన రాబడిని అందించింది. ముఖ్యంగా దాని శుద్ధి విభాగంలో ఇది లాభాలను, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని గణనీయంగా పెంచింది. ప్రస్తుతం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌ను 34 మంది విశ్లేషకులు కవర్ చేస్తున్నారు. వారిలో 22 మంది దీనికి 'కొనుగోలు' రేటింగ్ ఇచ్చారు. ఏప్రిల్‌లో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 10 డాలర్లు తగ్గితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఇండియన్ ఆయిల్ ఇన్వెంటరీ నష్టానికి దారితీయవచ్చని ఓ ప్రముఖ పరిశోధన సంస్థ తన నివేదికలో పేర్కొంది. రిఫైనింగ్ మార్జిన్‌లో కొంత బలహీనత ఉన్నప్పటికీ ఈ కంపెనీ మార్కెటింగ్ మార్జిన్‌లో గణనీయమైన పెరుగుదల కనిపించింది. మార్చి త్రైమాసిక ఫలితాల తర్వాత నిర్వహణ లాభం అంచనాలు వరుసగా 15 శాతం నుంచి 17 శాతం వరకు ఉండవచ్చునిన ఇపుణులు చెబుతున్నారు. అలాగే ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ కూడా ఈ స్టాక్‌కు 'కొనుగోలు' రేటింగ్ ఇచ్చి దాని ప్రస్తుత ధర కంటే దాదాపు 49 వాతం ఎక్కువ ధరను రూ.205గా నిర్ణయించింది. ఇండియన్ ఆయిల్ స్టాక్‌ను 'వ్యూహాత్మక ఆట'గా వోర్గాన్ స్టాన్లీ కంపెనీ అభివర్ణించింది. ఈ స్టాక్ రాబోయే 30 రోజుల్లో గణనీయువైన లాభాలను అందిస్తుందని పేర్కొంటుంది. వంట గ్యాస్‌పై నష్టాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత స్థిరమైన ఇంధన ధరలను సంస్థ అంచనా వేస్తోంది. ప్రస్తుతం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ స్టాక్ ఎన్ఎస్ఈలో రూ.142.50 వద్ద ట్రేడవుతోంది. అంటే దాదాపు ఇది 3.37 శాతం పెరిగింది. గత నెలలో స్టాక్ ధర దాదాపు తొమ్మిది శాతం పెరిగింది. 2025లో ఇప్పటివరకు ఇండియన్ ఆయిల్ స్టాక్ 4 శాతం బలపడింది, అయితే గత సంవత్సరంతో పోలిస్తే ఇది 17 శాతం తగ్గింది.



## జాడలేని రూ.6,266 కోట్లు..!

పెద్ద నోట్ల రద్దు పేరుతో రాత్రికి రాత్రి రూ.500, రూ.1,000 నోట్లను పూర్తిగా రద్దు చేసి సామాన్యుడిని విలవిలలాడేలా చేసిన చేసిన మోడీ సర్కార్.. వెనక్కి తీసుకున్న రూ.2,000 నోట్ల మార్పిడికి మాత్రం ఏళ్ల తరబడి గడువు ఇస్తోంది. బడాబాబులు ఉపయోగించే ఈ అతిపెద్ద నోటు ఇంకా చెలామణిలో ఉందని రిజర్వ్ బ్యాంక్ పదే పదే ప్రకటించడం విశేషం. 2023 మే 19న రూ.2000 నోట్లను ఆర్‌బిఐ వెనక్కి తీసుకుంది. ఆ ప్రకటన నాటికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2,000 నోట్లు చెలామణిలో ఉన్నాయి. అయితే 2025 ఏప్రిల్ 30 నాటికి ఇంకా రూ.6,266 కోట్ల విలువైన రూ.2,000 నోట్లు మార్కెట్‌లో చెలామణిలో ఉన్నాయని శుక్రవారం ఆర్‌బిఐ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ పెద్ద నోట్లలో 98.24 శాతం తిరిగి వచ్చాయని ఆర్‌బిఐ తెలిపింది. టెక్నికల్‌గా చెలామణిలోనే ఉన్నప్పటికీ.. సాధారణ ప్రజలు, వ్యాపారులు ఎవరూ ఎక్కడ వాడినట్లు కనబడకపోవడం విశేషం. ఇప్పటికీ దేశంలోని 19 ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మార్పిడికి స్వీకరిస్తున్నట్లు ఆర్‌బిఐ పేర్కొంది.



## భారత వృద్ధికి యుఎస్ టారిఫ్‌ల దెబ్బ

భారత ఆర్థిక వ్యవస్థపై అమెరికా టారిఫ్‌లు ప్రతికూల ప్రభావం చూపనున్నాయని ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ తెలిపింది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత జిడిపి అంచనాలను 20 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.3 శాతానికి పరిమితం చేసింది. వచ్చే 2026-27లోనూ వృద్ధి 6.5 శాతంగానే ఉండొచ్చని విశ్లేషించింది. ఇంత క్రితం ఈ అంచనాలు వరుసగా 6.5 శాతం, 6.7 శాతంగా ఉన్నాయి. ఇటీవల ఆర్‌బిఐ కూడా 2025-26లో భారత వృద్ధి రేటు 6.7 శాతం నుంచి 6.5 శాతానికి కోత పెట్టింది. అమెరికా విధానాలతో నెలకొన్న వాణిజ్య అనిశ్చితుల నేపథ్యంలో జిడిపి అంచనాలను తగ్గిస్తున్నట్లు తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రపంచ దేశాలపై భారీగా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఇది తీవ్ర మందగమనానికి దారి తీస్తుందని నిపుణులు హెచ్చరించడం, ట్రంప్ విధానాలపై సొంత దేశంలోనే తీవ్ర నిరసనలు నెలకొనడంతో పెం చిన టారిఫ్‌లను 90 రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్ సహా ఇతర దేశాల వృద్ధి అంచనాలను ఎస్అండ్‌పి వెల్లడించింది. అమెరికా, కెనడా, యూరప్, జర్మనీ, ఇటలీ, చైనా, జపాన్, బ్రిటన్ దేశాలపై టారిఫ్‌ల ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఈ ఏడాది అమెరికా జిడిపి 60 బేసిస్ పాయింట్లు (0.60 శాతం) తగ్గి 1.5 శాతానికే పరిమితం కానుందని పేర్కొంది. వచ్చే ఏడాది 1.7 శాతంగా ఉండొచ్చని తెలిపింది. "అమెరికా దిగుమతి సుంకాల పెరుగుదల, వాణిజ్య ప్రతీకారం, కొనసాగుతున్న రాయితీలు, తదనంతరం మార్కెట్‌ల అల్లకల్లోలం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఆర్థిక వ్యవస్థలను ఆందోళనకు గురి చేస్తోన్నాయని ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ గ్లోబల్ చీఫ్, ఎకనామిస్ట్ పాల్ గ్రుయెన్ వాల్డ్ పేర్కొన్నారు. అన్ని ప్రాంతాలలో వృద్ధి తగ్గుదలకు ప్రమాదం పెరిగినప్పటికీ, అలాగని భారీ మందగమనం ఉంటుందని భావించడం లేదన్నారు. అదే విధంగా ఈ సమయంలో అమెరికా మాంద్యాన్ని ఊహించలేమన్నారు.

## హోమ్‌లోన్ తీసుకునే వారికి ఎల్ఐసీ గుడ్‌న్యూస్



భారతదేశంలోని ప్రజలకు సొంత ఇల్లు అనేది ఓ ఎమోషన్. సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు చాలా మంది కుటుంబాలు తమ పొదుపుతో పాటు లోన్ తీసుకుని మరీ ఇంటి నిర్మాణానికి పూనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఇలా లోన్ తీసుకునే వారికి ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ గుడ్‌న్యూస్ చెప్పింది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ గృహ రుణ రుణ రేటుకు బెంచ్‌మార్క్‌ను 25 బేసిస్ పాయింట్లు (0.25 శాతం) తగ్గించింది. ఈ రేటు తగ్గింపు వల్ల ఇప్పటికే ఉన్న రుణగ్రహీతలతో పాటు కొత్త గృహ రుణ గ్రహీతలకు ప్రయోజనం చేకూరనుందని ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 9, 2025న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 0.25 శాతం తగ్గించిన తర్వాత గృహ రుణ బెంచ్‌మార్క్‌లో ఈ రేటు తగ్గింపు ప్రకటించారు. ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ ద్వారా గృహ రుణాలకు వడ్డీ రేటు ఇప్పుడు 8 శాతం నుంచి ప్రారంభమవుతుంది. ఈ రేటు తగ్గింపు కారణంగా గృహ రుణ వడ్డీ మొత్తం మరింత అందుబాటులోకి వచ్చిందని నిపుణులు చెబుతున్నారు. ఈ కొత్త రేట్లు ఏప్రిల్ 28 నుంచి అమల్లోకి వచ్చాయి. సాధారణంగా గృహ రుణాలను రెండు వర్గాలుగా వర్గీకరిస్తూ ఉంటారు ఫిక్స్‌డ్ రేటు గృహ రుణాలు, ఫ్లోటింగ్ రేటు గృహ రుణాలు. ఈ రేటు తగ్గింపు ఫ్లోటింగ్ రేటు గృహ రుణాలకు ప్రయోజనం చేకూరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఫ్లోటింగ్ వడ్డీ రేటు గృహ రుణం బెంచ్‌మార్క్ రేటుపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి బెంచ్‌మార్క్ రేటు మారినప్పుడల్లా వడ్డీ రేటు సవరించి కొత్త వడ్డీ రేటును వసూలు చేస్తారు. సాధారణంగా ఫిక్స్‌డ్ వడ్డీ రేటుతో వచ్చే గృహ రుణాలు పోలిస్తే ఫ్లోటింగ్ వడ్డీ రేట్లు చౌకగా ఉంటాయి. ఫిక్స్‌డ్ వడ్డీ రేట్లు ఫ్లోటింగ్ వడ్డీ రేట్ల కంటే 1 శాతం నుంచి 2.5 శాతం వరకు ఎక్కువగా ఉంటాయి. ఫ్లోటింగ్ వడ్డీ రేటులో పెరుగుదల, తగ్గుదల తాత్కాలికమే, ఎందుకంటే ఇది మార్కెట్ ట్రెండ్‌లు, బెంచ్‌మార్క్ రేట్ల కదలిక మరియు బ్యాంక్ నిర్ణయించిన దాని ప్రకారం మారుతుంది. గృహ రుణాలు, ఇతర రుణాలు ఇప్పుడు బెంచ్‌మార్క్ రెపో రేటుతో అనుసంధానించి ఉంటాయి. కాబట్టి ఆర్‌బీఐ రెపో రేటుపై తీసుకునే నిర్ణయం మేరకు మీ గృహ రుణాలపై వడ్డీ రేట్లు ఆధారపడి ఉంటాయి.

## ఇక అమెరికాలో మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లే

అమెరికా మార్కెట్లో ఇకపై మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లే ఎక్కువగా దర్శనమివ్వనున్నాయి. ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అమెరికాలో విక్రయించే ఐఫోన్లలో అధిక వాటా భారత్ నుంచి దిగుమతి చేసుకోనున్నట్లు యాపిల్ సీఈఓ టిమ్‌కుక్ వెల్లడించారు. అమెరికాలో విక్రయించే అధిక శాతం ఐప్యాడ్, మ్యాక్, యాపిల్ వాట్, ఎయిర్‌పాడ్స్‌ను వియత్నాం ప్లాంట్ల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇతర మార్కెట్లలో విక్రయించే ఐఫోన్లను మాత్రం చైనా నుంచి సమీకరించనున్నట్లు ఈ మార్చితో ముగిసిన రెండో త్రైమాసిక ఫలితాల విడుదల అనంతరం అనలిస్ట్ కాల్ కాన్ఫరెన్స్‌లో ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ సుంకాల అనిశ్చితి నేపథ్యంలో యాపిల్ ఈ నిర్ణయం తీసుకుంది. సుంకాలతో జూన్ క్వార్టర్‌లో 90 కోట్ల డాలర్ల (రూ.7,650 కోట్లు) మేర భారం పడవచ్చని కంపెనీ అంచనా వేసింది. యాపిల్ అక్టోబరు నుంచి తదుపరి సెప్టెంబరు వరకు ఆర్థిక సంవత్సరంగా పరిగణిస్తుంది. ఎస్ అండ్ పీ గ్లోబల్ అధ్యయన నివేదిక ప్రకారం.. యాపిల్ గత ఏడాది అమెరికా మార్కెట్లో 7.59 కోట్ల ఐఫోన్లను విక్రయించింది. భారత్‌లో తయారవుతున్న యాపిల్ ఐఫోన్లలో అధిక శాతం అమెరికాకే ఎగుమతవుతున్నాయి. ఈ ఫిబ్రవరి 28తో ముగిసిన మూడు నెలల్లో మన ఐఫోన్ల ఎగుమతుల్లో అమెరికా వాటా 81.9 శాతంగా ఉంది. మార్చిలో ఇది 97.6 శాతానికి పెరిగింది



# జాతీయం – అంతర్జాతీయం

## భారత్‌లో పాక్ ప్రధాని యూట్యూబ్ ఛానెల్ బ్లాక్



పాకిస్థాన్, ఇండియా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ యూట్యూబ్ ఛానెల్‌ను భారత్ శుక్రవారం బ్లాక్ చేసింది. 'జాతీయ భద్రత లేదా ప్రజా క్రమానికి సంబంధించిన ప్రభుత్వం నుండి వచ్చిన ఉత్తర్వు కారణంగా ఈ కంటెంట్ ప్రస్తుతం దేశంలో అందుబాటులో లేదు. ప్రభుత్వ తొలగింపు అభ్యర్థనల గురించి మరిన్ని వివరాల కోసం దయచేసి బ్లాక్ చేయబడిన ఛానెల్‌లో 'గూగుల్' పారదర్శకత నివేదికను చూడండి' అన్న సందేశం కనబడుతోంది. భారత ప్రభుత్వం ఈ వారం మొదట్లో దాదాపు 16 పాకిస్థానీ యూట్యూబ్ ఛానెళ్లను బ్లాక్ చేసింది. అవన్నీ తప్పుడు, రెచ్చగొట్టే, మత ఘర్షణలు రేకెత్తించే అంశాలు కలిగి ఉన్నాయని తెలిపింది. పహల్గాం దాడిపై బిబిసి రిపోర్టేజ్‌పై భారత్ తీవ్ర అభ్యంతరాన్ని కూడా వ్యక్తంమ చేసింది. హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ సిఫార్సుల మేరకు వాటిని బ్లాక్ చేశారు. బ్లాక్ అయిన యూట్యూబ్ సైట్లలో డాన్ న్యూస్, ఇర్షాద్ భట్టీ, సమా టివి, ఎఆర్‌వై న్యూస్, బోల్ న్యూస్, రఫ్తార్, ది పాకిస్థాన్ రిఫరెన్స్, జియో న్యూస్, సమా స్పోర్ట్, జిఎన్ఎన్, ఉజైర్ క్రికెట్, ఉమర్ చీమా ఎక్స్‌క్లూజివ్, ఆస్మా షిరాజీ, మునీమ్ ఫారూఖ్, సునో న్యూస్, రాజీ నామా వంటివి ఉన్నాయి.

## కుల గణనకు మోడల్‌గా తెలంగాణ




దేశవ్యాప్తంగా చేపట్టబోయే కుల గణనలో తెలంగాణను మోడల్‌గా కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యూసి) ఏకగ్రీవ తీర్మానం చేసింది. శుక్రవారం నాడిక్కడ అక్బర్ రోడ్‌లోని ఎఐసిసి ఓల్డ్ ఆఫీస్‌లో పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో సిడబ్ల్యూసి భేటీ జరిగింది. ఈ సమావేశంలో అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీతోపాటు ఎఐసిసి శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు హాజరయ్యారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, హిమాచల్‌ప్రదేశ్ సిఎం సుఖ్వీందర్ సింగ్, తెలంగాణ నుంచి సిడబ్ల్యూసిలో సభ్యులుగా ఉన్న మంత్రి దామోదర రాజనరసింహా, మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్ రఘువీరారెడ్డి పాల్గొన్నారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన ఈ భేటీ సుమారు రెండు గంటల వరకు సాగింది. ఈ భేటీలో.. పహల్గాం ఉగ్రదాడికి కారణమైన పాకిస్తాన్‌కు బలమైన రిప్లై ఇవ్వడం, ఒబిసి కుల గణన, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం క్యాప్‌ను ఎత్తి వేయాలనే అంశంపై ప్రధానంగా చర్చించారు. ఈ దిశలో పలు తీర్మానాలు చేశారు. ఉగ్రవాదులకు అండగా నిలుస్తోన్న పాకిస్తాన్‌పై ఏ చర్య తీసుకున్నా అందుకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా ఉంటుందని సిడబ్ల్యూసిలో తీర్మానం చేశారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిన కుల గణనను కేంద్రం పరిగణనలోకి తీసుకొని.. దేశ వ్యాప్త కుల గణన చేపట్టాలని మరో తీర్మానం చేశారు. వీటితోపాటు రిజర్వేషన్లపై ఉన్న క్యాప్‌ను 50 శాతానికి పరిమితం చేయకుండా, జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించారు.

## రామదాస్ శివానందన్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలి



దళిత రీసెర్చ్ స్కాలర్ రామదాస్ ప్రిని శివానందన్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలని, ఆయనను తక్షణమే స్కాలర్‌గా పరిగణించాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిఐఎస్ఎస్)ని ఆదేశిస్తూ సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పునిచ్చింది. రామదాస్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారిస్తున్న సందర్భంగా కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. కేరళలోని వయనాడ్‌కు చెందిన రామదాస్ టిఐఎస్ఎస్ ముంబయిలో డెవలప్‌మెంట్ స్టడీస్‌లో పరిశోధన స్కాలర్‌గా ఉన్నారు. రామదాస్‌ను 2024 ఏప్రిల్‌లో విద్యార్థి సమస్యలపై గొంతెత్తినందుకు టిఐఎస్ఎస్ యాజమాన్యం సస్పెండ్ చేసింది. ఎంపవర్డ్ కమిటీ కనుగొన్న విషయాలను ఉటంకిస్తూ, టిఐఎస్ఎస్ ముంబయి, తుల్జాపూర్, గౌహతి, హైదరాబాద్‌లోని దాని నాలుగు క్యాంపస్‌ల నుండి కూడా రామదాస్‌ను నిషేధించింది. ఈ చర్య ఏకపక్షమని, తన వివరణను పరిగణనలోకి తీసుకోకుండా ఈ నిర్ణయం తీసుకున్నారని రామదాస్ వాదించారు. ప్రజా పోరాటం చూస్తూనే, న్యాయ పోరాటం చేశారు. తీర్పుపై స్పందిస్తూ.. 'హైకోర్టును సంప్రదించినప్పటి నుండి 366వ రోజులు చట్టపరమైన చర్యల కోసం పోరాటం చేశాను. నేను అధికారికంగా మళ్లీ విద్యార్థిని. 380 రోజులపాటు నాకు విద్యను నిరాకరించింది' అని పేర్కొన్నారు. 'ఏ విద్యార్థికీ విద్య నిరాకరించడమనేది కేవలం ఒక వ్యక్తిని మాత్రమే ప్రభావితం చేయదు' అని రామదాస్ పేర్కొన్నారు. విద్యార్థుల ప్రాథమిక హక్కులు, ఉన్నత విద్యలో క్యాంపస్ ప్రజాస్వామ్య స్థితి గురించి తన పోరాటమని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థి ఉద్యమాలకు తన చట్టపరమైన విజయాన్ని అంకితం చేస్తున్నానని చెప్పారు. ఢిల్లీ అంబేద్కర్ విశ్వవిద్యాలయం, జామియా మిలియా ఇస్లామియా, జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం సంస్థాగత అణచివేతను ప్రతిఘటించిన విద్యార్థులకు రామదాస్ సంఘీభావం తెలిపారు. తనకు మద్దతుగా నిలిచిన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ), ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫోరం (పిఎస్ఎఫ్) విద్యార్థి సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. 'అందరికీ విద్య, ఉపాధి కోసం అధ్యయనం, పోరాటం తప్పకుండా కొనసాగుతుంది' అని ఆయన పేర్కొన్నారు. టిఐఎస్ఎస్ ముంబయిలో పిఎస్ఎఫ్ మాజీ ప్రధాన కార్యదర్శి అయిన రామదాస్ ప్రస్తుతం ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడిగా, ఎస్ఎఫ్ఐ మహారాష్ట్ర యూనిట్‌కు సహాయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పును ఎస్ఎఫ్ఐ స్వాగతించింది. ఉన్నత విద్యా సంస్థల్లో విద్యార్థుల గొంతు అణచివేసేందుకు, విద్యార్థి హక్కులను కాలరాసేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సానూ, మయూక్ బిశ్వాస్ అన్నారు. ఈ కుట్రలను ఛేదించేందుకు పోరాటమే మార్గమని పేర్కొన్నారు.

## ఇంటిపై చెట్టుకూలి తల్లీ, ముగ్గురు పిల్లల దుర్మరణం

ఢిల్లీ నగరంతోపాటు ఉత్తరాదిలో శుక్రవారం ఉదయం కురిసిన భారీ వర్షాలకు సంభవించిన ప్రమాదాల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. ఢిల్లీలో తెల్లవారు జామున 5 గంటలకు ప్రారంభమై మూడు గంటల పాటు 70 మిమీ వరకు కుంభవృష్టి కురిసింది. వాతావరణ విభాగం రెడ్ అలర్ట్ జారీ చేసింది. అత్యవసర పనులుంటేనే తప్ప ప్రజలు ఎవరూ బయటకు రావద్దని హెచ్చరించింది. ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో వర్షంతోపాటు ఇసుక తుపాన్ చెలరేగింది. విమానాల రాకపోకలు ఆలస్యమయ్యాయి. మూడు విమానాలను దారి మళ్లించారు. 200 విమానాల రాకపోకలు ఆలస్యమయ్యాయి. పిడుగుపాటుతోపాటు ఈదురు గాలులు వీచడంతో విమానాల ఆపరేషన్‌కు అంతరాయం కలిగింది. 34 గంటలపాటు తుపాన్ వాతావరణం, భారీ వర్షాలు కురియడంతో వర్షసంబంధ ప్రమాదాలు జరిగాయని ఢిల్లీ ఫైర్‌సర్వీస్ 100 కాల్స్‌ను రిసీవ్ చేసుకుంది. మధ్యాహ్నానికి నీరు నిల్చిపోయిన ప్రాంతాల నుంచి 100 ఫిర్యాదులు వచ్చాయని పబ్లిక్ వర్క్ డిపార్టుమెంట్ వెల్లడించింది. ఆయాప్రాంతాలను నీటిని తొలగించడానికి 150 బృందాలను పంపామని తెలిపింది. లూటెన్స్ ఢిల్లీ ఏరియాలో 25 చెట్లు కూలాయి. నీరునిల్చిపోయినట్టు 12 ఫిర్యాదులు వచ్చాయి. విద్యుత్ సరఫరా ఆగిపోయినట్టు 22 ఫిర్యాదులు రాగా, వెంటనే వాటిని గంటలోనే పునరుద్ధరించామని టాటాపవర్ ఢిల్లీ డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్ (టిపిడిడిఎల్) అధికార ప్రతినిధి చెప్పారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. ఢిల్లీ, గురుగ్రామ్, ఫరీదాబాద్, మధుర ప్రాంతాలన్నీ జలమయం కావడంతో వాహనదారులు చిక్కుకున్నారు. ఢిల్లీలో అనేక ప్రాంతాల్లో చెట్లు కూలాయి. ఫరీదాబాద్‌లో వరద నీటిలో సగం మునిగిన కారును బయటకు తీయడానికి స్థానికులు ప్రయత్నించడం కనిపించింది. ఘజియాబాద్‌లో వరదనీటిలో వాహనాలు బారులు తీరి చిక్కుకున్నాయి. ఢిల్లీ లోని నజఫ్‌గఢ్‌లో ఈదురు గాలులకు ఇంటిపై చెట్టు కూలడంతో ముగ్గురు పిల్లలు, తల్లి మృతి చెందారు. ఆ మహిళశర్త మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు. ఆ ప్రాంతానికి అనేక సహాయ బృందాలను పంపామని, శిథిలాల నుంచి ఆ నలుగురిని బయటకు తీశామని ఢిల్లీ ఫైర్ సర్వీస్ అధికారి చెప్పారు. వారిని సమీప ఆస్పత్రికి తరలించగా, అక్కడ వారు మృతి చెందినట్టు డాక్టర్లు వెల్లడించారని తెలిపారు. ఢిల్లీ మింటో బ్రిడ్జి, ఐటిఒ, ఆర్‌కె పురంలోని మేజర్ సోమనాథ్ మార్గ్, ఖాన్పూర్ ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.

## భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలపై భద్రతా మండలి ఆందోళన



భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొనడంపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (యుఎన్ఎస్‌సి) ఆందోళన వ్యక్తం చేసింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న పరిస్థితులను చర్చించేందుకు, అభిప్రాయాలు తెలుసుకునేందుకు, ఉద్రిక్తతలను నివారించడంలో సాయపడేందుకు ఇదొక అవకాశమని భద్రతా మండలి అధ్యక్షులు ఎవంగెల్స్ ని. సెకెరిస్ తెలిపారు. ఇరుగుపొరుగు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు. "సమావేశం జరపాలని అభ్యర్థన వస్తే.. అప్పుడు ఈ సమావేశం జరగాలనుకుంటున్నాం. ఎందుకంటే మేం చెప్పినట్లుగా, అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి, ఉద్రిక్తతలు తగ్గించడానికి ఇదొక అవకాశంగా వుంటుంది." అని ఆయన వ్యాఖ్యానించారు. పిటిఐ అడిగిన ప్రశ్నకు సమాధానంగా సెకెరిస్ పై విధంగా స్పందించారు. దీనిపై అందరం మాట్లాడుకుంటునే వున్నామని, చాలా త్వరలో సమావేశం జరగవచ్చని భావిస్తున్నామని, అందుకోసం సమాయత్తమవుతున్నామని చెప్పారు. ఐక్యరాజ్య సమితిలో గ్రీక్ రాయబారి అయిన సెకెరిస్ మే మాసానికి భద్రతా మండలి అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రీస్ అధ్యక్ష కాలంలో మండలి కార్యకలాపాల గురించి ఆయన చర్చించారు. ఈ అంశంపై మండలిలో సమావేశం లేదా చర్చలు జరపాలని ఎవరి దగ్గర నుండైనా అభ్యర్థనా వచ్చిందా అని ప్రశ్నించగా ఆయన పై వివరణ ఇచ్చారు. పాక్ నుండి జరుగుతున్న తీవ్రవాద కార్యకలాపాలతో భారత్ బాధితురాలవుతోందంటూ పిటిఐ విలేకరి ప్రస్తావించారు. దానిపై సెకెరిస్ మాట్లాడుతూ సూత్రబద్ధంగా తీవ్రవాద చర్యలేవైనా తాము తీవ్రంగా ఖండిస్తామన్నారు. ఈ హేయమైన ఉగ్రదాడిని తాము ఖండించామన్నారు. భారత్, నేపాల్ ప్రభుత్వాలకు, బాధితుల కుటుంబాలకు తాము సానుభూతిని తెలియజేశామన్నారు. ఈ ప్రాంతంలో చెలరేగిన ఈ ఉద్రికత్తల పట్ల తాము తీవ్రంగా ఆందోళన చెందుతున్నామన్నారు. తక్షణమే పరిస్థితులు అదుపు తప్పకుండా ఉద్రిక్తతలు చల్లారాలని వేం కోరుకుంటున్నామన్నారు. గ్రీస్ అధ్యక్షురాలిగా వున్న సమయంలో గనక ఈ అభ్యర్థన వస్తే తప్పకుండా దాన్ని తాము అమలు చేస్తామని చెప్పారు.

## దుబాయ్‌లో భారతీయుడిని ఉరి తీసి

నాలుగు సంవత్సరాల క్రితం రాజస్థాన్‌కు చెందిన వ్యక్తిని గుజరాత్ చెందిన వ్యక్తి హత్య చేయడంతో అతడిని దుబాయ్‌లో ఉరితీశారు. అతడి మృతదేహాన్ని దుబాయ్ నుంచి గుజరాత్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గుజరాత్ రాష్ట్రం కపడ్వంజి గ్రామానికి చెందిన ముస్తాకిమ్ అనే వ్యక్తి వంట పని చేస్తూ దుబాయ్‌లో నివసిస్తున్నాడు. గత ఏడు సంవత్సరాల నుంచి కువైట్‌లో కులీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అంతకు ముందు పది సంవత్సరాలు దుబాయ్‌లోని బహ్రెయిన్ ప్రాంతంలో వంట పని చేస్తూ జీవనం సాగించేవాడు. రాజస్థాన్‌కు చెందిన రెహానా ఖాన్, ముస్తాఫా ఖాన్ అనే దంపతులు జీవనోపాధి కోసం దుబాయ్‌కు తీసుకెళ్లాడు. ముగ్గురు కలిసి ఒకే దగ్గర ఉంటూ జీవనం సాగించేవారు. 2021లో ముస్తాకిమ్‌కు రెహానా ఖాన్‌తో గొడవ జరిగింది. ఘర్షణ తారాస్థాయికి చేరుకోవడంతో రెహానా ఖాన్‌ను ముస్తాకిమ్ చంపేశాడు. దీంతో ముస్తాకిమ్‌ను దుబాయ్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. దుబాయ్ కోర్టు ముస్తాకిమ్ ఉరి శిక్ష విధించింది. కోర్టు ఆదేశాల ప్రకారం ఏప్రిల్ 28న ముస్తాకిమ్‌ను ఉరి తీశారు. భారత ఎంబసీ అధికారులు మస్తాకిమ్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దుబాయ్ నుంచి మృతదేహాన్ని అహ్మదాబాద్‌కు తరలించారు. అహ్మదాబాద్‌లో ముస్లిం సంప్రదాయాల ప్రకారం దహన సంస్కారాలు నిర్వహించారు.

## పత్రికా స్వేచ్ఛా సూచికలో భారత్‌కు 151వ స్థానం



న్యూఢిల్లీ : ఎప్పటిలాగే ఈ సారి కూడా ప్రపంచ పత్రికా స్వేచ్ఛా సూచీలో భారత్ వెనకబడిపోయింది. ప్రపంచవ్యాప్తంగా 180 దేశాలలో భారత్ 151వ స్థానంలో ఉన్నది. ఇది పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్, మాల్దీవుల కంటే దిగువ స్థానంలో ఉండటం గమనార్హం. మీడియా వాచ్‌డాగ్ రిపోర్టర్స్ సాన్స్ ఫ్రాంటియర్స్ ఈ విషయాన్ని తెలిపింది. రిపోర్టర్స్ విథౌట్ బోర్డర్స్ అని పిలవబడే ప్రభుత్వేతర సంస్థ 2002 నుంచి ప్రపంచ పత్రికా స్వేచ్ఛా సూచికను ప్రచురిస్తోంది. రాజకీయ, ఆర్థిక, శాసన, సామాజిక, భద్రత అనే ఐదు సూచికల ఆధారంగా ఆయా దేశాలలో పత్రికా స్వేచ్ఛను అంచనా వేస్తుంది. దీని ప్రకారం.. 2024లో భారత ర్యాంకు 159గా, 2023లో 161గా ఉన్నది. ఈ సారి ర్యాంకు కాస్త మెరుగుపడినా.. అది ఆశించినంత స్థాయి కాదనేది విశ్లేషకుల అభిప్రాయం. పత్రికా స్వేచ్ఛా సూచీలో భారత ప్రదర్శన 'చాలా తీవ్రమైన' వర్గంలోనే ఉన్నదని రిపోర్టర్స్ విథౌట్ బోర్డర్స్ వివరించింది. రాజకీయ దిగ్గజాల చేతుల్లో మీడియా యాజమాన్యం కేంద్రీకృతమై ఉన్న కారణంగా మీడియా బహుళత్వానికి ముప్పు వాటిల్లుతున్న దేశాల జాబితాలో భారత్ కూడా ఉన్నది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ స్థితిని మొదటిసారిగా క్లిష్ట పరిస్థితిలో ఉన్నట్టు సూచిక వర్గీకరించింది.

ఆర్థిక ఒత్తిడే మీడియా బలహీనపడటానికి దోహదపడే ప్రధాన అంశమని సదరు సంస్థ వివరించింది. భారత్‌కు పొరుగున్న ఉన్న దేశాలు పత్రికా స్వేచ్ఛలో మనకంటే మంచి స్థానాల్లోనే ఉండటం గమనార్హం. నేపాల్ (90వ స్థానం), మాల్దీవులు (104), శ్రీలంక (139), బంగ్లాదేశ్ (149)ల కంటే భారత్ దిగువ స్థానంలో ఉన్నది.

భూటాన్ (152), పాకిస్తాన్ (158), మయన్మార్ (169), ఆఫ్ఘనిస్తాన్ (175)లు భారత్ కంటే వెనుకబడి ఉన్నాయి. పత్రికా స్వేచ్ఛ విషయంలో నార్వే, ఎస్టోనియా, నెదర్లాండ్స్ దేశాలు మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి.



## భారత్‌కు 131మిలియన్ డాలర్ల సైనిక విక్రయాలకు అమెరికా ఆమోదం

వాషింగ్టన్ : భారత్ సముద్రయాన భద్రత కోసం 131 మిలియన్ డాలర్ల విదేశీ సైనిక విక్రయానికి (ఎఫ్ఎంఎస్) అమెరికా ఆమోదం తెలిపింది. అధునాతన సీ విజన్ సాఫ్ట్‌వేర్, శిక్షణ మరియు మద్దతు సేవలు ఉన్నట్లు రక్షణ భద్రతా సహకార సంస్థ (డిఎస్‌సిఎ) బుధవారం ఎక్స్‌లో పేర్కొంది. ఈ ఒప్పందంలో భాగంగా భారతదేశ పరిధిలోని సముద్రయానంపై అవగాహన పెంచడంతో పాటు ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయనున్నట్లు తెలిపింది. భారతదేశ ఇండో -పసిఫిక్ మారిటైమ్‌పై అవగాహన కోసం సాఫ్ట్‌వేర్, సంబంధిత పరికరాలను 131 మిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో కొనుగోలు చేయడానికి విదేశీ సైనిక అమ్మకాలకు యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ అధికారం ఇస్తుందని ఎక్స్‌లో తెలిపింది. భారత్ మారిటైమ్ అవగాహనతో వ్యూహాత్మక సామర్థ్యాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రస్తుత మరియు భవిష్యత్తు ముప్పులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని పేర్కొంది.

## ఉగ్రదాడికి పాకిస్తాన్ బాధ్యత వహించాలి



వాషింగ్టన్ : పెహల్గామ్ ఉగ్రదాడికి పాకిస్తాన్ బాధ్యత వహించాలి అని అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను మట్టుబెట్టే ప్రక్రియకు భారత్‌కు పాకిస్తాన్ పూర్తిగా సహకరించాలని ఆయన సూచించారు. తాజాగా ఆయన ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. జెడివాన్స్ భారత్ పర్యటనలో ఉన్న సమయంలోనే పెహల్గామ్‌లో ఉగ్రదాడి జరిగి 26 మంది మృతి చెందారు. ఈ విషయంపైనే ఫాక్స్ ఇంటర్వ్యూలో మీడియా ప్రతినిధి 'భారత్, పాక్‌ల గురించి మీరు ఆందోళన చెందుతున్నారా? అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నపై ఆయన స్పందించారు. 'ముఖ్యంగా రెండు అణ్వాయుధ శక్తుల మధ్య ఇలాంటి సంఘటన జరగడం ఆందోళన కలిగించే విషయం. మేము మా స్నేహితులు భారత్, పాకిస్తాన్‌లతో సన్నిహిత సంబంధాలనే కలిగి ఉన్నాము. ఈ ఉగ్రదాడి ప్రాంతీయ సంఘర్షణకు దారితీయని విధంగా భారత్ ప్రతిస్పందిస్తుందని మేము ఆశిస్తున్నాము. పాకిస్తాన్ వారు ఈ ఉగ్రదాడికి బాధ్యత వహిచేంత వరకు భారత్ భూభాగంలో జరుగుతున్న ఉగ్రదాల వేటాడే ప్రక్రియకు భారత్‌కు సహకరించాలి' అని ఆయన అన్నారు.

### నిద్రలేని రాత్రులు ప్రధాని మోడీకే కానీ మాకు కాదు

తిరువనంతపరం : కేరళలోని విఝింజామ్ అంతర్జాతీయ సీపోర్టు ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. చాలామందికి (ఇండియా బ్లాక్ నేతలకు) నిద్ర లేకుండా చేస్తానని పరోక్షంగా కాంగ్రెస్ నేతలనుద్దేశించి మోడీ వ్యాఖ్యానించారు. మోడీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ధీటుగా స్పందించి. నిద్రలేని రాత్రులు ఇండియా బ్లాక్ నాయకులకు కాదని, ప్రధాని నరేంద్ర మోడీకేనని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'మేం ప్రశాంతంగా నిద్రపోతాం. నిద్రపోవడం ప్రధాని మోడీకి కష్టతరం కానుంది.' అని వేణుగోపాల్ చెప్పారు. జనగణన అమలు, రిజర్వేషన్‌లపై 50 శాతం పరిమితి తొలగింపు కోసం తాము కేంద్రంపై తీవ్ర ఒత్తిడి పెంచుతామని అన్నారు. 'పీఎం ఏ ఉద్దేశంతో చాలా మందికి నిద్రలేకుండా చేస్తానని అన్నారో నాకు తెలియదు. కానీ నిద్రలేని రాత్రులు గడిపే వాళ్లలో పీఎం కూడా ఒకరు.

అందులో ఇండియా బ్లాక్ గానీ, రాహుల్‌గాంధీ గానీ, కాంగ్రెస్ పార్టీ గానీ ఉండదు.' అని వ్యాఖ్యానించారు.

# చక్కని ఆరోగ్యం

## ఇలాంటి లక్షణాలు కనిపిస్తే యూరిన్ ఇన్ఫెక్షనే..



వేసవిలో తరచుగా మూత్ర సంక్రమణ సమస్య ఉంటుంది. అయితే, దాని లక్షణాలు చాలా తక్కువగా కనిపిస్తాయి.. ఇన్ఫెక్షన్‌ను త్వరగా గుర్తించలేము. మూత్ర సంక్రమణ చాలా కాలం పాటు కొనసాగడం వల్ల అనేక తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. మూత్ర సంక్రమణ మూత్రాశయం, మూత్ర నాళం, మూత్రపిండాలకు సంబంధించిన తీవ్రమైన సమస్యలను కూడా కలిగిస్తుంది. వేసవిలో తరచుగా మూత్ర సంక్రమణ సమస్య ఉంటుంది. అయితే, దాని లక్షణాలు చాలా తక్కువగా కనిపిస్తాయి.. ఇన్ఫెక్షన్‌ను త్వరగా గుర్తించలేము. మూత్ర సంక్రమణ చాలా కాలం పాటు కొనసాగడం వల్ల అనేక తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. మూత్ర సంక్రమణ మూత్రాశయం, మూత్ర నాళం, మూత్రపిండాలకు సంబంధించిన తీవ్రమైన సమస్యలను కూడా కలిగిస్తుంది. అందువల్ల, యూరిన్ ఇన్ఫెక్షన్ లక్షణాలను త్వరగా గుర్తించి, దానికి చికిత్స పొందడం, తీవ్రమైన అనారోగ్యాన్ని నివారించడం చాలా ముఖ్యం.. అయితే.. వేసవిలో మూత్ర విసర్జనలో మార్పు అనిపిస్తే, వెంటనే మీ శరీరాన్ని హైడ్రేట్ చేయడం ప్రారంభించండి. ఇది ప్రారంభ దశలోనే యూరిన్ ఇన్ఫెక్షన్ ను నయం చేస్తుందని.. వైద్య నిపుణులు చెబుతున్నారు. మూత్ర సంక్రమణ అనేది మూత్ర నాళంలో (మూత్రపిండాలు, మూత్రాశయం, మూత్రనాళం) వచ్చే సంక్రమణం. ఇది సాధారణంగా బ్యాక్టీరియా ద్వారా జరుగుతుంది.. అయితే కొన్నిసార్లు వైరస్ లేదా శిలీంధ్రాల ద్వారా కూడా సంక్రమణ సంభవించవచ్చు. వేసవిలో, డీహైడ్రేషన్ కారణంగా మూత్ర సంక్రమణ తరచుగా సంభవిస్తుంది. వేడిలో తిరగడం వల్ల డీహైడ్రేషన్ ఏర్పడి .. దీనివల్ల యూరిన్ ఇన్ఫెక్షన్ వస్తుంది.. ఈ విషయాలను గుర్తుంచుకోవాలి.. దీనిని త్వరగా గుర్తించలేము. అయితే, మూత్ర సంక్రమణ ప్రారంభంలో కొన్ని లక్షణాలు బయటపడతాయి. కానీ ఆ లక్షణాలు చాలా తక్కువగా ఉంటాయి.. రోగులు వాటిని విస్మరిస్తారు. దీని కారణంగా ఇన్ఫెక్షన్ చాలా కాలం పాటు ఉంటుంది.. దాని కారణంగా అనేక తీవ్రమైన వ్యాధులు రోగిని చుట్టుముడతాయి. తరచూ మూత్ర సంక్రమణ మూత్రపిండాల్లో రాళ్లకు కారణమవుతుంది. ఇది కాకుండా, మూత్ర నాళంలో ఇన్ఫెక్షన్ ఉండవచ్చు.. ఇది చాలా నొప్పిని కలిగిస్తుంది. కొన్నిసార్లు యూరిన్ ఇన్ఫెక్షన్ కారణంగా యూరినరీ ట్రాక్ట్ కూడా ఇరుకుగా మారుతుంది.. దీనికి చికిత్స చేయడం చాలా కష్టమవుతుంది. వేసవిలో, డీహైడ్రేషన్ వల్ల కలిగే యూరిన్ ఇన్ఫెక్షన్ లక్షణాలు చాలా తక్కువగా ఉంటాయి. వీటిలో మూత్ర విసర్జన విధానంలో మార్పు.. రోజుకు రెండు లేదా మూడు సార్లు మాత్రమే మూత్ర విసర్జన చేయడం వంటివి ఉంటాయి. మూత్ర విసర్జన చేస్తున్నప్పుడు కొంచెం మంటగా అనిపించడం. మూత్రం పసుపు లేదా ముదురు రంగులోకి మారడం. మూత్ర నాళంలో ఎల్లప్పుడూ కొంచెం మంటగా అనిపించడం. ఇవి నిర్జలీకరణం వల్ల కలిగే మూత్ర సంక్రమణ ప్రారంభ లక్షణాలు.. డీహైడ్రేషన్ వల్ల మూత్ర ఉత్పత్తి తగ్గుతుంది. దీని కారణంగా మూత్ర నమూనా మారుతుంది. ఇది మొదటగా కనిపించే లక్షణం, కానీ రోగులు దీనిని విస్మరిస్తారు. ఈ లక్షణం కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. వేసవిలో మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్‌గా ఉంచుకోండి. రోజంతా తగినంత నీరు త్రాగండి.. ఎండలో బయటకు వెళ్ళినప్పుడు నీటిని ఎక్కువగా తాగండి.. మీరు నీళ్లు తాగకపోతే ఖచ్చితంగా వేరే ఏదైనా ద్రవం తాగండి. లస్సీ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం. సత్తు, రసం మొదలైనవి మిమ్మల్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడతాయి. వేసవిలో మూత్ర విసర్జనలో మార్పు అనిపిస్తే, వెంటనే మీ శరీరాన్ని హైడ్రేట్ చేయడం ప్రారంభించండి. ఇది ప్రారంభ దశలోనే మూత్ర సంక్రమణను నయం చేస్తుంది. వీలైనంత తక్కువగా ఎండలో బయటకు వెళ్లండి. మూత్ర సంక్రమణ.. అలాగే ఇతర లక్షణాలు ఇంకా కనిపిస్తే, వైద్యుడిని సందర్శించడంలో ఆలస్యం చేయవద్దు.

## ఒకే ఒక్క గ్లాస్

### మీ జీవితాన్నే మార్చేస్తుంది..



చిన్నప్పటి నుంచి ఆరోగ్య నిపుణులు, మన తల్లిదండ్రులు ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగమని సలహా ఇస్తున్నారు. ఉదయం లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లు తాగితే కడుపు పూర్తిగా శుభ్రం అవుతుందని చెబుతారు.. అయితే.. చాలా మంది దీన్ని లైట్ తీసుకుంటారు.. కానీ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం వల్ల ఏమి జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? చిన్నప్పటి నుంచి ఆరోగ్య నిపుణులు, మన తల్లిదండ్రులు ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగమని సలహా ఇస్తున్నారు. ఉదయం లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లు తాగితే కడుపు పూర్తిగా శుభ్రం అవుతుందని చెబుతారు.. అయితే.. చాలా మంది దీన్ని లైట్ తీసుకుంటారు.. కానీ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం వల్ల ఏమి జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? మీరు ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం అలవాటు చేసుకుంటే... ఈ సాధారణ అలవాటు మీ జీవితంలో చాలా పెద్ద, సానుకూల మార్పులను తీసుకురాగలదు. ఇది మాత్రమే కాదు, ఆయుర్వేదం నుండి సైన్స్ వరకు, ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు త్రాగడం ప్రయోజనకరంగా పరిగణిస్తారు. నిద్రలేవగానే ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మీ శరీరంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది..? ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి.. జీర్ణవ్యవస్థ బలంగా ఉంటుంది: ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మీ జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది కడుపులో పేరుకుపోయిన గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. మీరు ఉదయం గోరువెచ్చని నీరు త్రాగినప్పుడు, అది మీ పేగు కండరాలను సడలించి, ప్రేగు కదలికలు సులభంగా జరుగుతాయి. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.. కడుపు తేలికగా అనిపిస్తుంది. డీటాక్సిఫికేషన్: ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల శరీరం డీటాక్సిఫికేషన్ పొందుతుంది. గోరువెచ్చని నీరు శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తాగితే, శరీరం లోపలి నుండి శుభ్రపడి, చర్మం కాంతివంతంగా మారుతుంది. కొంతమంది దీనికి నిమ్మకాయ, తేనె కలుపుకుని తాగుతారు.. ఇది నిర్విషీకరణ ప్రక్రియలో మరింత సహాయపడుతుంది. జీవక్రియను పెంచుతుంది: మీరు బరువు తగ్గాలనుకుంటే, గోరువెచ్చని నీరు మీకు సహాయపడుతుంది. ఇది శరీరం జీవక్రియ రేటును పెంచుతుంది.. దీని కారణంగా కేలరీలు వేగంగా కరుగుతాయి. సమాచారం ప్రకారం, ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల రోజంతా శక్తి లభిస్తుంది.. శరీరం చురుకుగా ఉంటుంది. రక్త ప్రసరణ: ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. వేడి నీరు రక్త ధమనులను విస్తరిస్తుంది.. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఇది గుండె కండరాలపై ఒత్తిడిని తగ్గిస్తుంది.. ఇంకా రక్తపోటును కూడా నియంత్రిస్తుంది.

ప్రకాశవంతమైన చర్మం: ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. శరీరం లోపలి భాగాన్ని సరిగ్గా శుభ్రం చేసినప్పుడు, దాని ప్రభావం ముఖంపై కూడా కనిపిస్తుంది. గోరువెచ్చని నీరు చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది.. మొటిమలు, ముడతలను తగ్గిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. చర్మ సంబంధిత సమస్యలతో బాధపడేవారు ఉదయాన్నే గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల ప్రయోజనకరంగా ఉంటుంది.

## నీటిలో వెండి కలుపుకుని

### తాగితే ఏమవుతుంది?

రాగి పాత్రలు లేదా మట్టితో చేసిన కుండలోని వాటర్ తాగితే ఆరోగ్యానికి మంచిదని, అవి సహజ వాటర్ ఫిల్టర్‌గా పని చేస్తాయని నిపుణులు చెబుతారు. ఇక వెండితో కలిపిన నీరు తాగితే అంతకు మించిన ప్రయోజనాలు ఉన్నాయని కొంతమంది ఫిట్‌నెస్ నిపుణులు సూచిస్తున్నారు. అయోడిన్.. వీటిని మార్కెట్లలో టాబ్లెట్ రూపంలో దొరుకుతాయి. వీటిని నీటిలో కలపడం వల్ల నీరు శుద్ధి అవుతాయి. కానీ ఈ పద్ధతిని ఖచ్చితంగా అవసరమైనప్పుడు మాత్రమే ఉపయోగించాలి. లేదంటే ఎలక్ట్రిక్ ప్యూరిఫైయర్లను కూడా ఉపయోగించవచ్చు. రాగి పాత్రలు లేదా మట్టితో చేసిన కుండలోని వాటర్ తాగితే ఆరోగ్యానికి మంచిదని, అవి సహజ వాటర్ ఫిల్టర్‌గా పని చేస్తాయని నిపుణులు చెబుతారు. ఇక వెండితో కలిపిన నీరు తాగితే అంతకు మించిన ప్రయోజనాలు ఉన్నాయని కొంతమంది ఫిట్‌నెస్ నిపుణులు సూచిస్తున్నారు. సర్టిఫైడ్ ఫిట్‌నెస్ కోచ్ తేజల్ ఫరేఖ్ అనే వ్యక్తి ఆచరించి చూపిస్తున్నాడు. ఈ విషయం



ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అతను ఒక కుండ నీటిలో వెండి నాణెం వేసి తాగుతున్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. “నేను 10 సంవత్సరాలకు పైగా నా నీటి కుండలో వెండి నాణెం ఉంచుతున్నాను. ఇది నా కుటుంబ ఆరోగ్యానికి, ముఖ్యంగా నా పిల్లల రోగనిరోధక శక్తికి గేమ్-ఛేంజర్‌గా ఉంది! వెండిలో సహజ యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి నీటిని తాజాగా, హానికరమైన బ్యాక్టీరియా లేకుండా ఉంచుతాయి. ఇది పిల్లల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ప్రతిరోజూ స్వచ్ఛమైన, శుభ్రమైన నీటిని తాగేలా చేస్తుంది. జీవక్రియకు సంబంధించిన వ్యాధులను అరికడుతుంది. నీటితో కలిగే వ్యాధులతో పోరాడుతుంది. చర్మానికి ప్రయోజనకరంగా ఉంటుంది. సెల్యులార్ ఆరోగ్యాన్ని కూడా పెంచుతుంది”అని పరేఖ్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు పెట్టారు. సాధారణంగా వెండికి శీతలీకరణ లక్షణాలు ఉంటాయి. ఇవి అదనపు వేడిని సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. ఒత్తిడిని జయించి మనసుకు ప్రశాంతతను చేకూరుస్తుంది. మానసిక స్థిరత్వం లభిస్తుంది. శరీరంపై వెండిని ధరించడం వల్ల శక్తిని సమతుల్యం చేసే ప్రభావాన్ని కలిగి ఉందని, శక్తిని ప్రోత్సహిస్తుందని మరియు మానసిక మరియు శారీరక శక్తిని పెంచుతుందని నమ్ముతారు. వెండితో శుద్ధి చేసిన నీటిని నిరంతరం తీసుకోవడం వల్ల సెల్యులార్ ఆరోగ్యానికి మద్దతు లభిస్తుంది, ఇది దీర్ఘకాలిక ఆరోగ్యానికి దారితీస్తుంది” అని పరేఖ్ పేర్కొన్నారు. అయితే నీటిలో వేసే వెండినాణెం 99 శాతం స్వచ్ఛమైన వెండితో తయారు చేయబడి ఉండాలి. మలినాలు లేదా పూతలు లేకుండా ఉండేలా చూసుకోవాలి. నాణెంపై పాచు పేరుకుపోకుండా ఉండటానికి నిమ్మకాయ, బేకింగ్ సోడా వంటి సహజ క్లెన్సర్‌తో వారానికొకసారి శుభ్రం చేస్తూ ఉండాలి. నీటితో వెండి నాణెం కలిపే ముందు ఆ నీరు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. వెండి నీటి వడపోతకు ప్రత్యామ్నాయం కాదని పరేఖ్ అన్నారు.వెండి పాత్రలలో నీరు లేదా ఆహారం ప్రమాదకరం కాదని భావించినప్పటికీ, వెండి లోహాన్ని నీటిలో కలిపి తాగడం మంచిదని చెప్పలేమని లైఫ్ కోచ్ మరియు ఎనర్జీ హీలింగ్ థెరపిస్ట్ సోమా ఛటర్జీ అన్నారు. ముఖ్యంగా పిల్లలకు ఆ నీటిని తాగాలని సూచించకపోవడమే మంచిదని చెప్పారు. వెండి కలిపిన నీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు శాస్త్రీయంగా నిరూపించబడలేదు మరియు ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయి అని ముంబైలోని డైటీషియన్ జైనోవా షాల్బీ హాస్పిటల్ జినాల్ పటేల్ నొక్కి చెప్పారు. “వెండి కలిపిన నీటిని వాడటం వల్ల హానికరమైన దుష్ప్రభావాలు వస్తాయి. వెండి సమ్మేళనాలు తీసుకోవడం వల్ల ఆర్గిరియా వస్తుంది, ఇది తిరిగి మార్చలేని నీలం-బూడిద రంగు చర్మం రంగు మారడానికి కారణమవుతుంది. కాలేయం వంటి అవయవాలలో వెండి నానోపార్టికల్స్ పేరుకుపోవచ్చు, కాలక్రమేణా నష్టం కలిగిస్తుంది. వెండి వినియోగం నాడీ సంబంధిత నష్టానికి కూడా ముడిపడి ఉంటుంది”అని పటేల్ వాదించారు. అంతేకాకుండా, వెండి వినియోగం కొన్ని యాంటీబయాటిక్స్ మరియు మందుల ప్రయోజనాలకు ఆటంకం కలిగిస్తుంది. “వెండి కొంత జీర్ణశయాంతర చికాకు, విరేచనాలు మరియు కడుపు నొప్పిని కలిగిస్తుంది. జాగ్రత్తగా ఉండండి మరియు మీ తాగునీటిలో వెండిని ఉపయోగించకుండా ఉండండి. బదులుగా, ఆరోగ్యంగా ఉండటానికి శుభ్రమైన మరియు ఫిల్టర్ చేసిన నీటిని త్రాగండి. నిరూపించబడని నివారణలపై ఆధారపడటం మంచిది కాదు” అని పటేల్ అన్నారు.

## రోజుకో దానిమ్మ పండు తినడం వల్ల శరీరంలో జరిగే మార్పులు

రోజూ ఒక దానిమ్మ పండు తినడం వల్ల గుండె అనేక ప్రయోజనాలు లభిస్తాయి. దానిమ్మలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు శరీరాన్ని ఎన్నో వ్యాధుల నుంచి కాపాడతాయి. ఈ సూపర్‌ఫుడ్‌ను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని సాధించవచ్చు. తాజా దానిమ్మ గింజలు లేదా రసం తీసుకోవడం శరీరానికి సహజ శక్తిని, ఆరోగ్యాన్ని అందిస్తుంది. దానిమ్మ పండు రుచికరమైన రుచితోపాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే సూపర్‌ఫుడ్. ఇందులో విటమిన్ సి, విటమిన్ కె, ఫోలేట్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. రోజూ ఒక దానిమ్మ పండు తినడం వల్ల శరీరంలో జరిగే మార్పులు, దాని ఆరోగ్య ప్రయోజనాలను వివరంగా తెలుసుకుందాం. దానిమ్మలోని పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తనాళాలలో ఫలకం ఏర్పడకుండా నిరోధించి, రక్త ప్రవాహాన్ని సాఫీగా చేస్తాయి. రోజూ దానిమ్మ తినడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది, కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ రసం లేదా గింజలను తీసుకోవడం గుండెకు రక్షణ కవచంలా పనిచేస్తుంది. దానిమ్మలో విటమిన్ సి అధికంగా ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. రోజూ ఒక దానిమ్మ తినడం వల్ల శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది.

యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించి, కణాల నష్టాన్ని నివారిస్తాయి. దీనివల్ల జలుబు, ఫ్లూ వంటి సాధారణ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. దానిమ్మ గింజలు లేదా రసం రోగనిరోధక వ్యవస్థకు సహజ శక్తిని అందిస్తాయి. దానిమ్మలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి చర్మ ఆరోగ్యానికి అద్భుతంగా పనిచేస్తాయి. రోజూ దానిమ్మ తినడం వల్ల చర్మం ముందస్తు వృద్ధాప్యం నుంచి రక్షించబడుతుంది,

ముడతలు తగ్గుతాయి. ఇది కొలాజన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది, చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. దానిమ్మలోని యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు మొటిమలు, చర్మ వాపును తగ్గిస్తాయి. దానిమ్మ రసం చర్మానికి సహజమైన గ్లోను అందిస్తుంది. దానిమ్మలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది, ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. రోజూ దానిమ్మ గింజలు తినడం వల్ల మలబద్ధకం తగ్గుతుంది, పేగు కదలికలు సాఫీగా జరుగుతాయి.

ఇందులోని యాంటీఆక్సిడెంట్లు పేగు ఆరోగ్యాన్ని కాపాడతాయి, జీర్ణ రుగ్మతలను నివారిస్తాయి. దానిమ్మ రసం పొట్టలో అసిడిటీని తగ్గించి, జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. ఈ పండు తినడం ద్వారా జీర్ణ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది. దానిమ్మలోని యాంటీఆక్సిడెంట్లు, ముఖ్యంగా పునికలాజిన్స్, క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటాయి. రోజూ దానిమ్మ తినడం వల్ల రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదం తగ్గుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇందులోని యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు కణాల నష్టాన్ని నివారిస్తాయి.



# సినిమా



## ఆసక్తి కలిగిస్తున్న 'బకాసుర రెస్టారెంట్' ఫస్ట్‌లుక్

ప్రముఖ కమెడియన్, నటుడు ప్రవీణ్ త్వరలోనే భకాసుర అనే రెస్టారెంట్‌ను ప్రారంభించబోతున్నారు.. అనే న్యూస్ అందరిలోనూ కాస్త ఆసక్తి కలిగించి వైరల్‌గా మారింది. అయితే ప్రవీణ్ నటుడిగా బిజీగానే ఉన్నాడు కదా.. మరీ వ్యాపారంలోకి ఎందుకు వెళ్లుతున్నాడు అనే సందేహం కూడా అందరిలో కలిగింది. అయితే ఎట్టకేలకు ఇప్పుడు ఈ న్యూస్‌పై ఓ క్లారిటీ వచ్చింది. ప్రవీణ్ ఎటువంటి రెస్టారెంట్‌ను పెట్టడం లేదు.. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం పేరు 'భకాసుర రెస్టారెంట్'. ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను చిత్రబృందం శుక్రవారం విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రవీణ్ పెద్ద గరిటెతో వంట చేస్తుండటం.. ఆ పక్కనే ఇతర పాత్రలు ఆ పోస్టర్‌లో కనిపిస్తున్నాయి. ఆ పోస్టర్‌లోనే గమనిస్తే వైవా హర్ష, షైనింగ్ ఫణి మరో వైపు విచిత్రంగా సమ్‌థింగ్ స్పెషల్ పాత్రలుగా కనిపిస్తున్నారు. ఎన్నో విజయవంతమైన చిత్రాలతో మంచి నటుడిగా, కమెడియన్‌గా అందరికి సుపరిచితుడైన ప్రవీణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్దమైంది.ప్రమోషనల్ భాగంగా ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ " హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతరంతో పాటు అన్ని వర్గాలు అలరించే అంశాలున్నాయి. ప్రతి సన్నివేశం అందరికి ఎంతో థ్రిల్లను పంచుతుంది. ప్రవీణ్ కెరీర్‌లో గుర్తుండిపోయే సినిమాగా ఇది ఉండబోతుంది. నటుడిగా ఆయనలోని మరో కోణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు మా చిత్రం తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉంది' అన్నారు. ప్రవీణ్, వైవా హర్ష, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, కృష్ణభగవాన్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డీఓపీ: బాల సరస్వతి, ఎడిటర్: మార్తండ్.కె.వెంకటేష్, సంగీతం: వికాస్ బడిస, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వినయ్ కొట్టి, ఆర్ట్ డైరెక్టర్: శ్రీ రాజా సీఆర్ తంగాల, పీఆర్ఓ: ఏలూరు శ్రీను, మడూరి మధు, నిర్మాతలు: లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి, దర్శకత్వం: ఎస్‌జే శివ.



## ప్రభాస్ అభిమానులు టెన్షన్ వద్దు..

### గుడ్ న్యూస్ అందించిన నిర్మాత

కల్కి చిత్రం తర్వాత ప్రభాస్ నుండి ఎలాంటి సినిమా రాలేదు. డైరెక్టర్ మారుతి దర్శకత్వం వహిస్తున్న రాజాసాబ్ ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటుండగా, ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ప్రభాస్ లిస్ట్‌లో ఇప్పుడు చాలానే సినిమాలు ఉన్నాయి. డైరెక్టర్ హను రాఘవపూడి డైరెక్షన్?లో ఓ ప్రాజెక్ట్ చేస్తుండగా, ఈ ప్రాజెక్ట్ తర్వాత ప్రశాంత్ నీల్ డైరెక్షన్లో సలార్ 2, నాగ్ అశ్విన్ తో కల్కి 2 చేయనున్నాడు. మధ్యలో సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లోను ప్రభాస్ ఓ చిత్రం చేయనున్నాడు. స్పిరిట్ అనే టైటిల్‌కి ఈ చిత్రానికి పెట్టారు. సందీప్ రెడ్డి వంగా కొద్ది రోజుల క్రితం యానిమల్ సినిమాతో పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పుడు 'యానిమల్' మూవీకి సీక్వెల్‌గా 'యానిమల్ పార్క్' తెరకెక్కనుంది. అయితే, ఈ మూవీ తర్వాతే ప్రభాస్ 'స్పిరిట్' వస్తుందని.. దాని వలన స్పిరిట్ మరింత ఆలస్యం కానుందంటూ ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో మూవీ నిర్మాత భూషణ్.. ప్రభాస్ మూవీ షూటింగ్ త్వరలోనే మొదలు కానుందని తెలియజేశారు. 2, 3 నెలల్లోనే ఈ మూవీ షూటింగ్ ప్రారంభం అవుతుందని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. 2027లో రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. సందీప్ రెడ్డి వంగా.. ప్రభాస్ తో కలిసి ఓ పవర్ పోలీస్ యాక్షన్ డ్రామాను రూపొందించనున్నారు. ఇందులో ప్రభాస్ పోలీస్ అవతారంలో చాలా పవర్ ఫుల్‌గా కనిపించనున్నారు. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లాల్సి ఉంది. రాజాసాబ్ తర్వాత ప్రభాస్ స్పిరిట్ సినిమా కాకుండా ప్రశాంత్ వర్మతో చేయబోయే సినిమాలో జాయిన్ అవుతాడని జోరుగా ప్రచారాలు కూడా జరిగాయి. తాజాగా నిర్మాత క్లారిటీతో వీటన్నింటికి చెక్ పడ్డట్టు అయింది. 2027లో స్పిరిట్ సినిమా రిలీజ్ చేస్తామని నిర్మాత భూషన్ కుమార్ ప్రకటనతో ఫ్యాన్స్ మురిసిపోతున్నారు. ప్రస్తుతం ఇటలీలో ఉన్న ప్రభాస్ ఇండియాకు తిరిగి వచ్చిన తర్వాత రాజాసాబ్ మూవీ కంప్లీట్ చేసి ఆ తర్వాత స్పిరిట్ మొదలు పెట్టనున్నట్టు సమాచారం.



## 'కింగ్డమ్' స్టోరీని రివీల్ చేసిన మొదటి పాట

విజయ్ దేవరకొండ లేటెస్ట్ మూవీ 'కింగ్డమ్'. మే 30న థియేటర్లలోకి రానుంది. కొన్నిరోజుల ముందు వరకు సినిమా వాయిదా పడుతుందని రూమర్స్ వినిపించాయి. కానీ తాజాగా పాటతో ప్రమోషన్స్ తో మొదలుపెట్టడంతో పుకార్లకు చెక్ పడింది. ఇప్పుడు ఆ పాటని రిలీజ్ చేశారు. 'హృదయం లోపల..' అంటూ సాగే ఈ గీతంలో కింగ్డమ్ సినిమా కథేంటి అనేది కొంతలో కొంత రివీల్ చేశారని చెప్పొచ్చు. సూరి అనే రౌడీ, ?అతడితో ప్రేమలో ఉన్న ఓ డాక్టర్.. వీళ్లిద్దరూ కలిసి శ్రీలంక ఆర్మీపై ఏదో ప్లాన్ చేస్తున్నట్లు కనిపించారు. అదేంటి అనేది మాత్రం సినిమా చూసి తెలుసుకోవాలి. కింగ్డమ్ సినిమాలో సూరి అనే పాత్రలో విజయ్ దేవరకొండ కనిపించాడు. అతడి ప్రేయసిగా భాగ్యశ్రీ బోర్సే నటించింది. ఈ పాటలో ఓవైపు చంపడం చూపిస్తూనే, చివర్లో రొమాన్స్ కూడా చూపించారు. సినిమా కూడా అటు యాక్షన్, ఇటు రొమాన్స్ అనేలా ఉంటుందని హింట్ ఇచ్చారేమో?

## 'హిట్ 3'తో మరో హిట్

సాధారణంగా హీరోయిన్లు వరసపెట్టి సినిమాలు చేస్తుంటారు. కానీ హిట్ కొట్టేవాళ్లు చాలా తక్కువ మంది ఉంటారు. ఇలాంటి వాళ్లతో పోలిస్తే కాస్త భిన్నమైన హీరోయిన్ శ్రీనిధి శెట్టి. చేసింది తక్కువ సినిమాలే అయినా కేజీఎఫ్ ఫ్రాంచైజీతో బ్లాక్ బస్టర్ కొట్టింది. ఇప్పుడు 'హిట్ 3'తో మరోసారి సక్సెస్ అందుకుంది. సరే ఇవన్నీ పక్కనబెడిత ఇంతకీ శ్రీనిధి ఎవరు? ఆమె బ్యాక్ గ్రౌండ్ ఏంటి? ఈమె పూర్తి పేరు శ్రీనిధి రమేశ్ శెట్టి. మంగళూరులో పుట్టి పెరిగిన ఈమె తుళువ కమ్యూనిటీకి చెందిన అమ్మాయి. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చదివింది. యాక్సెంచర్ కంపెనీలో జాబ్ తెచ్చుకుంది. ఇందులో జాబ్ చేస్తూనే మోడల్ గానూ పనిచేసింది. అలా 2016 మిస్ సూపర్ నేషనల్ అందాల పోటీల్లో విజేతగా నిలిచింది. ఈ అవార్డ్ గెలిచిన రెండో దక్షిణాది అమ్మాయిగా రికార్డ్ కూడా సృష్టించింది. ఇలా మోడల్ గా చాలా పేరు తెచ్చుకున్న శ్రీనిధి శెట్టి.. ?అనుకోకుండా దర్శకుడు ప్రశాంత్ నీల్ దృష్టిలో పడింది. అలా కేజీఎఫ్ ఫ్రాంచైజీలో ఈమెని హీరోయిన్ గా తీసుకున్నాడు. స్వతహాగా ఇది హీరో సెంట్రిక్ సినిమా అయినప్పటికీ రీనా దేశాయ్ అనే పాత్రలో శ్రీనిధి నటన ఆకట్టుకుంది. అలా ఈమెకు పాన్ ఇండియా ఇమేజ్ వచ్చింది.

కేజీఎఫ్ 2 రిలీజైన కొన్నాళ్లకు తమిళంలో విక్రమ్ సరసన 'కోబ్రా' సినిమా చేసింది. ఇది తెలుగులో ఆడలేదు గానీ తమిళంలో మాత్రం మోస్తరు హిట్ గా నిలిచింది. 2022లో కోబ్రా చేసిన శ్రీనిధి.. దాదాపు మూడేళ్ల తర్వాత తెలుగులోకి 'హిట్ 3'తో పరిచయమైంది. హిట్ 3 కూడా హీరో సెంట్రిక్ యాక్షన్ మూవీ కావడంతో శ్రీనిధి శెట్టికి ఏమంత ప్రాధాన్య ఉండదులే అని చాలామంది అనుకున్నారు. స్టోరీకి అవసరమయ్యే పాత్ర ఈమెకు దక్కడం, మరోవైపు సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో శ్రీనిధి.. సంతోషంతో ఉబ్బితబ్బిబ్బ ?అయిపోయింది. లెక్క ప్రకారం హిట్ 3 ఈమెకు మొదటి తెలుగు సినిమా కాదు. సిద్ధు జొన్నలగడ్డ 'తెలుసు కదా' కోసం ఈమెని హీరోయిన్ గా తీసుకున్నారు. ఈ మూవీ లాంచ్ ఈవెంట్ కి వచ్చిన నాని.. శ్రీనిధిని చూసి హీరోయిన్ ఛాన్స్ ఇచ్చాడు. దీంతో అసలు కంటే ఈ సినిమా ముందొచ్చింది. హిట్ కొట్టేసింది.

మరోవైపు హిందీలో భారీ బడ్జెట్ తో తీస్తున్న 'రామాయణ్'లోనూ శ్రీనిధినే సీతగా ఎంపిక చేశారు. కానీ రావణుడి పాత్ర కోసం యష్ వచ్చేసరికి.. ఈమెకి దక్కిన అవకాశం చేజారిపోయింది. సీత పాత్రలోకి సాయిపల్లవి వచ్చింది. ఏదేమైనా నిదానంగా సినిమాలు చేస్తున్న శ్రీనిధి శెట్టి.. చేసిన ప్రతి మూవీతోనూ హిట్ అందుకోవడం ఇక్కడ విశేషం.



# కమ్ముకున్న యుద్ధ మేఘాలు..

**లక్నో:** పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో పాకిస్తాన్‌కు కేవలం వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉత్తరప్రదేశ్ గంగా ఎక్స్‌ప్రెస్ హైవేపై ఫైటర్ జెట్‌లు విన్యాసాలు చేయడం చర్చాంశనీయంగా మారింది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విన్యాసాలు చేస్తున్నయుద్ధ విమానాల్లో రాఫెల్, మిగ్-29, మిరాజ్ 2000 ఉన్నాయి. ఈ యుద్ధ విమానాల్ని రాత్రి వేళల్లో ల్యాండ్ చేసేలా అందుబాటులోకి తెచ్చిన యూపీ షాజహాన్‌పూర్‌లో గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై నిర్మించిన నైట్ ల్యాండింగ్ స్ట్రిప్‌పై విన్యాసాలు ప్రదర్శిస్తున్నాయి. 3.5 కిలోమీటర్ల పొడవు గల ఈ ఎయిర్‌స్ట్రిప్ రాత్రి సమయంలో ఫైటర్ జెట్‌లు ల్యాండింగ్‌లకు అనుకూలంగా ఉంటుంది. ఇది ఎయిర్ ఫోర్స్ జెట్లు 24 గంటలూ ఆపరేషన్లకు వీలు కల్పించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ఎక్స్‌ప్రెస్‌వేను ప్రత్యామ్నాయ రన్‌వేగా ఉపయోగించగల సామర్థ్యాన్ని అంచనా వేయడంలో సహాయపడుతుంది. దీంతో, ఉత్తరప్రదేశ్‌లో మొత్తం నాలుగు ఎక్స్‌ప్రెస్‌వే ల్యాండింగ్ స్ట్రిప్‌లు అందుబాటులో ఉండగా.. షాజహాన్‌పూర్‌లో గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై ల్యాండింగ్ స్ట్రిప్ మాత్రమే రాత్రివేళల్లో ఫైటర్ జెట్‌లను ల్యాండ్ చేసుకోవచ్చు. ఈ ఆధునిక ఎయిర్‌స్ట్రిప్ ఎక్స్‌ప్రెస్‌వేపై నిర్మించబడిన భారత్‌లో తొలి రన్‌వేగా నిలిచింది. ఇది రాత్రింబవళ్ళూ మిలిటరీ ఆపరేషన్లకు అనుకూలంగా రూపొందించింది. భద్రతను నిర్ధారించేందుకు రన్‌వే ఇరుప్రక్కల 250 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు.



గంగా ఎక్స్‌ప్రెస్‌వే ఎయిర్‌స్ట్రిప్‌పై ల్యాండింగ్ చేసే ఇండియన్ ఎయిర్స్ యుద్ధ విమానాల ప్రత్యేకతలు

రాఫెల్: ఆధునిక ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్స్, లాంగ్-రేంజ్ మీటియర్ క్షిపణులతో నిండి ఉంది. పరిస్థితులు ఎలా ఉన్నా సరే 100 కిలో మీటర్ల నుంచి 150 కిలోమీటర్ల శత్రు స్థావరాల్ని నేలమట్టం చేయడంలో దిట్ట

ఎస్‌యు-30 ఎంకేఐ: ఇండియా-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన ట్విన్-సీటర్ యుద్ధవిమానం. ఈ ఎస్‌యూ-30 ఎంకేఐ దూరంలో ఉన్న లక్ష్యాల్ని దాడులు చేయగలిగే సామర్థ్యంతో పాటు బ్రహ్మోస్ వంటి క్షిపణులను మోసుకెళ్లగలదు.

మిరాజ్ 2000: ఫ్రెంచ్ మూలాలున్న, హై-స్పీడ్ డీప్ స్ట్రైక్ మిషన్స్‌కు అనువైన యుద్ధవిమానం, ఇది అణ్వాయుధ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఫిబ్రవరి 2019లో జైషే మహ్మద్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు భారత వైమానిక దళానికి చెందిన 12 మిరాజ్-2000 యుద్ధ విమానాలను వినియోగించింది.

మిగ్-29: వేగం, ఎత్తు పరంగా అత్యుత్తమ ప్రదర్శనతో పాటు రాడార్‌ల కళ్లుగప్పి శత్రు స్థావరాల్ని నాశనం చేస్తుంది.

ఉత్తర ప్రదేశ్ లోని సహారన్‌పూర్ వద్ద యుద్ధ విమానాల విన్యాసాలు

జాగ్వార్: గ్రౌండ్ అటాక్, యాంటీ-షిప్ మిషన్ల కోసం రూపొందించబడిన ప్రిసిషన్ స్ట్రైక్ ఎయిర్‌క్రాఫ్ట్. దీని ప్రత్యేకతలు.. శత్రు నౌకలను గుర్తించడం, లక్ష్యంగా చేసుకోవడం, నాశనం చేస్తుంది. ఈ యాంటీ-షిప్ మిషన్లు సాధారణంగా విమానాలు, జలాంతర్గాములు, ఉపరితల నౌకలు లేదా నావికా ముప్పు నుంచి తప్పించుకునేందుకు ఉపయోగిస్తారు.

సి-130 జె సూపర్ హెర్కులిస్: హెవీ ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్, స్పెషల్ ఫోర్స్ మిషన్లు, విపత్తు సహాయం, రక్షణ కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తుంది.

ఏఎన్-32: ఎత్తైన ప్రాంతాల్లో సైనికులు, సరఫరాలు తరలించేందుకు అనుకూలమైన ట్రాన్స్‌పోర్ట్ విమానం.

ఎంఐ-17 వి5 హెలికాప్టర్: సెర్చ్ అండ్ రిస్క్యూ, మెడికల్ ఎవాక్యుయేషన్, మానవతా సహాయం వంటి బహుళ పనుల కోసం ఉపయోగించే హెలికాప్టర్.

# సోనియా, రాహుల్‌కు కోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ :** నేషనల్ హెరాల్డ్ కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈడీ దాఖలు చేసిన కేసులో వీరిద్దరికీ కోర్టు ఈ నోటీసులు పంపింది. ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీటుకు రిప్లై ఇవ్వాలని వారిద్దరికి కోర్టు జారీ చేసిన నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసు తదుపరి విచారణ మే 7వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఈడీ ఇటీవల దాఖలు చేసిన ఛార్జిషీట్ విచారణ సమయంలో ప్రతివాదుల వాదనలు వింటామని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు. కొత్త చట్ట నిబంధనల ప్రకారం నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. ఈ నేపథ్యంలో విచారణకు హాజరయ్యేలా వారికి నోటీసులు ఇవ్వాలని ఈడీ ఇటీవల దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. బిజెపి నేత సుబ్రమణ్య స్వామి జూన్ 2014లో దాఖలు చేసిన ప్రైవేట్ క్రిమినల్ ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు స్వీకరించింది. ఆ తర్వాత ఈ కేసులో 2021లో ఈడీ దర్యాప్తు అధికారికంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే.



# శశి థరూర్ నా పక్కన ఉన్నారు.. వారికి నిద్రలేని రాత్రులే

**తిరువనంతపురం:** కేరళ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన విజింజం అంతర్జాతీయ ఓడరేవును ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించారు. ఓడరేవును ఆయన జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో మోదీతో పాటు కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై ప్రధాని మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. “ఇవాళ శశి థరూర్ ఇక్కడ కూర్చున్నారు. ఈ వేదికపై ఆయన ఉండటం కొందరికి నచ్చదు. కొందరికి ఇది నిద్రలేని రాత్రులను మిగులుస్తుంది. ఈ సందేశం ఎక్కడికి వెళ్లాలో అక్కడికి చేరుకుంటుంది” అంటూ మోదీ చురకలు అంటించారు. కేరళ సీఎం విజయన్ సమక్షంలోనే ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా.. గురువారం రాత్రి కేరళ చేరుకున్న ప్రధానిని.. శశి థరూర్ స్వయంగా వెళ్లి స్వాగతించిన సంగతి తెలిసిందే. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో కూడా వైరల్‌గా మారాయి. “ఢిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల ఆలస్యం ఉన్నప్పటికీ.. సమయానికి తిరువనంతపురం చేరుకోగలిగా.. నా నియోజకవర్గానికి వచ్చిన మోదీని సాదరంగా స్వాగతించా” అంటూ శశి థరూర్ ట్వీట్ కూడా చేశారు. శశిథరూర్ గత కొన్ని నెలలుగా తన సొంత పార్టీపై అసంతృప్తిగా ఉన్న తెలిసిందే. ఇటీవల ఓ కేంద్ర మంత్రితో ఆయన సెల్ఫీ దిగడంతో థరూర్ పార్టీ మారతారనే ప్రచారం జరిగింది. భారత విదేశాంగ విధానాన్ని ప్రశంసిస్తూ కూడా ఆయన ప్రశంసించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంతో ఇవాళ ఆయన ప్రధాని మోదీతో వేదిక పంచుకోవడం చర్చనీయాంశంగా మారింది. కాగా, భారత సముద్ర వాణిజ్య చరిత్రలో కొత్త చరిత్రను లిఖించిన విజింజం అంతర్జాతీయ ఓడరేవు.. సముద్ర రవాణాకు కీలకమైన కేంద్రంగా మారనుంది. దేశంలో మొట్టమొదటి సెమీ ఆటోమేటెడ్ ఓడరేవు అయిన విజింజం ఓడరేవు ప్రపంచవ్యాప్తంగా అత్యంత సాంకేతికంగా అధునాతనమైన ట్రాన్స్‌షిప్‌మెంట్ ఓడరేవులలో ఒకటిగా నిలిచింది.



# ఎక్స్‌ప్రెస్‌వేపై యుద్ధ విమానాల ల్యాండింగ్, టేకాఫ్ డ్రిల్

షాజహాన్‌పూర్: భారత వాయిసేన యుద్ధ విమానాలు అత్యవసర పరిస్థితుల్లో ల్యాండింగ్, టేకాఫ్ తీసుకునేందుకు అవసరమైన డ్రిల్స్ శుక్రవారంనాడిక్కడ ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌లో గంగా ఎక్స్‌ప్రెస్‌పై ఉన్న దాదాపు 3.5 కిలోమీటర్ల స్ట్రిప్‌పై ఈ డ్రిల్స్ చేపట్టారు. దేశ రక్షణ సన్నద్ధతల్లో భాగంగా ఇదొక మైలురాయిగా చెప్పవచ్చు. యుద్ధవిమానాలు పగటి వేళలలోనే కాకుండా, రాత్రి వేళల్లోనూ ఇక్కడ దిగేందుకు వీలుగా షాజహాన్‌పూర్ ఎక్స్‌ప్రెస్ వేను నిర్మించారు. ఇంతవరకూ, ఇదేతరహా అత్యవసర ల్యాండింగ్ డ్రిల్స్‌ను లక్నో-ఆగ్రా, పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేల లో నిర్వహించారు. అయితే పగటి వేళల్లోనే ఈ ఆపరేషన్లు జరిపారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల వేళ షజహాన్‌పూర్ లోని గంగాపూర్ ఎక్స్‌ప్రెస్‌వేపే వాయిసేన యుద్ధవిమానాల డ్రిల్స్ చేపట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా-లక్నో, పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వే, బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ తర్వాత యుద్ధ విమానాలు దిగేలా నిర్మించిన నాలుగో ఎక్స్‌ప్రెస్‌వే షాజహాన్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌వే కావడం విశేషం. రాఫెల్, ఎస్‌యూ-30 ఎంకేఐ, మిరేజ్ 2000, మిగ్-29, జాగ్వార్, సి-130జే సూపర్ హెర్క్యులెస్, ఏఎన్-32, ఎఐ-17 %ఎ%5 హెలికాప్టర్ తదిరర ఐఏఏ విమానాలు ఈ డ్రిల్స్‌లో పాల్గొంటున్నాయి



## పాక్ ప్రధాని యూట్యూబ్ ఛానల్ బ్యాన్



జమ్మూ - కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది పర్యాటకులను బలిగొన్న ఘోరమైన ఉగ్రవాద దాడిపై కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య పాకిస్తాన్ ప్రధాన మంత్రి ‘షెహబాజ్ షరీఫ్’ యూట్యూబ్ ఛానెల్‌ను శుక్రవారం భారతదేశంలో బ్లాక్ చేశారు. కొన్ని రోజుల క్రితం భారత ప్రభుత్వం 16 పాకిస్తానీ యూట్యూబ్ ఛానెల్‌లను నిషేధించిన తర్వాత ఈ ఖాతాలను బ్లాక్ చేశారు. వీటిలో డాన్ న్యూస్, సమా టీవీ, ఏఆర్‌వై న్యూస్ వంటి ప్రముఖ మీడియా సంస్థలు ఉన్నాయి. రెచ్చగొట్టే.. మతపరంగా సున్నితమైన కంటెంట్, తప్పుదారి పట్టించే కథనాలు మాత్రమే కాకుండా భారతదేశానికి వ్యతిరేకంగా తప్పుడు సమాచారం ప్రసారం చేసినందుకు ఈ ఛానెల్‌లను నిషేధించారు. ‘షెహబాజ్ షరీఫ్’ యూట్యూబ్ ఛానెల్‌ను బ్లాక్ చేయడంతో పాటు.. గాయకుడు అతిఫ్ అస్లాం, క్రికెటర్లు షాహిద్ అఫ్రిది, బాబర్ ఆజం, నటుడు ఫవాద్ ఖాన్, హనియా అమీర్, మహిరా ఖాన్‌లతో సహా అనేక మంది పాకిస్తాన్ ప్రముఖుల ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలు కూడా సస్పెండ్ చేశారు. పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి జరిగిన తరువాత.. భారత ప్రభుత్వం సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయడం మాత్రమే కాకుండా, అటారీ-వాఘా సరిహద్దును కూడా పూర్తిగా మూసివేస్తున్నట్లు ప్రకటించింది. భారత్ గగనం తలంలో పాక్ విమాన ప్రయాణాలపై నిషేధం విధించింది.

## సిక్కు ఆర్మీ సైనికులకు రెచ్చగొట్టేలా..



**న్యూఢిల్లీ:** ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ మరోసారి వివాదస్పద వీడియో సందేశం ఇచ్చాడు. భారత సైన్యంలోని సిక్కు జవాన్లను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్‌తో భారత్ యుద్ధం చేస్తే సిక్కు సైనికులు పోరాడవద్దని విజ్ఞప్తి చేశాడు. సిక్కులకు, ఖలిస్థాన్‌కు పాకిస్థాన్ ‘స్నేహపూర్వక’ దేశమని పేర్కొన్నాడు. ‘భారతదేశం పాకిస్థాన్‌పై దాడి చేస్తే, అది భారతదేశానికి, ప్రధాని మోదీకి చివరి యుద్ధం అవుతుంది. భారతదేశం వైపు ఉన్న పంజాబీలు పాకిస్థాన్ సైన్యానికి లంగర్‌గా పనిచేస్తారు’ అని ఆ వీడియోలో అన్నాడు. కాగా, సిక్కు సైనికులకు పాకిస్థాన్ శత్రువు కాదని పన్నూన్ తెలిపాడు. పంజాబ్‌ను విముక్తి చేసిన తర్వాత పొరుగుదేశం అవుతుందని చెప్పాడు. ‘ఇప్పుడు నరేంద్ర మోదీ యుద్ధానికి నో చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. పాకిస్థాన్‌తో పోరాడకండి. పాకిస్థాన్ మీ శత్రువు కాదు. సిక్కు ప్రజలకు, ఖలిస్థాన్‌కు పాకిస్థాన్ స్నేహపూర్వక దేశంగా ఉంటుంది. మనం పంజాబ్‌ను విముక్తి చేసిన తర్వాత, పాకిస్థాన్ మన పొరుగు దేశం అవుతుంది’ అని అన్నాడు. పహల్గామ్‌లో హిందువుల ఊచకోత వెనుక మోదీ ప్రభుత్వం ఉందని పన్నూన్ ఆరోపించాడు.

## ప్రపంచానికి ఇదే సందేశం ఇచ్చాం




ఢిల్లీ : దేశ భద్రత విషయంలో మొత్తం విపక్షం కేంద్రానికి మద్దతుగా నిలుస్తుందన్నారు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం ప్రపంచానికి కూడా ఇదే సందేశం ఇచ్చామన్నారాయన. ఈరోజు(శుక్రవారం) జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో మల్లికార్జున ఖర్గే మాట్లాడారు. ‘ పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిగా ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన వ్యూహం కనిపించలేదు. రాహుల్ గాంధీ కాన్పూర్ లో చనిపోయిన శుభం ద్వివేదీ కుటుంబాన్ని కలిశారు. చనిపోయిన వారికి ‘అమరుల’ హోదా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశ భద్రత విషయంలో మొత్తం విపక్షం కేంద్రానికి మద్దతుగా నిలుస్తుంది. ప్రపంచానికి ఇదే సందేశం ఇచ్చాం. మోదీ ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన నిర్వహించాలని నిర్ణయించింది. ఇది రాహుల్ గాంధీ దీర్ఘకాలిక ఉద్యమ ఫలితమే. ఆయన “భారత్ జోడో న్యాయ యాత్ర” ద్వారా దీనిని ప్రధాన అజెండాగా మార్చారు. తెలంగాణ, కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పటికే కుల సర్వే పూర్తి చేశాయి. 50% రిజర్వేషన్ సీలింగ్ ఎత్తివేయాలి. గణన నుండి వచ్చిన సమాచారాన్ని ప్రభుత్వం మంచి పాలన కోసం ఉపయోగించాలి.కులగణన కచ్చితంగా జరగాలి. ఫలితాలను అమలు చేయాలి. పాలసీలు, చట్టాలు దానికి అనుగుణంగా ఉండాలి. 2021 సాధారణ జనగణన కూడా జరగలేదు. ఇప్పటికీ 2011 డేటానే ఉపయోగిస్తున్నారు. ఆర్ఎస్ఎస్ యొక్క రిజర్వేషన్ వ్యతిరేక దృక్పథమే ఈ ఆలస్యం వెనుక కారణం’ అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

## రెండు నెలలు ఆహారం నిల్వ చేసుకోండి





**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఇండియా-పాక్ మధ్య ఉద్రికతలు పెరుగుతున్న నేపథ్యంలో ముందుజాగ్రత్తగా ఆహార పదార్థాలను నిల్వ చేసుకోవాల్సిందిగా పౌరులను పాక్ ఆక్రమిత కశ్మీర్ కోరినట్టు మీడియా వర్గాలు తెలిపాయి. లోకల్ అసెంబ్లీని ఉద్దేశించి పీఓకే ప్రధానమంత్రి చౌదరి అన్వర్ అల్ హక్ ప్రసంగిస్తూ, ఎల్ఓసీ వెంబడి 13 నియోజకవర్గాల్లో రెండు నెలల పాటు ఆహార పదార్థాలు నిల్వ చేసుకోవాలని పీఓకేలోని ప్రజలకు ఆదేశాలిచ్చినట్టు సమాచారం. ఆహార పదార్థాలు, మెడిసన్లు, ఇతర కనీస అవసరాల సరఫరాకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా రూ.100 కోట్ల అత్వసర నిధిని పీఓకే ప్రభుత్వం ఏర్పాటు చేసినట్టు హక్‌ను ఉటంకిస్తూ అరబ్ న్యూస్ ఒక కథనంలో పేర్కొంది. కాగా, పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ బుధవారంనాడు గిల్గిట్, స్కర్దు సహా పీఓకేలోని ప్రాంతాలకు రాకపోకలు సాగించే అన్ని విమానాలను భద్రతా కారణాల రీత్యా రద్దు చేసినట్టు మీడియా కథనాలు వెలువడ్డాయి. కరాచీ, లాహోర్ నుంచి స్కర్దుకు వెళ్లే రెండు విమానాలు, ఇస్లామాబాద్ నుంచి స్కర్దు వెళ్లే రెండు విమానాలు, ఇస్లామాబాద్ నుంచి గిల్గిట్ వెళ్లే నాలుగు విమానాలు రద్దయినట్టు ఉర్దూ డెయిలీ జంగ్ తెలిపింది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.